మార్చి
2024

215

సంపుటి :19  సంచిక :10

వెల రూ. 15/-

MARXISTU

# మార్క్సిస్టు

## సైద్ధాంతిక మాసపత్రిక

ఈ సంచికలో........

ఒకే దేశం, ఒకే ఎన్నికలు:  ప్రజాస్వామ్యానికి, సమైక్యతకు ప్రమాదం
భారత దేశ నిర్దిష్టతలను మరింత లోతుగా అధ్యయనం చేయాలి
గుప్తుల కాలం:ఉత్పత్తి శక్తుల అభివృద్ధి, ప్రాంతీయ సంస్కృతుల పరిణామం
ఏది అసలైన దేశభక్తి? భగత్ సింగ్ - సావర్కర్ మధ్య వ్యత్యాసం
సాహిత్య, కళా విమర్శను అభివృద్ధి చేయాలి
మహిళా దినోత్సవం : విప్లవ సారం
విద్యావేత్తల మౌనం మరింత ప్రమాదకరం
ఉద్యమం ఎదుర్కొంటున్న తక్షణ సవాళ్ళు
జాతీయ విప్లవకారుడు భగత్ సింగ్

# జాతీయ విప్లవకారుడు భగత్ సింగ్

పిబి చారి

నాలుగేళ్ల ప్రాయంలో ఉన్న పిల్లాడిని తన తండ్రి భుజం మీద ఎత్తుకుని తోటకు తీసుకువెళ్ళాడు ఒకనాడు. తండ్రి ఇతన స్నేహితుడితో ముచ్చటిస్తూ, కొంత సమయం గడిచాక ఏమి చేస్తున్నాడో అని పిల్లాడి వైపు చూశాడు. ఆడుకుంటాడులే అనుకున్న ఆ పిల్లవాడు భూమిలో గడ్డి పరకలు నాటుతున్నాడు. ఏమి చేస్తున్నావు రా నాన్న అని అడిగితే చిన్న చిన్న తుపాకీ మొక్కలు నాటుతున్నాను, అవి పెరిగి పెద్ద పెద్ద తుపాకులు కాస్తాయి. వాటితో ఇంగ్లీష్ వాళ్ళను చంపి దేశానికి స్వాతంత్రం తీసుకు వస్తా అంటూ ఆ పిల్లాడు తలెత్తకుండా సమాధానం చెప్పాడు. ఆ పిల్ల వాడి మాటలకు ఆ తండ్రి, అతని మిత్రుడు ఐదు నిమిషాల పాటు చప్పట్లు కొడుతూనే ఉన్నారు. నిజంగా నాలుగు సంవత్సరాల వయసులో తుపాకీ పట్టాలని భావించిన ఆ పిల్లాడే తరువాతి కాలంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన భారత విప్లవోద్యమ నాయకుడు షహీద్ భగత్ సింగ్‌గా యావత్ భారత ప్రజల గుండెల్లో చిరస్థానాన్ని ఆక్రమించాడు.

భారత దేశ స్వాతంత్రం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెళ్లగించటానికి ప్రాణాలను సైతం పణంగా పెట్టారు. వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహానుభావుడు షహీద్ భగత్ సింగ్. ఆయన పేరు వింటేనే భారతీయ యువతకు రక్తం ఉద్రేకంతో, గర్వంతో ఉప్పొంగిపోతుంది. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతకు స్ఫూర్తి ఇస్తూనే ఉంటుంది. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర సమర యోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు, ధీరుడు భగత్ సింగ్.

భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న నేటి పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా నీబంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలో, సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. ఈ దంపతులు ఇద్దరూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ ఉద్యమాలు చేపట్టిన కుటుంబానికి చెందినవారే. కిషన్ సింగ్ సోదరులు ఇద్దరూ గదర్ పార్టీ సభ్యులు. విద్యార్థి దశలో భగత్సింగ్ అందరితో చాలా కలివిడిగా ఉండేవాడు. ఆర్య సమాజ్‌లో పని చేస్తున్న తన తాతగారైన అర్జున్ సింగ్ కార్యకలాపాలు భగత్ సింగ్‌ను బాగా ప్రభావితం చేశాయి. భగత్ సింగ్ విద్యాభ్యాసం ఆర్య సామాజిక పాఠశాల అయిన ''దయానంద ఆంగ్లో వేదిక్'' ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యింది. యుక్త వయసు వచ్చిన తరువాత లాహోర్ లోని నేషనల్ కాలేజీలో విద్యనభ్యసించాడు.



మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి

13 ఏళ్ల వయసులోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమానికి భగత్ సింగ్ ప్రభావితుడయ్యాడు. ఆ సమయంలోనే బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగిన ఆయన విదేశీ వస్తు బహిష్కరణలో పాల్గొని బ్రిటన్ నుండి దిగుమతి అయిన వస్తువులను తగలబెట్టడం ద్వారా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించాడు. అయితే ఉత్తరప్రదేశ్ లోని చౌరీ చౌరా గ్రామస్తులపై బ్రిటిష్ పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేక మంది నిరాయుధులైన రైతులు ప్రాణాలను కోల్పోయారు. దానికి ప్రతిగా గ్రామస్తులు తిరగబడి ఆ పోలీస్ స్టేషన్‌కు నిప్పు పెట్టి తగలబెట్టారు. ఆ స్టేషనులో ఉన్న పోలీసులు కొందరు మాడి మసి అయినారు. ఈ సందర్భంగా అహింసవాది అయిన గాంధీ ఆ గ్రామస్తులు తిరుగుబాటు హింసను అపరాధంగా భావించి తాను చేపట్టిన సహాయ నిరాకరణోద్యమాన్ని అర్థంతరంగా నిలిపివేశారు. గాంధీ గారి అహింసావాదం పై అసంతృప్తి చెందిన భగత్ సింగ్ విప్లవోద్యమంలో చేరి తెల్ల దొరలకు వ్యతిరేకంగా హింసాత్మక ఉద్యమాన్ని ఉధృతం చేశాడు.

గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నాక దేశంలో హిందూ ముస్లింల మధ్య తలెత్తిన సంఘర్షణలను భగత్ సింగ్ కళ్ళారా చూశాడు. అప్పటి నుండి మతాన్ని, మత నమ్మకాలను సిద్ధాంతాలను విమర్శించటం మొదలుపెట్టాడు. విప్లవకారుల స్వతంత్ర ఉద్యమానికి మతం అడ్డుగోడగా నిలుస్తుందని గ్రహించిన భగత్ సింగ్ ఆ క్షణం నుండి మతవిశ్వాసాలను విడనాడాడు. "నౌ జవాన్ భారత్ సభ" (భారత యువజన సంఘం) లో చేరాడు. 1928లో "కీర్తి కిసాన్ పార్టీ" కార్యదర్శిగా, తరువాత అధ్యక్షుడిగా పని చేసాడు. భగత్ సింగ్ "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ" వ్యవస్థాపక సభ్యులులో ఒకరుగా ఉన్నాడు. ఈ పార్టీలో పని చేస్తూ సహ విప్లవకారులను, అనేక మంది యువకులను ఆకర్షించాడు.

1928లో భారత దేశంలోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వం సైమన్ కమిషన్‌ను వేసింది. ఆ కమిషన్‌లో ఒక్కరు కూడా భారతీయ సభ్యుడు లేకపోవటంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆ కమిషన్‌ను బహిష్కరించాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా సైమన్ కమిషన్ గోబ్యాక్ అనే నినాదాలు, నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబర్ 1928న ఆ కమిషన్ లాహోర్‌ని సందర్శించినప్పుడు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా లాలా లజపతిరాయ్ (పంజాబ్ కేసరి) నాయకత్వంలో అహింసాయుత నిరసన కార్యక్రమం జరిగింది. ఆ నిరసనను బ్రిటిష్ పోలీసులు హింసాయుతంగా మార్చారు. లాలా లజపతిరాయ్ మీద అత్యంత క్రూరంగా లాఠీఛార్జి చేసి చాతి మీద విపరీతంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడిన

(మిగతా 35వ పేజీలో)

## ఈ సంచికలో...

1. జాతీయ విప్లవకారుడు భగత్ సింగ్
పిబి చారి .......2

2. ఒకే దేశం, ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్యానికి, సమైక్యతకు ప్రమాదం
బివి రాఘవులు .......4

3. భారత దేశ నిర్దిష్టతలను మరింత లోతుగా అధ్యయనం చేయాలి
ఎస్ వీరయ్య ........7

4. గుప్తుల కాలం:ఉత్పత్తి శక్తుల అభివృద్ధి, ప్రాంతీయ సంస్కృతుల పరిణామం
ఎంవిఎస్ శర్మ ........9

5. ఏది అసలైన దేశభక్తి? భగత్ సింగ్ - సావర్కర్ మధ్య వ్యత్యాసం
..................13

6. సాహిత్య, కళా విమర్శను అభివృద్ధి చేయాలి
మావో జె డాంగ్......17

7. మహిళా దినోత్సవం : విప్లవ సారం
ఎస్. వెంకట్రావు.......22

8. విద్యావేత్తల మౌనం మరింత ప్రమాదకరం
రొమిలా థాపర్......27

9. ఉద్యమం ఎదుర్కొంటున్న తక్షణ సవాళ్ళు
ఎంవిఎస్ శర్మ.....31



సంపాదకుడు :
ఎస్. వెంకట్రావు

సంపాదక వర్గం :
బి.వి.రాఘవులు
తమ్మినేని వీరభద్రం
ఎస్.వీరయ్య
తెలకపల్లి రవి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున

ప్రచురణ కర్త, ముద్రాపకుడు: బి.వి.రాఘవులు
సంపాదకుడు : ఎస్.వెంకట్రావు
**ఫోన్: ఎడిటర్ : 94900 99333**

**ముద్రణ:** ప్రజాశక్తి ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ ప్రై. లి., 14-12-19, కృష్ణనగర్, తాడేపల్లి(మ), గుంటూరు(జి)
**మేనేజర్: కె.హరికిషోర్: 94900 99422**
email:venkataraosankarapu@gmail.com
email:marxistap@gmail.com
visit cpi(m) site at : cpim.org


# రైతుల ఆందోళన

ఢిల్లీ సరిహద్దులో ఆందోళన చేస్తున్న వేలాది మంది రైతులపై బిజెపి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు నిర్బంధ కాండకు పాల్పడుతుంటే మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ ఈ సమస్యనే పట్టించుకోకుండా తాపీగా తీర్థ యాత్రలు చేస్తున్న తీరు ఈ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక వైఖరిని నగ్నంగా బయటపెడుతున్నది. 2021-22లో ఏడాదికిపైగా రైతులు చేసిన ఆందోళన సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వేలాది రైతులు ఛలో ఢిల్లీ యాత్ర నిర్వహిస్తే వారితో చర్చించి సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాల్సిన ప్రభుత్వం దానికి బదులు తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం దారుణం. ఇప్పటికే ప్రభుత్వ కాల్పుల్లో ఒక యువరైతు మరణించాడు, అనేక మంది గాయపడ్డారు. అయినా రైతులు ఉద్యమాన్ని విరమించే యోచనలో లేరంటేనే వారు ఎంతటి కృత నిశ్చయంతో ఈ ఆందోళన చేపట్టారో అర్థమవుతోంది.

20కి పైగా రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆందోళనలో రైతులు ప్రధానంగా తమ పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని అడుగుతున్నారు. గతంలో జరిగిన ఆందోళనలో కూడా వారు మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించాలనీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ చట్టం చేయాలనీ డిమాండు చేశారు. చలి, వర్షం, ఎండలను లెక్క చేయకుండా ఏడాదికి పైగా రైతులు దీక్షతో చేసిన ఆందోళన, 700 వందల మంది రైతుల బలిదానంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను ఉపసంహరించుకుంది. గిట్లుబాటు ధర, ఇతర డిమాండ్లను పరిశీలించి పరిష్కరిస్తామని వాగ్దానం చేసింది. రైతులు ఆందోళన విరమించి ఏడాదిన్న కావస్తోంది. ఇంతవరకు ప్రభుత్వం నుండి గిట్టుబాటు ధర ఊసేలేదు. అందువల్ల, నమ్మించి మోసం చేసిన బిజెపి ప్రభుత్వ నయవంచనకు నిరసనగా, తమ డిమాండ్ల సాధన కోసం ప్రధానంగా పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్‌ల నుండి రైతులు వేలాది ట్రాక్టర్లలో కుటుంబాలతో సహా ఢిల్లీ ముట్టడికి బయలుదేరారు.

రైతులు ఢిల్లీ హర్యానాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకోడానికి కేంద్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణమే సృష్టించింది. రహదారులను బారికేడ్లు, ముళ్ల కంచెలు ఉపయోగించి మూసివేసింది. వేలాది మంది పోలీసు బలగాలను మోహరించింది. అయినా ధైర్యంతో ముందుకు సాగిన రైతులపై భాష్పవాయు గోళాలు ప్రయోగించింది. తూటాలు పేల్చింది. డిమాండ్ల సాధన కోసం ఎంతటి నిర్బంధాన్నయినా ఎదుర్కోడానికి రైతులు సిద్ధ పడ్డారు. ఢిల్లీ సరిహద్దుల్లోని శంభు-అంబాలా, ఖనౌరి-జింద్ వద్ద వేల సంఖ్యలో రైతులు కొన్ని వారాలుగా క్యాంపు వేశారు. పోలీసు కాల్పులు, రైతు మృతికి నిరసనగా దేశవ్యాపితంగా గ్రామీణ బంద్ నిర్వహించారు.

ఈలోగా ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం వల్ల భారతీయ రైతాంగం నాశనమవుతున్నది గనుక ఆ ఒప్పందం నుండి భారత దేశం ఉపసంహరించుకోవాలని రైతాంగం కోరుతున్నారు. ఈ డిమాండ్ పై ఫిబ్రవరి 26న దేశవ్యాపితంగా ఆందోళన నిర్వహించారు. డబ్ల్యుటివో సభ్య దేశాలు ఆయా దేశాల్లో పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడంపై ప్రపంచ వ్యాణిజ్య సంస్థ పరిమితులు విధిస్తోంది. రైతులకు సబ్సిడీలు ఇవ్వడంపై కూడా అది నిషేధాలు పెడుతోంది. ఒకవైపు ధనిక దేశమైన అమెరికా తన రైతులకు గ్రీన్ బాక్స్ పేరుతో ఏడాదికి 8,500 డాలర్లు (సుమారు 7 లక్షల రూపాయలు) సబ్సిడీ ఇస్తుండగా భారత ప్రభుత్వం తన రైతులకు కేవలం రూ. 250 మాత్రమే ఇస్తున్నది. అయినప్పటికీ భారత రైతాంగానికి సబ్సిడీలు ఎక్కువైపోతున్నాయని ధనిక దేశాలు గగ్గోలు పెడుతూ, సబ్సిడీలు తగ్గించడానికి ఒత్తిడి తెస్తున్నాయి. ట్రిప్స్ ఒప్పందంలో భాగంగా మొక్కల రకాలపై పేటెంటు హక్కులు కల్పించడం వల్ల విత్తనాలపై పెత్తనం బహుళజాతి కంపెనీల చేతుల్లోకి పోతున్నది. ఈ కారణాలన్నిటి వల్ల డబ్లుటివో నుండి భారత్ ఉపసంహరించుకోవాలని రైతాంగం కోరుతున్నది.

రైతాంగం నేడు కోరుతున్న ఈ కోర్కెలు కేవలం రైతులకు సంబంధించినవి మాత్రమే కాదు. అవి భారత దేశ ప్రజల ఆహార భద్రతకూ, వ్యవసాయ స్వావలంబనకూ చాలా కీలకమైనవి. అందువల్ల ఈ దేశంలోని కార్మికవర్గం, సకల శ్రామికులూ, దేశ క్షేమాన్ని కాంక్షించే ప్రజాస్వామిక వాదులు రైతుల పోరాటానికి మద్దతుగా నిలవాలి. ప్రభుత్వ దమన కాండను, నిర్లక్ష్యాన్ని ఖండించాలి.

ఈ మాసం ముఖ్యాంశం

# ఒకే దేశం, ఒకే ఎన్నికలు

## ప్రజాస్వామ్యానికి, సమైక్యతకు ప్రమాదం

బివి రాఘవులు



రచయిత సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు

ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే అంశం నేడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉంది. దీనిపై ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వాన ఒక నిపుణుల కమిటీ వేసింది. ఈ అంశంపైన అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు తెలియచేయాలని కోరింది. అత్యధిక రాజకీయ పార్టీలు ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనేదాన్ని వ్యతిరేకిస్తూ తమ అభిప్రా యాన్ని తెలియచేశాయి. అయితే అధికారంలో ఉన్న బిజెపినే దీనిని ముందకు తీసుకురావా లను కుంటోంది కాబట్టి అది ఈ ప్రతిపాదనను సమర్థించడం ఆశ్చర్యకరవేమీ కాదు. అందువల్ల ఈ అంశాన్ని మనం కూలం కుషంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఒకే దేశం ఒకే ఎన్నికలు అన్న ప్రతిపాదన చాలాకాలం క్రితమే ముందుకు వచ్చింది. 2018 జులైలో లా కమిషన్‌కు ద్వారా ఈ అంశాన్ని చర్చనీయాంశంగా ముందుకు తీసుకువచ్చారు. లా కమిషన్ దీనిమీద రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని కోరింది. ఇది ఏమాత్రం మంచిది కాదని సిపిఎం ఆనాడే తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పింది. ఆ రోజు లా కమిషన్‌కి కొన్ని పార్టీలు తమ అభిప్రాయాల్ని చెప్పకపోయినా, ఇప్పుడు ప్రభుత్వం ఉన్నత కమిటీ వేసింది కాబట్టి చెప్పాయి. అలాగే నీతి అయోగ్ వారు కూడా చర్చాపత్రం పేరుతో ఒక పత్రం విడుదల చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు ఎలా అమలు జరపొచ్చు, అందులోని సమస్యలు ఏంటి అన్న ప్రశ్నలపై చర్చను వారు ముందుకు తీసుకువచ్చారు. ఆరకంగా కొంతకాలంగా దీని గురించి రాజకీయ పార్టీల్లో, రాజకీయ బృందాల మధ్య చర్చ సాగుతోంది. అయితే, ఎప్పుడైతే కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఒక నిపుణుల కమిటీని వేసిందో నలుగురి దృష్టిని బాగా ఆకర్షించింది.

కేంద్ర ప్రభుత్వం ఇతర విషయాల్లో మాదిరిగానే ఈ విషయంలో కూడా నిరంకుశంగా వ్యవహరిస్తోంది. ఎందుకంటే, ఈ రోజు నిపుణులు కమిటీ పరిశీలించేది ఒకే ఎన్నిక మంచిదా కాదా, ఇది దేశ ఐక్యతకు మంచిదా కాదా అన్న అంశం కాదు. అందుకోసం రాజకీయ పార్టీలనూ, ప్రజానీకాన్నీ అభిప్రాయాలు అడగటంలేదు. దీనిని మేము అమలు జరపదలుచుకున్నాం కాబట్టి అమలు జరపడానికి మీ సూచనలు ఏమిటి అని అడుగుతున్నది.

అంటే రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భిన్నమైన నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసేసుకుని, ఆ నిర్ణయాన్ని ఎలా అమలు జరపాలని అడుగడం ఎంత అన్యాయం? ఎందుకంటే, ఒకే దేశం ఒకే ఎన్నికల్ని అమలు జరపాలని ఎక్కడ చర్చ చేశారో తెలీదు. పార్లమెంట్‌లో చర్చించి నిర్ణయం చేశారా? లేకపోతే క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం చేశారా? రాష్ట్రాల శాసన సభలకు తమ అభిప్రాయాలు చెప్పాలని కోరి వాటి అభిప్రాయాల ప్రకారం నిర్ణయించారా?

ఎక్కడా చర్చించలేదు. ఆ ప్రక్రియ ఏమీ లేకుండా ఈ నిర్ణయం గురించి మీ అభిప్రాయాలు చెప్పండి అని అడగడం అంటే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, రాజకీయ పార్టీలను ఎగతాళి చేయడమే. అన్నింటికీ మించి రాష్ట్రాల్ని నిర్లక్ష్యం చేయడమే. అందుకే సిపిఐ(ఎం) కేంద్రానికి రాసిన ఉత్తరంలో అసలు ఈ అంశాన్ని ఎక్కడ నిర్ణయం చేశారు అని ప్రశ్నించింది. నిర్ణయం చేయకుండా అమలు గురించి ఎందుకు మాట్లాడుతున్నారు అని లేవనెత్తింది. అలాగే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

ఒకే దేశం, ఒకే ఎన్నిక అమలు చేయడం అత్యవసరం అని చెబుతున్నారు. దీన్ని మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు. అందుకు వారు చెబుతుంది ఏంటంటే, ఒకే ఎన్నిక జరగకపోతే, చాలా సమయం, డబ్బు వృధా అవుతుంది అని. పదే పదే ఎన్నికలు రావడం వల్ల, వివిధ రాష్ట్రాల్లో వివిధ సమయాల్లో రావడం వల్ల దానికి మళ్లీ మళ్లీ సిబ్బందిని నియమించాల్సి వస్తుంది. ఒకే దేశం ఒకే ఎన్నికలు పెట్టడం వల్ల డబ్బు, సమయం వృధా కాదు అని చెబుతున్నారు. ఈ వాదనకు అర్థం లేదు. ఎందుకంటే, మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం అనుకున్నప్పుడు దానికి డబ్బు, సమయం ఖర్చు అవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలు ఉంటాయి, సభలూ చర్చలూ ఉంటాయి. వాదోపవాదాలుంటాయి. ఓటింగ్ ఉంటుంది. ఇటువంటి అనేక ప్రక్రియలు ప్రజాస్వామ్యంలో ఉంటాయి. నిరంకుశ వ్యవస్థలో ఉండవు.

జర్మన్ నియంత హిట్లర్ తన హయాంలో ఒక విషయం చెప్పేవాడు. జైళ్లు, లాయర్లు, కోర్టులు, ఫీజులు ఇటువంటివన్నీ అభివృద్ధికి ఆటంకంగా ఉన్నాయి. వీటికి చాలా ఖర్చు అవుతుంది. సమయం వృధా అవుతుంది. వీటికంటే దొరికిన నేరస్తులను దొరికినట్లు కాల్చిపారేస్తే వారికి తిండి ఖర్చు తగ్గుతుంది, లాయర్లు, వాదనలు తగ్గుతాయి. కోర్టుల సమయం వృధా అవకుండా ఉంటాయని వాదన చేశారు. నేరస్థులు అని నిర్ధారణ కాకుండానే వాళ్లని కాల్చిపారేసే పద్ధతి అత్యంత సమర్థనీయమైన, అభివృద్ధికరమైనదని ఆయన ప్రకటించాడు.

ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఇటువంటి వాదననే ముందుకు తెస్తోంది. ప్రజాస్వామ్యం అంటేనే అందులో ప్రజల వాదోపవాదనలు,

భిన్నాభిప్రాయాలు, కొంత సమయం తీసుకోవడం, నిర్ణయాలు చేయడం వంటివి ఉంటాయి. దానికి భిన్నంగా ఏకపక్షంగా నిర్ణయించడం నిరంకుశత్వపు వాదనగా గుర్తించాలి.

ఇక ఏకకాలంలో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు, స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టారనుకోండి. ఏం డబ్బు మిగులుతుంది? మూడు ఓటింగు మిషన్లు పెట్టాలి. వాటికి సిబ్బంది ఉండాలి. ఒకేచోట పెట్టి ఓటింగ్ మామలుగా జరిగినప్పుడు కేటాయించే స్థలం కంటే మరింత ఎక్కువ స్థలం కావాల్సి వస్తుంది. దఫదఫాలుగా జరిగితే అదే స్థలంలో జరుగుతాయి. సిబ్బంది కూడా పెరగరు. కాబట్టి పై వాదనలన్నీ హేతురహితమైనవి. ఏవైనా చిన్నచిన్న మార్పులు అవసరం ఉంటే చేయవచ్చు మినహా మౌలికంగా డబ్బు, సమయం మిగిలే అంశం మీద ఈ వాదన చేయడంలో పసలేదు. ఒకవేళ దీనివల్ల కొంత ఖర్చు ఎక్కువవుతుందనుకున్నా, ప్రజాస్వామ్యానికి జరిగే నష్టంతో పోల్చితే డబ్బు, సమయం వృధా పెద్దది కాదు. డబ్బు, సమయమా లేక ప్రజాస్వామ్యమా ఏది కావాలి అంటే ప్రజాస్వామ్యాన్నే ఎంచుకోవాలి.

ఇక అభివృద్ధికి ఆటంకం కలుగుతుందనే వాదన వస్తోంది. కోడ్ ఆఫ్ కాండక్ట్ పెట్టే సమయంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగకుండా ఆపేస్తారు. దీనివల్ల దఫదఫాలుగా ఎన్నికలు జరిపితే అభివృద్ధి ఆగిపోతుందన్న వాదనను ముందుకు తెస్తున్నారు. పైపైన చూస్తే ఇది నిజమే అని అనిపిస్తుంది. నిజానికి కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి రాకముందే వాగ్దానాలు, శంకుస్థాపనలు, కేటాయింపులు, ప్రకటనలు, ర్యాలీలు వంటివి సాగుతూనే ఉన్నాయి. వేల కోట్ల రూపాయలతో చేయాల్సిన పనులు, మోసాలు, దోపిడీలు అన్నీ చేస్తూనే ఉన్నారు. ఈ సమయంలో కూడా ప్రధాని మోడీగారు దేశమంతా తిరుగుతున్నారు. అనేక ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేస్తున్నారు. వేల కోట్లు రూపాయలు ఖర్చులు చేస్తున్నారు. తెలంగాణాలో ఈ మధ్యనే యూనివర్సిటీని, ఎయిమ్స్ ఆసుపత్రిని వర్చువల్‌గా ప్రారంభించారు. ఇవేమీ ఆగటం లేదు. కోడ్ ఆఫ్ కాండక్టు వచ్చేలోపు అన్నీ చక్కబెట్టుకుంటున్నారు. రాజకీయంగా చేయాల్సినవన్నీ చేస్తున్నారు. అందువల్ల ఆ తేదీలను అడ్డం పెట్టుకొని చేసే వాదన సరైంది కాదు. అమలు జరుపుతున్న స్కీముల్ని కోడ్ ఆఫ్ కాండక్ట్ సమయంలో చేయకూడదని ఎక్కడా లేదు. కొత్త పథకాలు ప్రారంభించ కూడదని ఉంది. కానీ ఓటు బ్యాంకు కోసం ఎన్నికల ముందే పథకాల్ని ప్రకటిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలిసి ఎన్నికల ముందే ఎందుకు ప్రకటిస్తున్నారు. ఓటు సంపాదించుకోవడానికి తప్ప మరొకటి కాదు. తమ మోసపూరితమైన చర్యలకు ముగుసువేసు కోడానికి ఒక సాకుగా దీనిని చూపిస్తున్నట్లు మనం అర్థం చేసుకోవాలి.

❝ అన్నింటి కంటే కీలకమైన వాదన ఏంటంటే, ఒక దేశం ఒక ఎన్నిక నిర్ణీత కాలంలో జరిపితే విధానమైన కొనసాగింపు ఉంటుందని, పదే పదే ఎన్నికల్ని నిర్వహించడం వల్ల విధానపరమైన కొనసాగింపు చేయలేకపోతున్నాము అని. అయితే ఎందుకు చేయలేకపోతున్నారు అన్నదానికి సమాధానం లేదు. ఏ విధానాల్ని కొనసాగించలేక పోతున్నారు అనేది ముఖ్యమైన అంశం. ❞

అన్నింటి కంటే కీలకమైన వాదన ఏంటంటే, ఒక దేశం ఒక ఎన్నిక నిర్ణీత కాలంలో జరిపితే విధానమైన కొనసాగింపు ఉంటుందని, పదే పదే ఎన్నికల్ని నిర్వహించడం వల్ల విధానపరమైన కొనసాగింపు చేయలేకపోతున్నాము అని. అయితే ఎందుకు చేయలేకపోతున్నారు అన్నదానికి సమాధానం లేదు. ఏ విధానాల్ని కొనసాగించలేక పోతున్నారు అనేది ముఖ్యమైన అంశం. అధికారంలోకి వచ్చిన బిజెపి విస్తృతంగా సరళీకరణ విధానాల్ని అమలు జరపాలనే దానికి ఎన్నికలు కొంత అడ్డుగా ఉన్నాయి. ఎందుకంటే ముందుగా ఎన్నికలు వస్తే ప్రజలకు వ్యతిరేకరమైన, అభ్యంతరమకమైన విధానాలను ప్రజలు హర్షించరు. అటువంటి విధానాలను అమలు జరుపుతాం అని ప్రచారం చేయడం సాధ్యం కాదు. ఎన్నికలే రాలేదనుకోండి హామీలు, వాటి అమలుకు అడ్డంగా ఉండవు.

ఉదాహరణకు రైతులకు సంబంధించిన నల్ల చట్టాలు. మధ్యలో ఎన్నికలు లేకపోతే ప్రజల్ని అణచివేసి, నిర్బంధించి అయినా వాటిని అమలు చేయవచ్చు. లేబర్ కోడ్స్ గురించి మొన్నే కేంద్ర ప్రభుత్వం చాలా బాధ వ్యక్తం చేసింది. లేబర్ కోడ్స్ చేసినప్పటికీ వాటికి నిబంధనలు రూపొందించి అమలు చేయలేకపోతున్నాం అని. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ఐదు నిమిషాల్లో ప్రవైవేటు వ్యక్తులకు అమ్మేసి వచ్చిన సొమ్మును కేంద్ర ప్రభుత్వం తన ఖజానాలో వేసుకోవాలనుకుంది. కానీ విశాఖ ఉక్కు కార్మికులు, ప్రజల ఆందోళనతో అది సాధ్యం కాలేదు. అదొక్కటే కాదు, ఎన్నికలు మధ్యమధ్యలో వస్తున్నప్పుడు మేము ఫాక్టరీని ప్రైవేటీకరించి తీరుతామని ప్రకటిస్తే ప్రజలు ఓట్లు వేయరు. అంటే, ఎన్నికల వల్ల మోసం చేయడం సాధ్యం కాదు. ప్రజావ్యతిరేక విధానాల్ని అమలు చేయడం సాధ్యం కాదు. నిజానికి ప్రజలకు సానుకూలమైన విధానాలు అమలు చేయడానికి ఏ ఎన్నికలూ అడ్డురావు. ఎంఎస్‌పి ధర రైతులకు నిర్ణయించే చట్టం చేయడానికి ఏ ఎన్నికలు అడ్డు వస్తాయి? అలాగే స్పెషల్ స్టేటస్ ఆంధ్రాకి, తెలంగాణాకి ఇవ్వడానికి ఏ ఎన్నికలు అడ్డం వస్తాయి? అందుకని అభివృద్ధికి ఆటంకం అనేది ఏమాత్రం అంగీకరించే వాదన కాదు. ప్రజా వ్యతిరేక చట్టాలు అమలు చేస్తే ప్రజలు ఎక్కడ బుద్ధిచెబుతారో అన్న భయం తప్ప మరొకటి కాదు.

అంతర్జాతీయ అనుభవం చూడండి. సంపన్న, అభివృద్ధి చెందిన అమెరికాలో నిరంతరం ఎన్నికలు జరగుతూనే ఉంటాయి. గవర్నర్, సెనేట్, రాష్ట్రాల్లో, జడ్జీలు, ప్రాసిక్యూటర్ల, ఫెడరల్ ఎన్నికలు.. ఇలా ఏడాదిపాటు ఎన్నికలు ఉంటాయి. అయినా అది ఈ రోజు ప్రపంచంలో ఆధిపత్యం చెలాయించడానికి ఈ ఎన్నికలు అడ్డు రావడం లేదు. ఇటలీ, ఇతర అనేక ఐరోపా దేశాలలో దాదావు ప్రతి సంవత్సరం ఎన్నికలు జరుగుతుంటాయి. ముఖ్యమైన విషాయాలపై రెఫరెండాలు జరుగుతాయి. ఇదొక ప్రజాస్వామిక ప్రక్రియ. అలాంటి వాటిని మనం అభివృద్ధి చెందిన దేశాలుగా గుర్తిస్తున్నాం. కాబట్టి ఎన్నికలు పదే పదే జరగడం అభివృద్ధికి ఆటంకం అన్నది అవాస్తవం. ఈ వాదన నిరంకుశత్వం, దుర్బుద్ధితో కూడినది తప్ప మరొకటి కాదని మనకు స్పష్టంగా అర్థం అవుతుంది.

ఒకే దేశం ఒకే ఎన్నిక అనేదానికి మనం వ్యక్తం చేస్తున్నమౌలికమైన అభ్యంతరాలు

"అంటే ఒకపక్క ప్రజాస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసి మరింతగా ముందకు పోయేం దుకు పద్ధతుల్ని తీసుకు రావాలని మనం చెబు తుంటే, ఉన్న మంచి పద్ధతు లన్నింటినీ తొలిగించేసి ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి తూట్లు పొడిచే పద్ధతి తీసుకురావాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇది రాజ్యంగ స్ఫూర్తికే చాలా భిన్నమైంది."

ఏంటి? ఇది మన రాజ్యాంగానికి వ్యతిరేకం. రాజ్యాంగం ఆషామాషిగా రూపొందించింది కాదు. ప్రపంచంలోని దేశాలలో ప్రజాస్వామ్యాన్ని ఎలా అమలు చేస్తున్నారో పరిశీలను చేసి, అనేక ఎన్నికల ప్రకియలను పరిశీలించిన అనంతరం రూపొందించిన రాజ్యాంగం మనది. ఒక ఉపఖండం లాగా ఉండే విశాలమైన దేశం మనది. ఇన్ని కులాలు, భాషలు, మతాలు, భౌతిక వ్యత్యాసాలు కలిగిన, ఆహారం, దుస్తుల్లో ఎంతో వైవిధ్యం కలిగిన దేశం సమైక్యంగా నిలబడాలి అనుకుంటే, ప్రజాస్వామ్యం పటిష్టంగా కొనసాగాలనుకుంటే మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అమలు జరపడం మంచిదనుకున్నాం. పరిపాలనా వ్యవస్థ, శాసన, చట్ట, న్యాయ వ్యవస్థలు స్వయంప్రతిపత్తితో, ఒకదానితో ఒకటి అనుసంధానంగా ఉండేలా ఏర్పాటు చేసుకుంటేనే ఉపయోగకరంగా ఉంటుంది. ఇవే కాకుండా ఎన్నికల కమిషన్, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, ఫైనాన్స్ కమిషన్‌లు ఉండాలని రాజ్యాంగ నిర్ణేతలు అనుకున్నారు. అలాగే దేశం నిరంకుశత్వానికి గురికాకుండా ఉండాలంటే అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రాలకూ విడివిడిగానూ, కొన్నిట్లో ఉభయులకూ కలిసి హక్కులుండేటట్లు రాజ్యాంగాన్ని నిర్మాణం చేశారు. ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరపాలని గరిష్ట పరిమితి పెట్టారు. దానర్థం ఈ ఐదేళ్లలో ఎన్నికలు జరగకూడదని కానీ, ప్రభుత్వాలు పడిపోకూడదని కాని, రాజీనామాలు చేయకూడదని కాని, అవిశ్వాసం పెట్టకూడదని కాని, ఎవరైనా సభ్యులు దురదృష్టవశాత్తు మరణిస్తే మళ్లీ దానికి ఉప ఎన్నిక జరగకూడదని ఎక్కడా రాజ్యాంగంలో లేదు. ఎందుకు లేవు అంటే అటువంటివాటిని నిషేధిస్తే అది ప్రజాస్వామ్యానికి నష్టం కాబట్టి.

అలాగే వాస్తవానికి, అనేక దేశాల్లో ఉండే మంచి విషయాలను మన రాజ్యాంగానికి ఇంకా తోడు చేయాలి అని అంటున్నాం. ఒకసారి ఎన్నిక అయిన వ్యక్తి ప్రజలకు హాని కలిగించే పనులు చేస్తుంటే, అప్పుడు ప్రజలు ప్రేక్షక పాత్ర వహించడం సరైంది కాదనీ, అతన్ని రీ కాల్ చేసే అవకాశం ప్రజలకు కల్పించే పద్ధతిని పెట్టాలని చెబుతున్నాం. ఇది కొన్ని దేశాల్లో ఉన్నది. అలాగే, దామాషా ఎన్నికల పద్ధతి ఉండాలని కోరుతున్నాం. ఇప్పుడు వ్యక్తిని బట్టి ఓటు వేస్తున్నాం. పార్టీ ప్యానల్ సిస్టమ్ కూడా పెట్టాలని కోరుతున్నాం. పార్టీకి వచ్చిన ఓట్లను బట్టి పార్టీ కొంత నిష్పత్తిలో అభ్యర్థుల్ని నామినేట్ చేసే పద్ధతి మంచిదని అంటున్నాం.

అంటే ఒకపక్క ప్రజాస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసి మరింతగా ముందకు పోయేందుకు పద్ధతుల్ని తీసుకురావాలని మనం చెబుతుంటే, ఉన్న మంచి పద్ధతులన్నింటినీ తొలిగించేసి ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి తూట్లు పొడిచే పద్ధతి తీసుకురావాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇది రాజ్యంగ స్ఫూర్తికే చాలా భిన్నమైంది.

అసెంబ్లీలో గానీ, పార్లమెంటులోగానీ ఇతర సభల్లోగానీ అవిశ్వాస తీర్మానం పెడితే ప్రభుత్వం కూలిపోతుంది. తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పక్షంలో ఎన్నికల్ని నిర్వహించవచ్చు. దీనికి అవకాశం ఇవ్వక పోవడం అనేది ప్రజాస్వామ్యం స్ఫూర్తికే ముప్పుకాకుండా, దేశ సమైక్యతకు కూడా ముప్పే. ఒకే సారి ఎన్నిక జరిగితే ఎవరు లాభం పొందుతారు? డబ్బు ఎక్కువ పెట్టే పార్టీలే లాభం పొందుతాయి. అలాగే స్థానిక అంశాలపై చర్చలు లేకుండా చేస్తాయి. దేశ స్థాయి విషయాలే ప్రభావితం చేస్తాయి. వైవిధ్య వ్యక్తీకరణ పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన సమస్యలు ఉంటాయి. వాటి ప్రాతిపదికన చర్చించే రాజకీయ అభిప్రాయాలకు విలువ లేని ఒక నిరంకుశ పద్ధతి వస్తుంది. దేశమంతా ఒకే తరహా అభిప్రాయాలు వాటిపైన ఆధారపడి ఎన్నికలు జరిగే ప్రమాదం వస్తుంది. ఈరోజు అభ్యర్థిని చూసి ఓటు వేయెద్దు. మా పువ్వుని చూసి ఓటు వేయండి అని మోదీగారు అంటున్నారు. అంతటితో ఆగకుండా నన్ను చూసి నా గ్యారంటీని చూసి ఓటేయండి అంటున్నారు. అంటే ప్రాంతీయ పార్టీలు, చిన్న పార్టీలు, కొన్ని ప్రత్యేక అంశాలపైన పెట్టిన పార్టీలకు మనుగడ లేకుండా పోతుంది. దేశ వ్యాపితంగా చూసి అఖిల భారత జాతీయ పార్టీలను ఎన్నుకోండి అంటున్నారు. జాతీయ పార్టీల్లో డబ్బున్న పార్టీలకు అవకాశాలు ఎక్కువుంటాయి. మొన్న ఎలక్టోరల్ బాండ్స్‌లో రాజకీయ పార్టీలకు 16వేల కోట్ల రూపాయలు వచ్చాయి. అందులో 6,500 కోట్ల రూపాయలు బిజెపికి వచ్చాయి. అంటే ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా, ఏకపార్టీ నియంత్రత్వం వైపు వెళ్లే అవకాశం వస్తుంది. డెమగాగ్ (నమ్మించి మోసం చేసే వ్యక్తి) దేశాన్ని పాలంచే పద్ధతి వస్తుంది.

దీనివల్ల దేశ సమైక్యతకు ప్రమాదం వస్తుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజున ఇది ఎంతోకాలం నిలవదు అని మేధావులు అనుకున్నారు. ఎందుకంటే ఇన్ని మతాలు, ఇన్ని భాషలు ఉన్నచోట తగాదాలు వస్తాయి అన్నారు. యుగోస్లేవియా చాలా చిన్న దేశం ఎన్ని ముక్కలుగా అయిపోయిందో చూశాం. ఏక వ్యక్తి పార్టీకి పెద్దపీట వేయకుండా, వివిధ భాషా ప్రాంతాలకు, సామాజిక తరగతులకు, ఈ ప్రజాస్వామ్యంలో పాల్గొని అందులో ప్రాతినిధ్యం పొందే అవకాశం ఉంది కాబట్టే ఈనాడు మన దేశం సమైక్యంగా ఉంది. ఇప్పుడు ఒక దేశం, ఒక ఎన్నిక అనే పద్ధతిని ముందుకు తీసుకొస్తే అప్పుడు ప్రజలు అసంతృప్తికి గురైతే ఎటు వంటి ప్రమాదాలకు దారితీస్తుందో చెప్పడం కూడా కష్టం. ఈ దేశాన్ని సమాఖ్య పద్ధతిలో కాకుండా నిరంకుశత్వ పద్ధతుల్లో పరిపాలించాలని బిజెపి ప్రభుత్వం చూస్తోంది. ఏక ఖండం కోసం ప్రయత్నం చేస్తోంది. అందుకే ఈ ఒకే భాష, ఒకే మతం, ఒకే దేశం, ఒకే సంస్కృతి, ఒకే పన్ను, ఒకే లైసెన్సు, ఒకే రిజిస్ట్రేషన్ అంటున్నది. ఇప్పుడు ఒకే దేశం – ఒకే ఎన్నిక అని ముందుకు తెస్తోంది. లౌకిక పరిపాలన కాకుండా, ఒక మతతత్వ రాజ్యంగా దీనిని మార్చాలని చూస్తోంది. అందుకని ఫెడరలిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, దేశ ఐక్యతను కోరుకునేవారు అందరూ దీనిని వ్యతిరేకించాలని భావిస్తున్నాను. ❋



**లెనిన్ శత వర్ధంతి ప్రత్యేక వ్యాసం**

# భారత దేశ నిర్దిష్టతలను మరింత లోతుగా అధ్యయనం చేయాలి

**ఎస్ వీరయ్య**



రచయిత సిపిఐ(ఎం) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

లెనిన్ శతవర్ధంతి సంవత్సరంలో ఉన్నాము. లెనినిజం గురించి ప్రపంచమంతా చర్చిస్తున్నది. మన దేశంలోనూ విస్తృతంగానే చర్చ జరుగుతున్నది. భారతదేశంలో కమ్యూనిస్టు శ్రేణులు లెనినిస్టు సిద్ధాంతాన్ని అధ్యయనం చేయవల్సిన ప్రాధాన్యత ఏమిటి? భారతదేశంలో దోపిడీని అంతం చేసే కృషిలో లెనినిజం ఏవిధంగా తోడ్పడుతుంది? ఈ విషయాల పట్ల స్పష్టత అవసరం.

దేశంలో ఇప్పుడు ఒకవైపు సరళీకృత ఆర్థిక విధానాల దాడి, మరోవైపు మతోన్మాద సమస్యలు ఎదుర్కొంటున్నాము. "బీజేపీని ఒంటరిపాటు చెయ్యాలన్నా, మతోన్మాదాన్ని ఓడించాలన్నా, లెనినిస్టు ఎత్తుగడలే ఆయుధం" అన్నారు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి. లెనినిస్టు ఎత్తుగడలంటే ఏమిటి?

గతంతో పోల్చితే ఇప్పుడు పార్టీ పునాది చెదిరింది. ఎన్నికలలో ఓట్లు కూడా తగ్గిపోయాయి. పార్టీ నిర్మాణ పటిష్టత పట్టు సడలింది. ఇప్పుడేం చెయ్యగలమన్న ప్రశ్న సహజంగానే ముందుకొస్తున్నది.

సరళీకృత విధానాల ప్రభావం కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ పటిష్టతను కూడా వదిలిపెట్టలేదు. వర్గపోరాటాలు, త్యాగం, విప్లవ పార్టీ నిర్మాణం వంటి అంశాలకు పార్టీ శ్రేణులలో స్పందనకు పరిమితులున్నాయి.

ఏడున్నర దశాబ్దాల ప్రజాస్వామ్య వ్యవస్థ మనది. ఒకప్పటి రష్యా వంటి రాచరికం లేదిక్కడ. కేంద్రీకృత ప్రజాస్వామ్యం, అంతటి క్రమశిక్షణ ఇప్పుడు అవసరమా? పార్టీలో కూడా ప్రజాస్వామ్యం మరింత విస్తరించాలి కదా అన్న చర్చ కూడా ఉన్నది. వీటిపట్ల స్పష్టత రావాలన్నా లెనినిజం గురించి, లెనిన్ అనుభవాల గురించి అధ్యయనం చేయడం అవసరం.

మొదటి ప్రపంచ యుద్ధ కాలం నాటికి లెనిన్ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నాడు. అప్పటివరకూ విప్లవకర తీర్మానాలన్నిటినీ ఆమోదిస్తూ వచ్చిన సెకండ్ ఇంటర్నేషనల్ లోని పార్టీలన్నీ యుద్ధం రాగానే పాలకవర్గాల యుద్ధ ప్రయత్నాలకు సహకరించాలనే వైఖరి తీసుకున్నాయి. ఉన్నట్టుండి లెనిన్ ఒంటరి అయ్యాడు. యుద్ధ స్వభావం గురించిన గందరగోళమే సెకండ్ ఇంటర్నేషనల్ పార్టీలను తప్పుదారి పట్టించిందని లెనిన్ భావించాడు. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి క్రమంలో వచ్చిన నూతన దశను లెనిన్ గుర్తించాడు. సామ్రాజ్యవాదం గురించిన అవగాహన ముందుకుతెచ్చాడు. ఈ యుద్ధంతో ప్రజా ప్రయోజనాలకు సంబంధం లేదని, ఇది సామ్రాజ్యవాద యుద్ధమని ప్రకటించాడు. దీనిని అంతర్యుద్ధంగా మార్చాలని పిలుపునిచ్చాడు. ఒంటరిపాటైన లెనిన్ మూడేండ్లలోనే రష్యన్ విప్లవానికి నాయకత్వం వహిస్తారని ఎవరూ ఊహించలేదు. మన దేశంలో ఇప్పుడు మరో రకమైన సమస్యను ఎదుర్కొంటున్నాము. పునాది చెదిరింది. ఇప్పుడు ముందుకు సాగడం ఎలా? మహా పర్వతం ఎక్కుతున్నపుడు నిరాశలు కూడా ఎదురవుతాయన్నారు లెనిన్. నిజమే! ఇప్పుడు నిరాశాజనకమైన వాతావరణమే! కాకపోతే లెనిన్ చెప్పినట్టు కొత్త మార్గంలో పయనిస్తున్న క్రమంలో ఇది వెతుకులాట సమస్యా? లేక స్వయంకృతాపరాధమా? ఇది మనం పరిశీలించుకోవాల్సిందే. సీపీఐ(ఎం) కన్నూర్ మహాసభ ఈ సమస్యను లోతుగానే పరిశీలించింది. కారణాలను గుర్తించింది. కారణం గుర్తించిన తర్వాత పరిష్కారం కష్టమేమీ కాదు కదా.

కొత్త పరిస్థితులు ఎదురైనపుడు పరిష్కారాలు వెతికే క్రమంలో కొన్ని సందర్భాలలో ఒంటరి కావటం కూడా అసహజమేమీ కాదు. 1917 బూర్జువా ప్రజాస్వామ్య విప్లవం అనంతరం ఏర్పడిన నూతన పరిస్థితులను గురించి లెనిన్ ప్రతిపాదనలకు ఇలాంటి పరిస్థితే ఎదురయింది. ఏప్రిల్ థీసిస్ ప్రతిపాదించినపుడు అనేక కీలక సందర్భాలలో తనకు తోడుగా నిలిచిన ప్లెఖనోవ్ లాంటి గుర్తింపుగల నాయకులెవరూ లెనిన్‌ను సమర్థించలేదు. చివరికి లెనిన్ భార్య కృపస్కయా కూడా. లెనిన్‌కు పిచ్చి పట్టిందేమో అన్నవారు కూడా ఉన్నారు. కానీ విప్లవ పరిస్థితిని పార్టీ శ్రేణులు గుర్తించాయి. అక్టోబర్ విప్లవానికి పార్టీ ఇచ్చిన పిలుపు జయప్రదం అయింది. ముఖ్య నాయకుల మధ్య ఒంటరి అయిన లెనిన్ రష్యన్ విప్లవోద్యమానికే నాయకత్వం వహించాడు. ఇప్పుడు మన దగ్గర కొద్దిమంది నాయకుల సమస్య కాదిది. కమ్యూనిస్టు ఉద్యమం మీదనే సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావం విసురుతున్న సవాల్. నాటి రష్యాలోలాగా విప్లవ పరిస్థితులు కాదు. బలహీనపడిన పార్టీ మరింత బలపడిన పాలకవర్గాలను ఎదుర్కోవలసిన పరిస్థితిలో ఉన్నాము. భారతదేశ విప్లవోద్యమంలో ఇదొక కొత్త పరిస్థితే. అయినా పరిష్కారాలు లేని సమస్యలుండవు. అనేక సందర్భాలలో లెనిన్ కొత్త పరిస్థితులను ఎదుర్కొన్నారు. కొత్త పరిష్కారాలను ఎంచుకున్నారు.

> **"మతోన్మాదాన్ని ఎదుర్కోవడంలో లెనినిస్టు ఎత్తుగడలు అంటే ఏమిటి? మత విశ్వాసం శ్రామికులను మరణానంతర స్వర్గ సుఖాల కోసం ఎదురుచూడమంటున్నది. కానీ శ్రామికులకు బతికుండగానే సుఖప్రదమైన జీవితం కోసం సోషల్ డెమోక్రాట్లు (కమ్యూనిస్టులు) పోరాడాలని లెనిన్ చెప్పారు. శ్రామికుల సమస్యల పరిష్కారం కోసం మార్గం దొరకనపుడు మాత్రమే వారు దేవుడినీ, మతాన్నీ ఆశ్రయిస్తారు."**

విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవమే లేదన్నాడు లెనిన్. అంటే విప్లవోద్యమం ఎదుర్కొనే సంక్లిష్ట సమస్యలకు తగిన పరిష్కారం చూపే సిద్ధాంతం అవసరం. విప్లవోద్యమంలో లెనిన్ జీవితమంతా నూతన సమస్యలకు నూతన పరిష్కారాలు వెతకడం ద్వారానే ముందుకు సాగింది. సెకండ్ ఇంటర్నేషనల్ అవకాశవాదాన్ని, ఆర్థికవాదాన్ని లెనిన్ ఎదుర్కో వాల్సి వచ్చింది. ఆ దశలోనే 'ఏమి చేయాలి' అన్న గ్రంథం రాసారు. విప్లవోద్యమానికి అది దిక్సూచి అయింది. 1903 నాటికే ఆయన విప్లవోద్యమంలో రైతాంగం పాత్ర గురించి సరైన అవగాహనకు వచ్చారు. 'గ్రామీణ పేదలకు' అన్న కరపత్రం ప్రకటించారు. మొదటి ప్రపంచయుద్ధ కాలంలో "సామ్రాజ్యవాదం–పెట్టుబడిదారీ విధానం అత్యున్నత దశ" అని సిద్ధాంతీకరించాడు. అది సామ్రాజ్యవాద యుద్ధమనీ, అంతర్యుద్ధంగా మార్చాలనీ పిలుపునిచ్చాడు. ముందే చెప్పుకున్నట్టు 1917 ఫిబ్రవరి విప్లవం తర్వాత దేశంలో ఏకకాలంలో రెండు అధికార కేంద్రాలు కొనసాగడం ఎక్కువకాలం సాధ్యం కాదని గుర్తించాడు. కార్మికవర్గ చైతన్యం పెరిగిన నేపధ్యంలో బూర్జువా నాయకత్వాన్ని తిరస్కరించి కార్మికవర్గ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడాలన్నాడు. దీనినే 'ఏప్రిల్ థీసిస్'గా ప్రకటించాడు. బూర్జువా ప్రజాతంత్ర విప్లవంలో బూర్జువా వర్గానికి రిజర్వ్ సైన్యంగా ఉండే రైతాంగం సోషలిస్టు విప్లవంలో కార్మిక వర్గానికి రిజర్వ్ సైన్యంగా ఉంటుందన్నారు. కొత్త సమస్య ఎదురైనప్పుడల్లా కొత్త సైద్ధాంతిక పరిష్కారం వెతకడం లెనినిజం ప్రత్యేకత. రాజ్యం స్వభావం, కార్మికవర్గ పార్టీ నిర్మాణానికి సంబంధించిన విషయాలలో కూడా ఇదే గమనించవచ్చు. అక్టోబర్ విప్లవానంతరం ఏర్పడిన నూతన పరిస్థితులలో పాత రాజ్యాంగ యంత్రం యథాతథంగా కొనసాగించాలా లేదా అన్న ప్రశ్న ఎదురైంది. కార్మికవర్గ నాయకత్వంలో సోషలిజం నిర్మించే క్రమానికి పాత రాజ్యాంగ యంత్రం ఆటంకం అవుతుందన్న విషయాన్ని లెనిన్ స్పష్టం చేశారు. 'రాజ్యమూ–విప్లవం' అన్న కరపత్రం ద్వారా రాజ్యాంగ యంత్రం స్వభావాన్ని స్పష్టంగా వివరించారు. ఇప్పుడు మన దేశంలో 'మతం–మతోన్మాదం' అన్న సమస్యకు కూడా సైద్ధాంతిక పరిష్కారం అవసరం.

మతోన్మాదాన్ని ఎదుర్కోవడంలో లెనినిస్టు ఎత్తుగడలు అంటే ఏమిటి? మత విశ్వాసం శ్రామికులను మరణానంతర స్వర్గ సుఖాల కోసం ఎదురుచూడమంటున్నది. కానీ శ్రామికులకు బతికుండగానే సుఖప్రదమైన జీవితం కోసం సోషల్ డెమోక్రాట్లు (నేటి భాషలో కమ్యూనిస్టులు) పోరాడాలని లెనిన్ చెప్పారు. శ్రామికుల సమస్యల పరిష్కారం కోసం మార్గం దొరకనపుడు మాత్రమే వారు దేవుడినీ, మతాన్నీ ఆశ్రయిస్తారు. సమస్యలకు మూలమైన దోపిడీ వ్యవస్థ మీద పోరాటానికి సోషల్ డెమోక్రాట్లు సిద్ధపడినపుడు శ్రామికులు ఎర్రజెండా మార్గంలో నడవడానికి వెనుకాడరని చెప్పారు. ఈ పోరాట క్రమంలోనే శ్రామికులు తమ స్వీయానుభవంలో నేర్చుకుంటారన్నారు. సీపీఐ(ఎం) రాజకీయ తీర్మానం కూడా ఈ విషయాన్నే నొక్కి చెప్పింది. సరళీకృత ఆర్థిక విధానాల మీద రాజీ లేని పోరాటం చేయాలన్నది. దీనితో పాటు మతోన్మాద ప్రమాదం గురించి ప్రజలను చైతన్యపరచాలని చెప్పింది. ఈ క్రమంలోనే మతోన్మాదులను ఒంటరి చేసి ఓడించడం సాధ్యమవుతుందని కూడా చెప్పింది.

"అత్యంత అభివృద్ధికర సిద్ధాంతం కలిగి ఉన్న పార్టీ మాత్రమే పోరాడే అగ్రగామి పాత్ర నెరవేర్చగలదు" అన్నారు లెనిన్. అంతేకాదు, నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయాలన్నారు. భారతదేశంలో దోపిడీ వ్యవస్థను అంతం చేయాలనుకున్నపుడు, పార్టీ కార్యకర్తలు ఇక్కడ నిర్దిష్ట పరిస్థితులను కూడా నిర్దిష్టంగా, లోతుగా అధ్యయనం చేయాలి. భారతదేశంలో కుల వ్యవస్థ, భాష సమస్యలు ఉన్నాయి. ఆదిమ తెగల నుంచి అత్యంత అభివృద్ధి చెందిన ఆధునిక పారిశ్రామిక కార్మికవర్గం వరకూ ఈ దేశంలో ఉన్నారు. ఈ సంక్లిష్ట పరిస్థితుల గురించి కమ్యూనిస్టు శ్రేణులు ఏమేరకు అధ్యయనం చేస్తున్నారో పరిశీలించాలి. నాడు రష్యాలో విప్లవం సాధించాలని నిర్ణయించుకున్న లెనిన్ మొదట రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిని గురించి అధ్యయనం చేసారు. 1899 నాటికే ఆ మేరకు గ్రంథం కూడా రాసారు. ఆ అధ్యయనం ప్రాతిపదికగానే భవిష్యత్తు కృషి అంతా సాగింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ లోతుపాతులు, కులం, మతం, భాషలు వంటి అంశాలు లోతుగా అర్థం కావాలంటే ఈ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఏమేరకు అభివృద్ధి అయిందో అంచనా అవసరం. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి లోతుపాతులు అధ్యయనం చేయకుండా సామాజిక సమస్యలకు సరైన పరిష్కారం కూడా చూపలేము. సీపీఐ(ఎం) కేంద్రకమిటీ ఇప్పటికే సామాజిక సమస్యల పట్ల చేసిన తీర్మానాలు సరిగా అర్థం కావాలన్నా ఈ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి మోతాదు, దాని ప్రత్యేకతల గురించి అర్థం చేసుకోవాలి.

పార్టీ గురించి, పార్టీ నిర్మాణం గురించి కూడా లెనిన్ అనేక విషయాలు చెప్పారు. "అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మికవర్గానికి పార్టీ తప్ప మరో ఆయుధం లేదు''. ''విప్లవకారులతో కూడిన శక్తివంతమైన సంస్థ పోరాటాలకు నాయకత్వం వహించకపోతే స్పాంటేనియస్‌గా ఉద్భవించే కార్మికవర్గ పోరాటాలు అసలైన వర్గపోరాటా లుగా మారవు". "విప్లవ కార్యక్రమాలు వృత్తిగా స్వీకరించిన ఉత్తమోత్తములతో కూడిన పార్టీ మాత్రమే పోరాడే అగ్రగామి పాత్ర నెరవేర్చ గలదు". ఇవన్నీ లెనిన్ చెప్పిన విషయాలే. లెనిన్ ఎందుకు ఈ నిర్ధారణలకు వచ్చాడు? ఇది అర్థం కావాలంటే లెనిన్ రాసిన 'రాజ్యమూ–విప్లవం' చదవాల్సిందే. రాజ్యాంగ యంత్రం శక్తి, దాని స్వభావం పట్ల కమ్యూనిస్టు శ్రేణులకు సరైన అంచనా ఉండాలి. కానీ ఈ విషయం 1917 నాటి రష్యా పరిస్థితుల గురించి రాసిందనీ, నేటి భారతదేశ రాజ్యాంగ యంత్రానికి పోలిక లేదనీ భావించేవా రున్నారు. 76

(మిగతా 12వ పేజీలో)

# గుప్తుల కాలం: ఉత్పత్తి శక్తుల అభివృద్ధి, ప్రాంతీయ సంస్కృతుల పరిణామం


రచయిత ప్రజాశక్తి మాజీ సంపాదకుడు

ఎంవిఎస్ శర్మ

గుప్తుల కాలంలో విదేశీ వ్యాపారం, ఉపఖండంలోనే సుదూర ప్రాంతాల నడుమ వ్యాపారం బలహీనపడడం, దాని పర్యవసానంగా పట్టణాలు బలహీనపడి గ్రామాలకు వలసలు రావడం జరిగింది. గత మాసం వ్యాసంలో దీని గురించి చర్చించుకున్నాం.

గ్రామాలకు వలస వచ్చినవారిలో బ్రాహ్మణులు, చేతివృత్తులవారు అధికం. ఈ చేతివృత్తులవారు తమకు తెలిసివున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామాల్లో వ్యాప్తి చేయడానికి దోహదం చేశారు. ముఖ్యంగా ఇనుము తయారీకి సంబంధించిన పరిజ్ఞానం విస్తృతంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యాపించింది. ఇనుప లోహంతో చేసిన పరికరాల వాడకం కూడా బాగా పెరిగింది. కంచుతో చేసిన పాత్రల, విగ్రహాల, వస్తువుల తయారీ కూడా పెద్ద మోతాదులో పెరిగింది. వాటి ఉత్పత్తిలో – అటు పరిమాణంలో కానీ, ఇటు నాణ్యతలో కానీ గుప్త యుగం హరప్పా యుగాన్ని అధిగమించింది. కేవలం పరికరాల, ఆయుధాల తయారీకి మాత్రమే కాకుండా ఇతరత్రా కూడా ఇనుమును ఉపయోగించారు. మెహ్రౌలీ వద్ద ఉన్న ఇనుప స్తంభం ఇందుకు ఒక దృష్టాంతం.

భూదానాల ప్రక్రియ ఒక విధానంగా కొనసాగిన ఫలితంగా కొత్త ప్రాంతాలను సాగులోకి తీసుకురావడం, కొత్త గ్రామాలు ఏర్పడడం గురించి ఇంతకు ముందు చెప్పుకున్నాం. ఈ కొత్త ప్రాంతాలకు పాత గ్రామాలలోని ఉత్పత్తి విధానాలు విస్తరించాయి. వలసలు వచ్చినవారు కూడా అక్కడికి చేరడంతో వారితోబాటు వచ్చిన కొత్త సాంకేతిక పరిజ్ఞానం కూడా అదనంగా తోడైంది. ఇది ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి దోహదం చేసింది. పర్షియన్లు తొలుత ఉపయోగించిన నీటి చక్రం (బావులనుండి నీటికి చేదలు కట్టిన పెద్ద చక్రం తిరుగుతూ బైటకు నీటిని తోడేది) క్రీ.శ. 7వ శతాబ్దం నాటికి రాజస్తాన్‌లో వినియోగంలోకి వచ్చింది. 9వ శతాబ్దానికల్లా అది ఉత్తర భారతమంతా విస్తరించింది. ఇక దక్షిణాదిలో చెరువుల వినియోగం, తడి భూముల్లో వరి నాట్లు వేసి పంట పండించే పద్ధతి విస్తరించింది. ఈ విధంగా వ్యవసాయం ఎక్కువ భూభాగాలకు విస్తరించడంతో కొత్త రాజ్యాల ఏర్పాటుకు తగిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అదే సమయంలో కొత్తగా ఆర్థిక నిర్వహణ యూనిట్లు కూడా పెరిగాయి.

### శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి

క్రీ.శ.499లో ఆర్యభట్టీయం అనే గ్రంథం రాయబడింది. అందులో ప్రముఖ గణిత శాస్త్రవేత్త ఆర్యభట్టు ప్రతిపాదించిన ఖగోళ శాస్త్రం, గణిత సూత్రాలు ఉన్నాయి. ప్రత్యేకించి ఆర్యభట్టు ప్రతిపాదించిన త్రికోణమితి (ట్రిగొనామెట్రీ) భూముల విస్తీర్ణాన్ని కొలవడానికి ఎంతో ఉపయోగపడింది. వివిధ ఆకారాల్లో ఉండే భూ కమతాల విస్తీర్ణాన్ని ఖచ్చితంగా కొలిచి దాని ప్రకారం శిస్తు గాని, కౌలు గాని నిర్ధారించడం ఇందువలన సాధ్యపడింది. అంతేగాక, ఎత్తైన దేవాలయ గోపురాలను, రాజభవనాలను నిర్మించడంలో ఈ త్రికోణమితి పరిజ్ఞానం ఉపయోగపడింది. '0' (సున్నా) ను ఉపయోగించడం, దశాంశ పద్ధతిని వినియోగించడం కూడా ఆర్యభట్టీయం వివరించింది. ఐతే, దాని వినియోగం ఇక్కడ పెద్దగా ఆ కాలంలో లేదు. ఇక్కడ వాణిజ్యం పెద్దగా లేకపోవడమే దానికి కారణం. ఒకసారి అది పశ్చిమ దేశాలకు పాకగానే దానిని ఇటలీ దేశస్తులు జమాఖర్చుల నిర్వహణలో బాగా వినియోగించడం జరిగింది. ఇది 10వ శతాబ్దం నాటికి జరిగింది.

క్రీ.శ.7వ శతాబ్దంలో బ్రహ్మగుప్తుడు ఆల్జీబ్రాను పెంపొందించాడు. దాని సహాయంతో కొలతలను చాలా పక్కాగా తీయగలిగిన సామర్థ్యం ఏర్పడింది. వ్యవసాయానికి సంబంధించిన లెక్కలను, ఖగోళ శాస్త్రానికి సంబంధించిన లెక్కలను ఖచ్చితంగా వేయగలిగారు.

వరాహమిహిరుడు ఆర్యభట్టుకు సమకాలీకుడే అయినా అతనికన్నా చిన్నవాడు. అతడు క్రీ.శ.6వ శతాబ్దంలో బృహత్ సంహిత అనే గ్రంథాన్ని రచించాడు. ఇళ్ళ నిర్మాణానికి అనువుగా ఉండే భూమిని ఎంపిక చేయడానికి, రుతువుల రాక, పోకలను లెక్కించడానికి, వాతావరణంలోని మార్పులను అంచనా వేయడానికి కావలసిన పలు పద్ధతులను ఆ గ్రంథంలో నిర్దేశించాడు. ఈ జ్ఞానం వ్యవసాయ క్యాలెండర్ ను రూపొందించడానికి తోడ్పడింది. జ్యోతిష్యం కూడా ఈ కాలంలో అభివృద్ధి చెందింది.

### వైవాహిక సంబంధాలు

ఉత్పత్తి శక్తులు గణనీయంగా అభివృద్ధిచెందినప్పటికీ, మానవ సమాజ పునరుత్పత్తిని ప్రభావితం చేసే కుటుంబ సంబంధాలలో మాత్రం పెద్దగా మార్పు చోటు చేసుకోలేదు. దాని వలన నూతన ఉత్పత్తి శక్తుల అభివృద్ధి పరిమితంగానే జరిగింది. వివాహాలు చేసుకోవడం, భార్యలను విడిచిపెట్టేయడం వంటి విషయాల్లో వైశ్యులు, శూద్రులు సాపేక్షంగా కొంత స్వేచ్ఛ కలిగి వుండేవారు. ఆ కులాలలోని స్త్రీలకు కూడా వివాహం, మారుమనువు వంటి విషయాల్లో కొంత స్వేచ్ఛ ఉండేది. కాని సమాజంలో ఉన్న వర్గ, సామాజిక అసమానతలను పరిరక్షించడానికి అగ్రవర్ణస్తులు – క్షత్రియులు, బ్రాహ్మణులూ తమ కులాలలో వివాహానికి సంబంధించి పలు ఆంక్షలను పాటించారు. పాత పద్ధతులు, కట్టుబాట్లు దాదాపు యధాతథంగా కొనసాగాయి.

“రాజ వంశీకులలో వరకట్నం ఆచారంగా బలపడింది. కట్నంగా భూమిని స్వీకరించే ఆచారం పెరిగింది. దాని ఫలితంగా భూ యాజమాన్యంలో అసమానతలు పెరిగాయి. కన్యాదానం తోబాటు భూదానం తోడైంది. ఇది ప్రధానంగా అగ్రవర్ణాలలో ఎక్కువగా అమలు జరిగింది. భూమితోబాటు రకరకాల చేతివృత్తులవారిని కూడా బదలాయించడం వలన సాంకేతిక పరిజ్ఞానం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బదిలీ అయి, అభివృద్ధి చెందింది.”

ఐతే ఈ అగ్రవర్ణస్తులు బహు భార్యత్వాన్ని, బాల్య వివాహాలను, సతి దురాచారాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. అదే సమయంలో వితంతు వివాహాలను గానీ, మరణించిన మగవాడి భార్యను అతడి అన్నదమ్ముడు తన భార్యగా స్వీకరించే ఆచారాన్ని గాని నిరాకరించారు.

రాజ వంశీకులలో వరకట్నం ఆచారంగా బలపడింది. కట్నంగా భూమిని స్వీకరించే ఆచారం పెరిగింది. దాని ఫలితంగా భూ యాజమాన్యంలో అసమానతలు పెరిగాయి. కన్యాదానం తోబాటు భూదానం తోడైంది. ఇది ప్రధానంగా అగ్రవర్ణాలలో ఎక్కువగా అమలు జరిగింది. భూమితోబాటు రకరకాల చేతివృత్తులవారిని కూడా బదలాయించడం వలన సాంకేతిక పరిజ్ఞానం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బదిలీ అయి, అభివృద్ధి చెందింది.

### కుల వ్యవస్థ విస్తరణ

క్రీ.శ. 5-7 శతాబ్దాల మధ్య కాలంలో పాత బ్రాహ్మణ సామాజిక వ్యవస్థ మార్పులకు లోనైంది. ముఖ్యంగా గంగా పరీవాహక ప్రాంతంలో భూదానాలు విరివిగా సాగాయి. ఆ దానాలను పొందిన బ్రాహ్మణులు ఇప్పుడు భూస్వాములుగా అవతారం ఎత్తారు. (ఉత్తరాంధ్ర ప్రాంతంలో భూమి యజమానిని బుగత అంటారు. ఇది భోక్త అన్న సంస్కృత పదానికి పర్యాయ పదం. అంటే ఆ భూయజమాని రాజు నుండి భూమిని దానంగా పొందాడని అర్థం.) రాజుకు, వ్యవసాయ దారులుగా ఉన్న వైశ్యులకు మధ్య ఈ భూస్వామ్యవర్గం వచ్చింది. వైశ్యులు ఇప్పుడు విధేయులుగా ఉండే రైతులుగా దిగజారారు. వీరికి తోడు కొత్తగా విస్తరించిన ప్రాంతాలలో అంతకు పూర్వం ఆదివాసీలుగా ఉన్న పలు తెగలవారు ఇప్పుడు శూద్రవర్ణంలో భాగంగా పరిగణింపబడసాగారు. గతంలో దాస దాసీ జనంగా, ఇంటి చాకిరీ చేసేవారిగా, వ్యవసాయ శ్రామికులుగా, చాకలి, మంగలి, మేదరి, కుమ్మరి తదితర తక్కువస్థాయిగా పరిగణించబడే వృత్తులు చేసేవారిగా ఉంటూవచ్చినవారు కొత్త ఉత్పత్తి శక్తుల అవసరం పెరిగిన కారణంగా శూద్రులుగా పరిగణించబడడం మొదలైంది. వైశ్యులలో అత్యధిక భాగం కూడా ఇప్పుడు శూద్రులుగా పరిగణించబడ్డారు.

కులవ్యవస్థలో వచ్చిన ఈ మార్పులు గంగా మైదాన ప్రాంతం నుండి క్రమంగా బెంగాల్‌కు, దక్షిణ భారతదేశానికి కూడా విస్తరించింది. బ్రాహ్మణులు భూదానాల కారణంగా ఉత్తరాది నుండి బెంగాల్ ప్రాంతానికి, దక్షిణాదికి వలసలు వచ్చి స్థిరపడడం క్రీ.శ.5వ శతాబ్దంలో మొదలైంది. క్రీ.శ. 7 వ శతాబ్దం నుండి ఉత్తరాదిలో రాజపుత్రుల ఆధిపత్యం పెరిగింది. అదే విధమైన ఆధిపత్యాన్ని (భూస్వాములుగా) బెంగాల్ ప్రాంతంలో, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో బ్రాహ్మణులు చెలాయించడం మొదలైంది.

క్రీ.శ. 7వ శతాబ్దం నుండి కులవ్యవస్థ వేగంగా విస్తరించింది. మనుధర్మశాస్త్రం (క్రీ.శ.1వ శతాబ్దం) లో 61 కులాలగురించి మాత్రమే పేర్కొన్నారు. అదే క్రీ.శ.8వ శతాబ్దానికి చెందిన విష్ణు ధర్మోత్తర పురాణంలో వేలాది కులాలగురించి ప్రస్తావించారు. తక్కువ కులాలకు చెందినవారితో వైశ్య స్త్రీలు కూడిన కారణంగా వేలాది సంకర కులాలు పుట్టుకొచ్చాయని ఆ పురాణంలో పేర్కొన్నారు. ఈ మాదిరి కొత్త కులాలు పుట్టుకురావడం ప్రభావం బ్రాహ్మణులలో, రాజపుత్రులలో కూడా ఒక మేరకు జరిగింది.

ఈ కులాల సంఖ్య పెరగడం అందరి కన్నా శూద్రులమీద ఎక్కువ ప్రభావం చూపింది. వారిలో కొన్ని కులాలవారిని అంటరానివారిగా పరిగణించడం మొదలైంది. వివిధ చేతివృత్తుల సంఘాలు గతంలో ఉన్నవి ఇప్పుడు ఆ సంఘాలుగా కాకుండా కులాలుగా మార్పు చెందాయి. ఆదివాసీ తెగలను కుల వ్యవస్థలోకి ఇముడ్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నడుమ జరిగిన సాంస్కృతిక సమ్మేళనం అనేక రకాలైన శూద్ర కులాల పుట్టుకకు దారి తీసింది.

### ప్రాంతీయ సాంస్కృతిక అస్థిత్వాలు

క్రీ.శ,6, 7 శతాబ్దాలలో ఆయా ప్రాంతాలలో చిన్నగా ప్రాంతీయ అస్థిత్వాలతో కూడిన సమాజాలు రూపొందడం మొదలైంది. ఆంధ్రులు, బెంగాలీలు, అస్సామీయులు, గుజరాతీయులు, కన్నడిగులు, కేరళీయులు, మరాఠాలు, ఓఢ్రులు, తమిళులు, రాజస్థానీయులు వంటి సామాజిక అస్థిత్వాలు ఆయా ప్రత్యేక సంస్కృతులతో ఉనికిలోకి రాసాగాయి.

విశాఖ దత్తుడు రచించిన ముద్రారాక్షసంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల్లో వేరు వేరు ఆచారాలు, భాషలు, వేషధారణలు, ఆహారపుటలవాట్లు గురించి ప్రస్తావించారు. క్రీ.శ.8వ శతాబ్దానికి చెందిన జైన గ్రంథం “కువలయమాల” లో 18 ప్రధాన జాతులు ఆనాటికి ఉన్నట్టు గుర్తించారు.


## ‘మార్క్సిస్టు’ పై మీ అభిప్రాయాలు తెలపండి!

‘మార్క్సిస్టు’ సైద్ధాంతిక మాసపత్రిక పైనా, పత్రికలోని నిర్దిష్ట వ్యాసాలపైనా మీ అభిప్రాయాలనూ, సూచనలనూ ఆహ్వానిస్తున్నాం. ఆయా వ్యాసాలపై మీరు చర్చించాల్సిన అంశాలున్నా, అదనపు సమాచారమున్నా క్లుప్తంగా రాసి పంపండి.

మీ లేఖలు అందాల్సిన చిరునామా!

**ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, అరవింద స్కూల్ వద్ద, తాడేపల్లి ,**

**పిన్ : 522501, గుంటూరు జిల్లా. సెల్: 9490098977**

క్రీ.శ. 7వ శతాబ్దం నుండి పురాతన (ఆదిమ) రూపంలో హిందీ, బెంగాలీ, రాజస్తానీ, గుజరాతీ, మైథిలి, తదితర భాషలు తమ తమ ప్రాంతాల్లో ఉపయోగించి స్థానిక మాండలికాలనుండి పెంపొందడం మొదలైంది. ఈ స్థానిక మాండలికాలనే అపభ్రంశ భాషలుగా ఆనాటి అగ్రవర్ణ పండితులు అభివర్ణించారు. ఆంధ్ర, కన్నడ ప్రాంతాలలో కూడా ఇదే విధమైన పరిణామం జరిగింది.

తాము కొత్తగా విస్తరించిన ఆదివాసీ ప్రాంతాలలో బ్రాహ్మణులు తమ సంస్కృత భాషలోని పలు పదాలను స్థానిక మాండలికాలపై రుద్దసాగారు. భాషలో పదాలను ప్రవేశపెట్టడంతోబాటు లిపి, వ్యాకరణం వంటివి సంస్కృత భాష నుండి ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ప్రక్రియ స్థానిక భాషలు పెంపొందడానికి తోడ్పడింది.

ఆయా ప్రాంతాల నడుమ రాకపోకలు చాలా తక్కువగా ఉండేవి. వాణిజ్యం చాలా తక్కువ స్థాయిలో ఉండడం దీనికి కారణం. దాని కారణంగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా నిర్వహణను పటిష్టం చేయడానికి ప్రాంతీయ భాషనే ఉపయోగించడం జరిగింది. ఇది కూడా ప్రాంతీయ భాషల అభివృద్ధికి తోడ్పడింది.

### సాహిత్యం

కొత్త సామాజిక ఆధిపత్య వ్యవస్థ సంతరించుకున్న హంగులు, ఆర్భాటాలు, భోగలాలసత, వైభవాన్ని ప్రదర్శించుకునే ధోరణి– వీటన్నింటినీ వ్యక్తం చేసేలా సంస్కృత భాష చాలా ప్రత్యేకంగా పరిణామం చెందింది. ప్రభువులను, యజమానులను గొప్పగా చిత్రీకరించేందుకు వీలుగా ఉపమానాలు, రూపకాలంకారాలు, విశేషణాలు, క్రియా విశేషణాలు వంటివి సంస్కృత భాషలో చోటు చేసుకున్నాయి. భారీ పదాలతో సంస్కృతభాష రూపం మారిపోయి సామాన్యులకు అర్థం కాకుండా పోయింది. లైంగిక సుఖాన్ని మతాన్ని కలగలిపి చిత్రించడంతో పాలకులకు, సామాన్యులకు మధ్య భాష పరంగా అంతరం మరింత పెరిగిపోయింది. భూస్వామ్య సమాజపు సాహిత్యంలో ఇదొక ప్రధాన ధోరణి అయింది.

విలాసాలలో ఎక్కువకాలం గడపడం పాలకవర్గాలకు పరిపాటి అయింది. తమకు ఆనందాన్ని ఇచ్చే, తమ వాంఛలను తీర్చే కార్యకలాపాలకే అధిక ప్రాధాన్యత నివ్వడంతో సాహిత్యంలోను, తాత్విక జ్ఞానంలోను వాటికి పెద్ద పీట వేయసాగారు. అత్యున్నత స్థాయి

> “ ఇదే కాలంలో ప్రాచీన సంస్కృత, పాళీ, ప్రాకృత గ్రంథాలకు భాష్యాలు పెద్ద ఎత్తున వచ్చాయి. ధర్మసూత్రాలు, స్మృతులు, పాణిని వ్యాకరణం, గృహ్యా సూత్రాలు, శ్రౌత సూత్రా లు, శుల్వ సూత్రాలు, వైద్య, తాత్విక గ్రంధాలు అన్నింటికీ వ్యాఖ్యానాలు వివరణలు వచ్చాయి. సమాజ మేథో జీవితం మీద ఆనాటి పాలకవర్గాలు తమ ఆధిపత్యాన్ని నెరపడానికి ఈ వ్యాఖ్యా నాలు, భాష్యాలు చాలా తోడ్పడ్డాయి. ”

ఆనందాన్ని పొందడానికి స్త్రీ–పురుష శారీరిక సంగమాన్ని ఒక సాధనంగా తాంత్రికులు భావించసాగారు. తమ విషయ లాలసను సమర్థించడానికి ఆధ్యాత్మికతను తలక్రిందులు చేసి బోధించసాగారు. ఇదే ధోరణి కళా, సాహిత్య రంగాలలోనూ వ్యక్తం అయింది.

ఇదే కాలంలో ప్రాచీన సంస్కృత, పాళీ, ప్రాకృత గ్రంధాలకు భాష్యాలు పెద్ద ఎత్తున వచ్చాయి. ధర్మసూత్రాలు, స్మృతులు, పాణిని వ్యాకరణం, గృహ్యా సూత్రాలు, శ్రౌత సూత్రాలు, శుల్వ సూత్రాలు, వైద్య, తాత్విక గ్రంధాలు అన్నింటికీ వ్యాఖ్యానాలు వివరణలు వచ్చాయి. సమాజ మేథో జీవితం మీద ఆనాటి పాలకవర్గాలు తమ ఆధిపత్యాన్ని నెరపడానికి ఈ వ్యాఖ్యానాలు, భాష్యాలు చాలా తోడ్పడ్డాయి. అంతే గాక పురాతన కుల వ్యవస్థను మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా కట్టుదిట్టం చేయడానికి కావలసి సమర్థన, మద్దత్తు లభించింది.

మధ్య యుగాలనాటి అవసరాలకు అనుగుణంగా క్రీ.శ.6–9 శతాబ్దాల మధ్య కాలంలో పలు ధర్మశాస్త్రాలు (చట్టాలు) రూపొందించారు. కొత్త ఆలోచనలకు, కొత్త పద్ధతులకు, అభివృద్ధికి ఏ మాత్రమూ ఆస్కారం లేకుండా ఆర్థిక వ్యవస్థకు ఇతర ప్రపంచంతో సంబంధం లేకుండా ఉండేలా ఆ చట్టాలు ఉన్నాయి. సృజనాత్మకతకు ఏ ఆస్కారమూ లేని ధర్మాలు ఉనికిలోకి వచ్చాయి.

క్రీ.శ. 6 వ శతాబ్దం నుండి భూ హక్కుల మీద వివాదాలు తరచూ తలెత్తడం మొదలైంది. ఆ సందర్భంగా వివాదాల పరిష్కారానికి తర్కం అవసరమైంది. క్రీ.శ.4వ శతాబ్దంలో రూపొందిన న్యాయ సూత్రాలను పెంపొందించి వివాదాల పరిష్కారానికి ఉపయోగించారు. న్యాయ సూత్రాలు ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన, శబ్ద ప్రమాణాలను సత్యాన్ని, జ్ఞానాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదికగా పేర్కొన్నాయి.

ఆయా ప్రాంతీయ సంస్కృతులకు అనుగుణంగా శిల్పం, చిత్రలేఖనం, నిర్మాణం వంటివి పెంపొందాయి. ఈ ధోరణి క్రీ.శ.8వ శతాబ్దం నుండి ప్రస్ఫుటంగా కానవస్తుంది.

దేవాలయాల ప్రాధాన్యత పెరిగింది. ఇది దక్షిణాదిలో మరీ ఎక్కువగా కనిపిస్తుంది. అక్కడ దేవాలయాలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కార్యకలాపాలకు కేంద్రాలుగా నడిచాయి. ఒకే ప్రాంగణంలో పలు దేవతలకు ఆలయాలను నిర్మించడం –దీనినే పంచాయతనం అంటారు– ఆనాటి సామాజిక దొంతరలకు ప్రతిబింబంగా ఉంటుంది. వివిధ కులాలవారంతా ఒక దగ్గర చేరినా, ఎవరి దేవతలు వారికే వేరు వేరుగా ఉండడం అక్కడ కనిపిస్తుంది. విష్ణువు, శివుడు, దుర్గాదేవి ప్రధాన దేవతలుగా తక్కిన దేవతలకన్నా ఎక్కువగా ఆరాధింపబడ్డారు. ఆదివాసీల స్థానిక దేవతలను ఈ చట్రంలోకి తీసుకువచ్చి తమ ఆధిపత్య సాంప్రదాయాలను వారిపై రుద్దడం ఈ కాలంలో కనిపిస్తుంది.

ప్రాచీన కాలంలో యజ్ఞాలు, ఇళ్ళలోనే పూజలు చేయడం ప్రధానంగా ఉండేది. మధ్య యుగాలనాటికి వాటి స్థానాన్ని దేవాలయాలలో జరిపే పూజలు ఆక్రమించాయి. దేవాలయాలు పవిత్ర స్థలాలని, అక్కడ చేసే పూజలకు పవిత్రత ఉంటుందని ప్రచారం జరిగింది. భక్తి, మొక్కులు తీర్చుకోవడం, దైవానికి కానుకలు సమర్పించుకోవడం ముఖ్యం అయింది. భూస్వామికి, ప్రభువుకు పూర్తిగా లొంగి జీవించడం రైతుకు ఆదర్శంగా చిత్రించడానికి దోహదం చేసేలా భగవంతుడికి పూర్తిగా దాసోహం అనడం అనే భావన బలపడింది. ఇది భక్తి ఉద్యమం సామాన్య ప్రజలమీద కలిగించిన ప్రభావం.

తంత్రవాదం ఆదిలో ప్రకృతిశక్తుల్ని వశం చేసుకోడానికి ఒక మార్గంగా మొదలైంది. ఆ సాంప్రదాయం మధ్య యుగాలకాలం నాటికి కూడా ఆదివాసీ ప్రాంతాలలో బలంగానే

ఉండేది. భూదానాలు పొందిన కారణంగా ఆ ప్రాంతాలకు వలసపోయి స్థిరపడిన బ్రాహ్మణులు (ముఖ్యంగా నేపాల్, అస్సాం, బెంగాల్, ఒడిశా, మధ్య భారత్, దక్కను ప్రాంతం) అక్కడి ఆదివాసీ పద్ధతులను తామూ అనుసరించసాగారు. ముఖ్యంగా ఆదిమాతను దేవతగా ఆరాధించడం ఈ ప్రాంతాలలో ఎక్కువగా ఉండేది. ఈ క్రమంలో తాంత్రిక వాదం గ్రంధస్థం అయింది. తాంత్రిక కేంద్రాలు ఏర్పడ్డాయి. ఈ తాంత్రికవాదం వైష్ణవ, శైవ మతాలనే కాక బౌద్ధాన్ని, జైనాన్ని సైతం ప్రభావితం చేయగలిగింది. ఈ తాంత్రికవాదం జ్యోతిష్యంతో కలిసి ప్రచారంలోకి మళ్ళీ వచ్చింది.

దీనితోబాటు ఆదివాసీ ప్రాంతాలలో అంతవరకూ కొనసాగిన మాతృస్వామ్య వ్యవస్థ స్థానే పితృస్వామ్య వ్యవస్థ, ఆచారాలు ముందుకొచ్చాయి. ఇనుపనాగలి ప్రవేశంతో వ్యవసాయంలో స్త్రీల ప్రాధాన్యత తగ్గిపోయింది.

తమ భౌతిక అవసరాలను నెరవేర్చుకోడానికి ఒక సాధనంగా మంత్ర తంత్రాలను, పూజలను చేపట్టడం పెరిగింది. నిజానికి ఈ పద్ధతులు అథర్వ వేద కాలం (క్రీ.పూ 1000౼500 మధ్య) నాటివి. కాని వాటిని బ్రాహ్మణులు ఇప్పుడు సంపన్న వర్గాలకు అనుగుణమైన పద్ధతుల్లో సవరించి అమలు చేయడం ప్రారంభించారు. ప్రాచీన కాలంలో తాంత్రికులుగా పరిగణించబడినవారు మధ్య యుగాలనాటికి పూజారులుగా, వైద్యులుగా, జ్యోతిష్యులుగా, కొత్త అవతారాలు ధరించారు. సంపన్నులు తాము మరణం లేకుండా ఉండడానికి, బంగారం సాధించడానికి రకరకాల తంత్ర విద్యలను, పూజలను నిర్వహించేవారు. విశ్వామిత్రుడు, త్రిశంకు మహారాజును బొందితో స్వర్గం పంపడానికి ప్రయత్నించిన గాథ ఆ నాటి పాలకవర్గ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

ప్రాచీన కాలంలో కష్టజీవుల ఆగ్రహం రాజు మీదనో, పురోహిత వర్గం మీదనో తిరుగుబాటు రూపంలో వ్యక్తం అయ్యేది. కొన్ని సందర్భాలలో అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా వైశ్యులు, శూద్రులు తమ విధులను నెరవేర్చడానికి నిరాకరించి ఎదురు తిరిగేవారు.

కాని మధ్య యుగాల నాటికి ఘర్షణలు, విభేదాలు ప్రధానంగా భూమి చుట్టూ తిరిగాయి. రాజుకు –భూమిని దానంగా పొందినవారికి మధ్య, భూమిని దానంగా పొందినవారికి –రైతులకు మధ్య, భూమిని దానంగా పొందినవారిలోనే ఒకరితో ఇంకొకరికి మధ్య , దేవాలయ అధిపతులకు– వాటి భూములను సాగు చేసే రైతులకు మధ్య – –ఇలా రకరకాల ఘర్షణలు తలెత్తాయి.

(సశేషం)

---

# భారత దేశ నిర్దిష్టతలను మరింత లోతుగా అధ్యయనం చేయాలి


*(7వ పేజీ తరువాయి)*

సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో సుదీర్ఘకాలం బూర్జువా ప్రజాస్వామ్యం అమలులో ఉన్నది. అందువల్ల ఆనాటి రాచరికపు నిరంకుశ పాలకుల రాజ్యాంగ యంత్రంతో ఇప్పటి భారతదేశ రాజ్యాంగ యంత్రానికి పోలిక లేదు కాబట్టి అంతటి పటిష్టమైన నిర్మాణం, కేంద్రీకృత ప్రజాస్వామ్యం అవసరం లేదనేవారున్నారు. కమ్యూనిస్టు పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికీ, బూర్జువా ప్రజాస్వామ్యానికీ మధ్య వ్యత్యాసం గమనించాలి. అంతేకాదు, లెనిన్ కాలం నాటికీ, నేటికీ చాలా మార్పులు వచ్చాయి. నాటి జార్ చక్రవర్తి పాలనలోని రాజ్యాంగ యంత్రానికి, నేటి భారతదేశ రాజ్యాంగ యంత్రం ప్రతిబింబం కాదు. రాజ్యాంగ యంత్రం గురించి చెప్పినపుడు లెనిన్ కేవలం రష్యా రాజ్యాంగ యంత్రం గురించి మాత్రమే కాదు, దోపిడీ వ్యవస్థలో ఉండే రాజ్యాంగ యంత్రం స్వభావం గురించి చెప్పారు. ఏ రెండు దేశాల రాజ్యాంగ యంత్రం రూపం ఒకేలా ఉండకపోవచ్చు. దాని స్వభావమే కీలకం. పెగాసస్ గురించి ఈమధ్యనే పెద్ద వివాదం చూసాము. ఇజ్రాయిల్ నుంచి భారత ప్రభుత్వం పెగాసస్‌ను కొనుగోలు చేసిందని వార్తలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వంతో విభేదించే రాజకీయ నాయకులు, సంస్థలకు సంబంధించిన సెల్‌ఫోన్లలోకి పెగాసస్‌ను పంపించడం ద్వారా వారి రహస్యాలన్నీ కేంద్రం చోరీ చేస్తున్నదని తీవ్ర ఆరోపణలు వచ్చాయి. భారత రైతాంగం స్థితిగతులు, మూడు చట్టాలకు వ్యతిరేకంగా వారి పోరాటం, పాలగుమ్మి సాయినాథ్ వెబ్‌సైట్ గురించి ట్వీట్ చేసినందుకు టీనేజీలో ఉన్న అమ్మాయిని దేశద్రోహ నేరం మోపి జైలులో పెట్టారు. రైతాంగ ఉద్యమం గురించి తన వెబ్‌సైట్‌లో పెద్దఎత్తున వార్తలు అందించినందుకు ప్రబీర్ పుర్కాయస్థ మీద కూడా దేశద్రోహ నేరం మోపి జైలుకు పంపారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కింది. ఇది పాలకవర్గాల చేతిలో ఉన్నది. గూగుల్ మ్యాప్ ద్వారా నిర్దిష్ట స్థలాన్ని లేదా భవనాన్ని కూడా గుర్తించగలుగు తున్నారు. సెల్‌ఫోన్ ఆధారంగా లక్ష్యం చేసుకున్న వ్యక్తులను అరెస్టు చేయగలుగు తున్నారు. రిమోట్ యంత్రాంగంతో లక్షిత ప్రాంతాన్ని ధ్వంసం చేయగలుగుతున్నారు. వీటిని మించి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) పాలకవర్గాల చేతుల్లో మరో పెద్ద ఆయుధంగా మారుతున్నది. ఇవన్నీ చూసిన తర్వాత కూడా లెనిన్ కాలం నాటికన్నా దోపిడీ వ్యవస్థలోని రాజ్యాంగ యంత్రం బలహీనపడిందని ఎవరైనా చెప్పగలరా? ఇందుకు భిన్నంగా రాజ్యాంగ యంత్రం అనేకరెట్లు బలపడింది. పాలకవర్గాల చేతుల్లో బలమైన సాధనంగా మారింది. ఈ పరిణామాలు మరింత పటిష్టమైన కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకతను సూచిస్తున్నాయి. అందుకే పార్టీ గురించీ, పార్టీ నిర్మాణం గురించి కూడా లెనిన్ బోధనలు నేటికీ మార్గదర్శకాలే. 1903లో జరిగిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ మహాసభలో పార్టీ సభ్యుల కనీస కర్తవ్యాల గురించి, కేంద్రీకృత ప్రజాస్వామ్యం గురించి మెజారిటీ ప్రతినిధులను లెనిన్ ఒప్పించలేక పోయారు. కానీ 1905 విప్లవ వైఫల్యం తరువాత విప్లవ పార్టీకి ఉండవలసిన ఈ రెండు లక్షణాలతో పాటు విప్లవమే వృత్తిగా కలిగిన పార్టీ కార్యకర్తల (హోల్‌టైమర్స్) ఆవశ్యకత కూడా రుజువైంది. సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావ ఫలితంగా ఇప్పుడు కమ్యూనిస్టు శ్రేణుల మీద ఎన్ని ప్రతికూల ప్రభావాలు ఉన్నప్పటికీ దోపిడీ వ్యవస్థను అంతం చేయాలంటే పటిష్టమైన కమ్యూనిస్టు పార్టీ అవసరమే కదా.

అధ్యయనం కేవలం విజ్ఞానం పెంచుకోడానికి మాత్రమే కాదు. ఆచరణలో పెట్టడానికి. లెనినిజం గురించి కూడా లోతుగా అధ్యయనం చేయాలి. మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకోవాలి. ❃

# ఏది అసలైన దేశభక్తి?
# భగత్ సింగ్ - సావర్కర్ మధ్య వ్యత్యాసం

(భగత్‌సింగ్, వి.డి.సావర్కర్ ఇద్దరూ స్వాతంత్ర్య సమరయోధులు. కాని ఇద్దరి నడుమ ఎంత తేడా ఉంది! ఒకరు బ్రిటిష్ పాలకులముందు తలవంచకుండా ధైర్యంగా తలెత్తి నిలిచారు. ఉరిత్రాడును ముద్దాడారు! షహీద్ - అంటే అమరవీరుడు- అన్న బిరుదును తన పేరులోనే భాగంగా మార్చుకున్నారు. మరొకరు జైలు జీవితాన్ని కూడా తట్టుకునే చేవ లేక, బ్రిటిష్ ముష్కరులముందు మోకరిల్లారు. తనకు క్షమాభిక్ష పెట్టమని పదే పదే వేడుకున్నారు. చివరికి "నన్ను విడుదల చేస్తే బ్రిటిష్ పాలకులకు విధేయుడిగా ఉంటాను. స్వాతంత్ర్య పోరాటం దరిదాపులకు పోను" అని మొర పెట్టుకున్నాక విడుదల అయ్యారు. సుమారు వంద ఏళ్ళ క్రితం చరిత్ర ఇది. ఐనా ఇప్పుడు ఎందుకు చర్చిస్తున్నాం? ప్రస్తుతం అధికారంలో ఉన్న కార్పొరేట్-హిందూత్వ కూటమి మోడీ నాయకత్వం ఆనాడు సామ్రాజ్యవాదులకు లొంగిపోయిన సావర్కర్‌ను "వీర సావర్కర్ " అని, గొప్ప దేశభక్తుడు అని కీర్తిస్తోంది. గాంధీజీ హత్య వెనుక జరిగిన కుట్రకు సూత్రధారి అయిన సావర్కర్ ప్రతిపాదించిన హిందూత్వ సిద్ధాంతాన్ని తలకెత్తుకుంది. ఆరెస్సెస్-బిజెపి కూటమి. స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తొత్తుగా పని చేస్తూ దేశ సంపదను వారికి దోచిపెడుతోంది. మరొకపక్క సామాన్య ప్రజానీకం మీద మోయలేని భారాలను మోపుతూ వారి కనీస హక్కుల్ని సైతం కాలరాస్తోంది. ఈ దుర్మార్గం గురించి ప్రజలు ఆలోచించడానికి వారికి వ్యవధి లేకుండా చేయడానికి తన మత విద్వేష రాజకీయాలను "హిందూత్వ సాంస్కృతిక జాతీయ వాదం" పేరుతో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారంలో సావర్కర్‌ను ఒక హీరోగా చిత్రిస్తోంది. చీకటి అంటే ఏమిటో తెలియాలంటే వెలుగును ముందు చూడాలి. అసత్యం ఏదో గుర్తించాలంటే ముందు సత్యం ఏమిటో తెలుసుకోవాలి. అదేవిధంగా సావర్కర్ అంటే ఏమిటో బోధపడాలంటే ముందు భగత్ సింగ్ అంటే ఏమిటో తెలియాలి. వారిరువురి గురించి చాలా పుస్తకాలు ఇప్పటికే వచ్చాయి. కానీ, వాటన్నింటికన్నా వారేమిటో వారు స్వయంగా రాసిన పిటిషన్‌లే స్పష్టంగా చెప్తాయి. అందుకే షహీద్ భగత్ సింగ్, సావర్కర్ ఇద్దరూ స్వదస్తూరీతో రాసిన పిటిషన్‌ల అనువాదాలను దిగువన ఇస్తున్నాం.....సంపాదకుడు)


భగత్‌సింగ్


వి.డి.సావర్కర్

భగత్ సింగ్ లాహోర్ జైలు నుండి 1931లో పంజాబ్ గవర్నర్‌కు రాసిన పిటిషన్ :

"పంజాబ్ గవర్నర్ గారికి,

మీ దృష్టికి గౌరవపూర్వకంగా దిగువ విషయాలను తీసుకురావాలని భావిస్తున్నాను. మాకు ఉరి శిక్ష విధిస్తూ 7-10-1930 న బ్రిటిష్ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. లాహోర్ కుట్ర కేసుపై ప్రత్యేక ఆర్డినెన్సును గౌరవ వైస్రాయిగారు, బ్రిటిష్ ప్రభుత్వం తరఫున భారతదేశంలో ప్రతినిధిగా జారీ చేశారు. ఆ ఆర్డినెన్సు ప్రకారం ఏర్పాటు చేసిన లాహోర్ కుట్ర కేసు ట్రిబ్యునల్ ఈ తీర్పును వెలువరించింది. మేము ఇంగ్లాండ్ ప్రభువు హిస్ మెజెస్టీ కింగ్ జార్జ్ పై యుద్ధం చేపట్టామన్నది ఈ కేసులో మా పై మోపిన ప్రధానమైన ఆరోపణ.

మా విషయంలో కోర్టు నిర్ధారణకు వచ్చేముందే రెండు అంశాలను ఊహించింది.

మొదటిది: బ్రిటిష్ ప్రభుత్వానికి, భారతదేశానికి మధ్య ఒక యుద్ధ పరిస్థితి నెలకొన్నది.

ఇక రెండవది: మేము ఆ యుద్ధంలో పాల్గొన్నాం గనుక మేము యుద్ధ ఖైదీలం.

ఇందులో రెండో విషయం మాకు కాస్త పొగడ్తగా అనిపిస్తోంది. కాని అది ఎంత గర్వకారకంగా ఉందంటే మేం దానిని నిరాకరించాలని భావించడం లేదు.

ఇక మొదటి విషయం గురించి మేం కాస్త వివరాల్లోకి పోవలసివస్తోంది. అందులో పేర్కొనట్టుగా యుద్ధ పరిస్థితి ఏదీ లేదు. ఐనప్పటికీ ఆ ఊహాజనిత నిర్ధారణను వాస్తవమేనని కాస్సేపు అంగీకరిస్తున్నాం. కాని ఆ పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకోవాలంటే దాని గురించి మరికాస్త వివరించాలి.

ఇప్పుడు యుద్ధ పరిస్థితి ఉందని మేం ప్రకటిస్తున్నాం. అంతే కాదు, భారతదేశంలోని కష్టజీవుల్ని, ఇక్కడి సహజ వనరుల్ని కొద్దిమంది పరాన్నభుక్కులు కొల్లగొడుతున్నంతకాలమూ యుద్ధ పరిస్థితి కొనసాగుతూనేవుంటుందని కూడా తెలియజేస్తున్నాం.

అలా కొల్లగొడుతున్నవారు బ్రిటిష్ వారైనా కావచ్చు. బ్రిటిష్‌వారు భారతదేశానికి చెందినవారి కూటమి కావచ్చు. లేదా మొత్తంగా భారతదేశస్తులే కావచ్చు. వంచనాశిల్పంతో వారు సాగిస్తున్న దోపిడీకి తోడ్పడుతున్నది బ్రిటిష్-భారతీయ అధికారుల కూటమి కావచ్చు. లేదా

> **భగత్ సింగ్: "ఈ యుద్ధం రక్తసిక్తంగా కొనసాగాలా లేక సాపేక్షం గా శాంతియుతంగా కొనసాగాలా అన్నది మాత్రం మీమీదే ఆధారపడి వుంటుంది. ఏది కావాలో మీరే ఎంచుకోండి. కాని యుద్ధం మాత్రం తీవ్రంగా కొనసాగు తూనేవుంటుంది. అల్పమైన, అర్థం లేని సిద్ధాంతాలను ఈ యుద్ధం అస్సలు పట్టించుకోదు."**

అచ్చంగా భారతీయ అధికార బృందమే కావచ్చు. ఈ తేడాలకు ఏ ప్రాధాన్యతా లేదు.

చిన్నపాటి రాయితీలతో, రాజీలతో భారతీయ సమాజంలోని ఉన్నతశ్రేణికి చెందిన కొందరిని మీ ప్రభుత్వం మీకు అనుకూలంగా మలుచుకోవడంలో జయప్రదం అయివుండొచ్చు. తద్వారా పోరాటంలో ఉన్న ప్రధాన శక్తులలో తాత్కాలికంగా నిరుత్సాహాన్ని కలిగించగలిగివుండొచ్చు.

యుద్ధం నడిమధ్యలో భారతీయ ఉద్యమానికి అగ్రగామిగా ఉన్న విప్లవకర పార్టీ మరోసారి ఒంటరిపాటుకు గురైవుండొచ్చు. ఐనా మాకు లెక్క లేదు.

మాపట్ల సానుభూతిని, భావ స్పందనను వ్యక్తం చేసిన నాయకులకు మేం వ్యక్తిగతంగా చాలా రుణపడివున్నాం. ఐతే, ఈ యుద్ధంలో తమ ఇళ్ళను, స్నేహితులను, సర్వాన్నీ కోల్పోయిన వీర వనితలను గురించి ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో మాటమాత్రమైనా ప్రస్తావించకపోవడం, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనేది మా దృష్టిలో క్షంతవ్యం కాదు. తమ ఊహాజనితమైన అహింసాయుత మార్గానికి ఈ వీరవనితలను శత్రువులుగా ఆ నాయకులు పరిగణించారు. ఆ అహింసా మార్గానికి ఎప్పుడో కాలం చెల్లింది. ఆ వీర వనితలు ఎట్టి సంకోచాలూ లేకుండా తమ తమ భర్తలను, సోదరులను, తమకు అత్యంత సన్నిహితులైనవారిని బలిదానం చేశారు! తమనూ బలిదానం చేసుకున్నారు! అట్టివారినందరినీ మీ ప్రభుత్వం చట్ట వ్యతిరేకులుగా ప్రకటించింది. మీ ప్రభుత్వ ఏజంట్లు మచ్చలేని వారి వ్యక్తిత్వాలపై నిరాధారమైన తప్పుడు రాతలతో బురద జల్లే నీచమైన స్థాయికి దిగజారిపోయారు. అయినా మేం ఖాతరు చేయం.

ఈ యుద్ధం మాత్రం కొనసాగుతుంది. ఈ యుద్ధం ఒక్కో సందర్భంలో ఒక్కో రూపం తీసుకోవచ్చు. ఒకసారి బహిరంగ యుద్ధంగా జరగవచ్చు. మరోసారి ప్రచ్ఛన్నంగా జరగవచ్చు. ఒకసారి కేవలం ఆందోళనారూపాలకే పరిమితం కావచ్చు. మరోసారి జీవన్మరణ పోరాటంగా పరిణమించవచ్చు.

ఈ యుద్ధం రక్తసిక్తంగా కొనసాగాలా లేక సాపేక్షంగా శాంతియుతంగా కొనసాగాలా అన్నది మాత్రం మీమీదే ఆధారపడి వుంటుంది. ఏది కావాలో మీరే ఎంచుకోండి. కాని యుద్ధం మాత్రం తీవ్రంగా కొనసాగు తూనేవుంటుంది. అల్పమైన, అర్థం లేని సిద్ధాంతాలను ఈ యుద్ధం అస్సలు పట్టించుకోదు.

ఇక్కడ ఒక సోషలిస్టు రిపబ్లిక్ ఏర్పడి ప్రస్తుత సామాజిక వ్యవస్థ స్థానే సామాజిక ప్రగతిని సాధించే ఒక కొత్త సామాజిక వ్యవస్థ వచ్చేవరకూ, అన్ని తరహాల దోపిడీ అంతమయ్యేవరకూ, నిజమైన, శాశ్వతమైన శాంతి నెలకొనేవరకూ ఈ యుద్ధం కొనసాగుతుంది. మరింత శక్తితో, రెట్టించిన పొగరుతో, తొణకని, బెణకని ఎట్టుదలతో కొనసాగుతుంది.

అతి త్వరలోనే అంతిమ యుద్ధం జరగనుంది. తుది ఒప్పందం జరుగుతుంది.

పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దోపిడీకి రోజులు దగ్గర పడ్డాయి. ఈ యుద్ధం మాతోనే మొదలూ కాలేదు. మాతోనే అంతమూ కాదు. ప్రస్తుత వాతావరణంలో నెలకొన్న చారిత్రిక పరిణామాల పర్యవసానమే ఇది.

మా ఈ చిన్నపాటి త్యాగాలు ఒక పెద్ద గొలుసులో ఒక చిన్న లింకు మాత్రమే. ఆ గొలుసును అత్యంత నైపుణ్యంగా, గొప్ప సౌందర్యంతో రూపొందడంలో అసామాన్యమైన జతిన్‌దాస్ త్యాగం ఉంది. అత్యంత విషాదకరం, ఐనా అత్యంత ఔన్నత్యం తో కూడిన భగవతీ చరణ్ త్యాగం ఉంది. మా యుద్ధవీరుడు చంద్రశేఖర్ ఆజాద్ వీర మరణమూ ఉంది.

ఇక మా గతి ఏమిటన్నదానికి వస్తే, మీరెలాగూ మమ్మల్ని చంపదలచుకున్నారు గనుక ఆ పని ఎలాగూ చేస్తారు.

మీ చేతుల్లో అధికారం ఉంది. ఈ ప్రపంచంలో ఏ పని చేసినా, దానిని సమర్థించుకోగలిగిన అత్యంత శక్తివంతమైనది అధికారమే.

"బలవంతుడు ఏం చేసినా చెల్లుతుంది" అన్న నానుడి మీ నీతి అని మాకు తెలుసు. మాపై జరిగిన విచారణే అందుకు దృష్టాంతం.

ఇక్కడ ఒక్క విషయం చెప్పదలచుకున్నాం. మీ లెక్క ప్రకారమే చూసినా మేం మీమీద యుద్ధం చేశాం గనుక మేం యుద్ధ ఖైదీలం. మమ్మల్ని ఆ విధంగానే పరిగణించి మాపట్ల ఆవిధంగానే నడుచుకోవాలని కోరుతున్నాం. అంటే మమ్మల్ని ఉరి తీసే బదులు తుపాకులతో కాల్చి చంపండి.

అప్పుడే కనీసం మీరైనా మీకోర్టు చెప్పిన దానిని విశ్వసిస్తున్నదీ లేనిదీ నిర్ధారణ ఔతుంది.

మీ సైనిక విభాగం నుండి ఒక పటాలాన్ని పంపి మమ్మల్ని కాల్చి చంపమని మీరు ఆదేశించాలని కోరుతున్నాం.

ఇట్లు,
భగత్ సింగ్"

భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు లను లాహోర్ జైలులో 1931, మార్చి 23న ఉరి తీశారు.

ఇక హిందూత్వ–ఆరెస్సెస్ వారి "వీరుడు" సావర్కర్ రాసిన క్షమాభిక్ష పిటిషన్ చూద్దాం. వరుసగా రాసుకున్న పిటిషన్‌లలో ఇది చివరిది.

"సెల్యులర్ జైలు, అండమాన్స్, 1913
వి.డి.సావర్కర్
భారత ప్రభుత్వ హోమ్ శాఖ ప్రతినిధికి రాసుకున్న లేఖ

తమరి దయాపూర్వకమైన పరిశీలన నిమిత్తం ఈ దిగువ అంశాలు మనవి చేసుకుంటున్నాను.

(1) 1911 జూన్ లో నన్ను మా పార్టీకి చెందిన తక్కిన ఖైదీలతోబాటు చీఫ్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చారు. అక్కడ నన్ను "డి" తరగతి ఖైదీగా, అంటే ప్రమాదకర తరగతికి చెందినవాడిగా పరిగణించారు. తక్కిన ఖైదీలను ఎవరినీ "డి" తరగతికి చెందినవారిగా పరిగణించలేదు. ఆ తర్వాత నేను 6 నెలల పాటు ఒంటరిగా ఒక సెల్‌లో నిర్బంధం అనుభవించాను. తక్కిన ఖైదీలకు ఆ పరిస్థితి లేదు. ఈ కాలంలో నాచేత పీచును దంచే పని చేయించారు. నా చేతులనుండి రక్తం కారుతున్నా దానిని కొనసాగించారు.

ఆ తర్వాత నాచేత గానుగ ఆడించే పని చేయించారు. అది ఈ జైలులోని తక్కిన పనులన్నింటికన్నా బహు కష్టమైనది. ఈ ఆరు నెలల కాలమంతా నా ప్రవర్తన అతి శ్లాఘనీయంగా ఉండింది. ఐనా నన్ను విడుదల చేయలేదు. కాని నాతో వచ్చిన తక్కిన ఖైదీలను విడుదల చేశారు. అప్పటినుంచీ కూడా నేను అత్యంత సత్ప్రవర్తనతో మెలగడానికే ప్రయత్నిస్తూ వచ్చాను.

(2) నాకు ప్రమోషన్ ఇప్పించాలని నేను పిటిషన్ చేసుకున్నాను. కాని నేను ప్రత్యేక తరహాకు చెందిన ఖైదీని గనుక ప్రమోషన్ ఇవ్వడం కుదరదని చెప్పారు. కాని, మేము ఎప్పుడైనా మరింత మెరుగైన ఆహారం కోరినా, ప్రత్యేక సౌకర్యాలు కోరినా, అప్పుడు మాత్రం "మీరు సాధారణ ఖైదీలు, మీకు ప్రత్యేక సదుపాయాలు కుదరవు" అని చెప్పేవారు. కనుక అయ్యా! గౌరవనీయులైన తమరు ఇక్కడ మేము ప్రత్యేక ఖైదీలుగా ఉన్నామంటే దానర్థం ప్రత్యేక అదనపు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రహించాలి.

(3) నాతోబాటు కేసులో ఉన్న అత్యధికులను విడుదల చేసిన తర్వాత నన్ను కూడా విడుదల చేయమని కోరాను. నాతోబాటు ఖైదు చేయబడినవారు ఒక్కొక్కరినీ 10, 12 సార్లు బెత్తం దెబ్బలతో శిక్షించారు. కాని నాకు మాత్రం (బుద్ధిగా నడుచుకున్న కారణంగా) రెండు, మూడు సార్లు మాత్రమే ఆ శిక్ష పడింది. ఐనా నన్ను మాత్రం ఒంటరిగా సెల్ లోనే నిర్బంధించారు. నన్ను కూడా వేరే గదుల్లోకి మార్చమని ఆదేశాలు వచ్చినా, ఆరోజు మాలో వేరే కొందరు ఖైదీలు తిరగబడ్డారన్న నెపంతో నన్ను మాత్రం మళ్ళీ ఒంటరిగా సెల్ లోనే కొనసాగించారు.

> **"సావర్కర్: "కనుక బహువిధాలుగా తమ దయా రూపాన్ని ప్రదర్శిస్తున్న ప్రభుత్వం నాపై దయ చూపి నన్ను విడుదల చేస్తే నేను నా వంతుగా రాజ్యాంగబద్ధంగా పురోగతికి కృషి చేస్తాను. అటువంటి పురోగతి సాధించాలంటే అది బ్రిటిష్ పాలనవల్లే సాధ్యం కనుక నేను బ్రిటిష్ ప్రభుత్వానికి అత్యంత విధేయుడిగా నడుచుకుంటాను." "**

(4) నన్ను గనుక భారతదేశపు గడ్డ మీద ఉన్న జైళ్ళలో ఖైదు చేసివుంటే ఈ పాటికి నా సత్ప్రవర్తన కారణంగా నా శిక్షాకాలం తగ్గివుండేది. నా ఇంటికి నేను పలుమార్లు ఉత్తరాలు రాసుకునే అవకాశాలు ఉండేవి. వారు నన్ను సెల్లో సందర్శించడానికి అవకాశాలు ఉండేవి. నేను ఇక్కడికి బదిలీపై పంపబడిన ఖైదీని. నన్ను ఈపాటికే విడుదల చేసివుండాలి. నా తిరుగు ప్రయాణానికి టిక్కెట్టు ఖర్చులు కూడా లభించివుండేవి. కానీ నాకు భారతీయ జైళ్ళలో ఉండే సదుపాయాలూ లభించలేదు. ఇక్కడ జైలుకు బదిలీ పై వచ్చిన ఖైదీలకు లభించే సదుపాయాలూ లభించలేదు. రెండు విధాలా నాకు ప్రతికూలతే ఎదురైంది.

(5) కనుక గౌరవనీయులైన తమరు నాకు రెండు విధాలా జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని, నన్ను భారతీయ జైళ్ళకైనా పంపివేయాలని, లేదా బదిలీపై వచ్చిన ఖైదీగా పరిగణించి తగు సదుపాయాలు కల్పించాలని వేడుకుంటున్నాను. నిజానికి ఏ స్వతంత్ర దేశంలోనైనా రాజకీయ ఖైదీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తారు. నేను ఇప్పుడు అటువంటి ప్రత్యేకతలను వేటినీ కోరడం లేదు. కాని అత్యంత నేరపూరిత స్వభావం కలిగిన కరుడుగట్టిన ఖైదీలకు లభించే సదుపాయాలు సైతం ఇక్కడ నాకు లభించడం లేదని మాత్రమే మనవి చేస్తున్నాను. ఇలా నన్నిక్కడ శాశ్వతంగా జైలులోనే నిర్బంధానికి గురిచేస్తారేమోనన్న ఆలోచనతో నేను అన్ని ఆశలనూ కోల్పోయాను. బతుకు మీద ఆశ కూడా పోయింది. ఒక నిర్దిష్ట కాలం పాటు


## 'మార్క్సిస్టు'కు మీ సందేహాలు రాయండి!

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రికలో సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రతినెలా పాఠకుల సందేహాలకు సమాధానాలిస్తున్న సంగతి మీకు తెలుసు. ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై మీ సందేహాలను నివృత్తి చేసుకు నేందుకు ప్రశ్నలను పంపండి! ప్రతినెలా 20వ తేదీలోపు మీ ప్రశ్నలు మాకు చేరితే తదుపరి సంచికలో రాఘవులు సమాధానాలు లభిస్తాయి. మీ ప్రశ్నలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్, మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక), ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, అరవింద స్కూల్ వద్ద, తాడేపల్లి , పిన్ : 522501, గుంటూరు జిల్లా.**

**సెల్: 9490099333** email: venkataraosankarapu@gmail.com

> **"సావర్కర్: "అంతే కాక, నేను ఒకసారి రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవడం మొదలైతే దేశంలో తప్పుదారిలో ఉన్న వేలాదిమంది యువజనుల్ని, విదేశాలలో ఉన్నవారిని సైతం సరైన తోవలో పెట్టగలుగుతాను. ఎందుకంటే వారంతా నన్నే మార్గదర్శిగా పరిగణిస్తున్నారు. నా పరివర్తన అంత:కరణశుద్ధిగా జరిగినట్టిది కనుక ప్రభుత్వం భవిష్యత్తులో నేనేవిధంగా నడుచుకోవాలని ఆదేశించినా దానిని నెరవేర్చగలను."**

శిక్ష పడిన ఖైదీల సంగతి వేరు. కాని అయ్యా! నాముందు ఇంకా 50 సంవత్సరాల జీవితం ఉంది. ఇటువంటి నిర్బంధంలో ఆ కాలం యావత్తూ గడిపే శక్తిని నేను ఎలా కూడగట్టుకోగలను ? అందునా తక్కిన ఖైదీలకు అందే సౌకర్యాలను సైతం నాకు నిరాకరిస్తున్నప్పుడు నా పరిస్థితి ఏమిటి? నన్ను భారతీయ జైలుకైనా పంపేయండి. అక్కడ నా శిక్షా కాలంలో మినహాయింపులు పొందగలుగుతాను. అక్కడైతే నామిత్రులు, బంధువులు అప్పుడప్పుడూ వచ్చి నన్ను చూసిపోయే వీలుంటుంది. అంతే గాక 14 సంవత్సరాలలోపు విడుదల అయ్యే నైతిక హక్కు ఉంటుంది. ఒకవేళ నన్ను భారతదేశానికి పంపడం కుదరకపోతే నన్ను ఇక్కడ ఒంటరి సెల్ నిర్బంధం నుంచి విడుదల చేసి బైటకు పంపండి. తక్కిన ఖైదీలకు మల్లే నా విషయంలో కూడా ఐదేళ్ళ తర్వాత నన్ను చూడడానికి నా కుటుంబ సభ్యులను అనుమతించండి. నాకు టిక్కెట్ ఏర్పాటు చేసి సెలవు మంజూరు చేయండి. దీనికి తమరు గనుక అంగీకరిస్తే ఆ పైన నాకు మరొక్కటే సమస్య మిగిలి వుంటుంది.

నేను చేసిన తప్పులకే నన్ను బాధ్యుడ్ని చేయండి తప్ప తక్కిన వారి తప్పులకు నన్ను బాధ్యుడిగా చేయకండి. ఒకవైపు సుమారు 20 మంది ఖైదీలు యువకులుగా, అశాంతితో బతుకు తున్నవారు ఉన్నారు. మరోవైపు ఇక్కడ వారికి ఏ హక్కులూ లేకుండా, కనీస సదుపాయాలు కూడా లేకుండా తమ బాధలను చెప్పుకునే వీలు కూడా లేకుండా ఉంచుతున్నారు. అటువం టప్పుడు వారిలో ఎవరైనా అదుపు తప్పవచ్చు. కాని వారితో కలిసి నేను లేను. నన్ను విడిగా ఉంచారు. కనుక వారి తప్పులకు నన్ను బాధ్యుడిని చేయవద్దు.

చివరిగా, 1911లో నేను క్షమాభిక్ష కోరుతూ పెట్టుకున్న పిటిషన్‌ను పరిశీలించమని, క్షమాభిక్ష ప్రసాదించి నన్ను విడుదల చేయవలసిందిగా భారత ప్రభుత్వానికి ఆదేశాలు పంపమని కోరుతున్నాను.

ఇప్పుడు భారతదేశంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం అనుసరిస్తున్న సంప్రదింపుల విధానం, ఇవన్నీ సమస్యను రాజ్యాంగబద్ధంగా పరిష్కరించుకునే అవకాశాలను కల్పిస్తున్నాయి.

1906-1907 కాలంలో ఉన్న పరిస్థితులు వేరు. ఆవేశంతో, వేరే దారి కనిపించని స్థితిలో మేము శాంతియుత, అభ్యుదయ మార్గాన్ని వదిలిపెట్టి ఒక ముళ్ళ దారిని ఎంచుకున్నాం. కాని భారతదేశం యొక్క మేలు కోనేవాడెవడూ అటువంటి దారి ఎంచుకోడు.

కనుక బహువిధాలుగా తమ దయా రూపాన్ని ప్రదర్శిస్తున్న ప్రభుత్వం నాపై దయ చూపి నన్ను విడుదల చేస్తే నేను నా వంతుగా రాజ్యాంగబద్ధంగా పురోగతికి కృషి చేస్తాను. అటువంటి పురోగతి సాధించాలంటే అది బ్రిటిష్ పాలనవల్లే సాధ్యం కనుక నేను బ్రిటిష్ ప్రభుత్వానికి అత్యంత విధేయుడిగా నడుచుకుంటాను.

మా వంటివారు ఇలా జైళ్ళలో ఉన్నంతకాలం, భారతదేశంలో ఉన్న బ్రిటిష్ చక్రవర్తి సేవకులుగా ఉన్న వేలాదిమంది భారతీయ కుటుంబాలలో నిజమైన ఆనందం కాని సుఖ సంతోషాలు కాని ఉండజాలవు. ఎందుకంటే వారంతా మా బంధువులు. నీళ్ళకన్నా రక్తం ఎక్కువ చిక్కగా ఉంటుంది. కనుక మమ్మల్ని విడుదల చేస్తే ఆ వేలాదిమందీ తమ ప్రభుత్వం పట్ల ఎంతో కృతజ్ఞత చూపుతారు. తప్పు చేసినవారిపై పగ తీర్చుకునే బదులు, సరిదిద్ది క్షమించే దయా హృదయం కల తమరి పట్ల వారు నిత్యమూ విధేయతతో నడుచుకుంటారు.

అంతే కాక, నేను ఒకసారి రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవడం మొదలైతే దేశంలో తప్పుదారిలో ఉన్న వేలాదిమంది యువజనుల్ని, విదేశాలలో ఉన్నవారిని సైతం సరైన తోవలో పెట్టగలుగుతాను. ఎందుకంటే వారంతా నన్నే మార్గదర్శిగా పరిగణిస్తున్నారు. నా పరివర్తన అంత:కరణశుద్ధిగా జరిగినట్టిది కనుక ప్రభుత్వం భవిష్యత్తులో నేనేవిధంగా నడుచుకోవాలని ఆదేశించినా దానిని నెరవేర్చగలను. ఇలా జైలులోనే ఉండిపోతే నేను అందులో చిన్నపాటి భాగాన్ని కూడా చెయ్యలేను.

అత్యంత శక్తివంతులైన తమరు దయతో వ్యవహరించడం అసాధ్యం కాదు. దారి తప్పిన బిడ్డ తిరిగి సరైన దోవలోకి రాదలిచినప్పుడు ప్రభుత్వాన్ని తప్ప వేరెవరిని వేడుకోగలడు ?

తమరు నా వేడికోలులోని అంశాల న్నింటినీ దయతో పరిశీలిస్తారని ఆశిస్తూ,

వి.డి.సావర్కర్"

తమ అపూర్వమైన దేశభక్తితో, అపూర్వ మైన ప్రాణ త్యాగాలతో సమున్నతంగా నేటికీ దేశ ప్రజల గుండెల్లో నిలిచిన భగత్ సింగ్ తదితర అమరవీరులకి,

తను చేపట్టిన మార్గాన్ని, తన ఆశయాన్ని, చివరికి తన తోటి ఉద్యమకారులను సైతం విడనాడి, అత్యంత హేయంగా ఈ దేశానికి శత్రువులైన బ్రిటిష్ పాలకుల ముందు మోకరిల్లి క్షమాభిక్ష కోరిన సావర్కం కి ఎక్కడైనా పోలిక ఉందా?

భగత్‌సింగ్ ఆశయాలను సాధించే మార్గంలో కొనసాగుతున్న కమ్యూనిస్టుల దేశభక్తికీ,

సామ్రాజ్యవాదుల నమ్మిన బంటుగా మారిన సావర్కర్‌ను వీరుడిగా ఆరాధించే హిందుత్వ-కార్పొరేట్ మూకలు ప్రకటించే కుహనా దేశభక్తికి ఉన్న తేడా గ్రహించండి. ❋

# సాహిత్య, కళా విమర్శను అభివృద్ధి చేయాలి



మావో జెడాంగ్

**సాహిత్యం, కళలు గురించి యేనాన్ ఫోరమ్‌లో మావో జె డాంగ్ చేసిన ప్రసంగాల చివరి భాగం దిగువ ఇస్తున్నాం. మొదటి భాగం గత డిసెంబర్ సంచికలో రెండవభాగం గత సంచికలో ప్రచురితమైంది. 1942 మే నెలలో ఇరవై ఒక్క రోజుల పాటు జరిగిన యేనాన్ ఫోరమ్ సమావేశాల్లో మావో ప్రారంభ, ముగింపు ఉపన్యాసాలు చేశారు.**

4

సాహిత్యం, కళా రంగంలో జరిగే ముఖ్య పోరాటాలలో సాహిత్య కళా విమర్శ ఒకటి. దాన్ని అభివృద్ధి చెయ్యాలి. మనం ఇంతవరకు ఈ విషయంలో చేసిన కృషి చాలదని మన కామ్రేడ్‌లు చెప్పిన మాట నిజం. సాహిత్య, కళా విమర్శ క్లిష్టమైనది. అందుకు ప్రత్యేకమైన అధ్యయనం విశేషంగా అవసరం. ఇక్కడ నేను విమర్శనా లక్షణాలకు సంబంధించిన ప్రాథమిక సమస్య మీదనే కేంద్రీకరిస్తాను. కొందరు కామ్రేడ్‌లు లేవనెత్తిన కొన్ని విశిష్ట సమస్యల మీదా, కొన్ని తప్పుడు అభిప్రాయాల మీదా టూకీగా వ్యాఖ్యానిస్తాను.

సాహిత్య కళా విమర్శకు రెండు లక్షణాలున్నాయి రాజకీయమూ, కళా సంబంధమూ, రాజకీయ లక్షణం దృష్ట్యా, ఐక్యత సాధించడానికీ, జపానును నిరోధించడానికి తోడ్పడేది. ప్రజలలో ఏకదీక్ష కలిగించేదీ, పీడనను ప్రతిఘటించి, అభ్యుదయం కలిగించేదీ అంతా మంచిదే. రెండో పక్క ఐక్యతకూ, జపానును ప్రతిఘటించడానికి ప్రతికూలంగా ఉండేదీ, ప్రజలలో కలతలు, చీలికలూ తెచ్చిపెట్టేదీ, అభ్యుదయ వ్యతిరేకంగా ఉండి, ప్రజలను వెనక్కు లాగేదీ అంతా చెడ్డది. మంచికీ, చెడుకూ తేడా చూడటం ఎలా? ఉద్దేశాలను (మనసులోని అభిప్రాయాలను) బట్టి నిర్ణయించడమూ, లేక ఫలితాలను (సామాజిక ఆచరణ) బట్టి నిర్ణయించడమా? ఆదర్శవాదులు ఉద్దేశాలకు ప్రాముఖ్యం ఇచ్చి, ఫలితాలను నిర్లక్ష్యం చేస్తారు. యాంత్రిక భౌతికవాదులు ఫలితాలకు ప్రాముఖ్యం ఇచ్చి, ఉద్దేశాలను తృణీకరిస్తారు. గతి తార్కిక భౌతికవాదులమైన మనం, ఈ ఉభయులకూ వ్యతిరేకంగా ఉద్దేశాలకూ, ఫలితాలకూ మధ్య ఐక్యత ఉండాలంటాం. ప్రజలకు సేవ చెయ్యాలన్న ఆశయానికీ, వారి ఆచరణ ఫలితాన్ని సాధించడానికీ అవినాభావ సంబంధం ఉన్నది. రెంటికీ ఐక్యత ఉండాలి. వ్యక్తులకూ, చిన్న ముఠాలకూ సేవ చేయాలన్న ఆశయం నిరుపయోగం. అలాగే ప్రజలకు సేవ చేయాలన్న ఆశయం ఉండి, వారిని మెప్పించడమూ, వారికి లాభం చేకూర్చడమూ అన్న ఫలితం సాధించలేకపోతే, అదీ నిరుపయోగమే. ఒక రచయితకు గాని, కళాకారుడికి గాని మనసులో ఉండే ఉద్దేశాన్ని పరిశీలించేటప్పుడు మనం, అతను పైకి చెప్పేదాన్ని గాక అతని చర్య (ప్రధానంగా రచన)కు సమాజంలోని ప్రజలపై ఎలాంటి ప్రభావం ఉన్నదీ పరిగణిస్తాం. మనసులో ఉండే అభిప్రాయాలకూ, ఆశయాలకూ కొలబద్ద సామాజిక ఆచరణా, దాని ఫలితమూనూ. సాహిత్య, కళారంగంలో మనం సెక్టేరియనిజం కోసం, జపాను నిరోధం కొరకు ఐక్యత అన్న సూత్రం మీద నిలిచి, మనం అనేక రాజకీయ వైఖరులతో కూడిన రచనలను, కళాఖండాలనూ ఆమోదించాలి. కాని, అదే సమయంలో మనం విమర్శించడం అనే నియమాన్ని దృఢంగా పాటించి, జాతికీ, శాస్త్రానికీ, ప్రజా బాహుళ్యానికీ, కమ్యూనిస్టు పార్టీకీ వ్యతిరేకమైన అభిప్రాయాలు ప్రకటించే రచనలను, కళలనూ తీవ్రంగా విమర్శించి, ఖండించాలి. ఎందుకంటే రచనలు గానూ, కళలు గానూ చెలామణీ అయ్యే ఇవి, జపాను ప్రతిఘటన ఐక్యతను భగ్నం చేసే ఆశయంతో కూడినవై, అలాంటి ఫలితాన్నే ఇస్తాయి. కళాదృష్టిలో హెచ్చు కళా సంపద గలిగిన రచనలు మంచివి, లేదా ఎక్కువ మేలైనవి. తక్కువ కళా సంపద గలవి చెడ్డవి, లేదా అంత మేలైనవి కావు. ఈ విషయంలో కూడా సహజంగా సామాజిక ఫలితాలను పరిగణించాలి. తన రచన బాగా ఉన్నదనుకోని రచయిత గాని, కళాకారుడు గాని ఉండరనే చెప్పాలి. అన్ని రకాల కళాఖండాలు స్వేచ్ఛగా పోటీ చేసేందుకు మన విమర్శ అవకాశం ఇయ్యాలి. అయితే, అలంకార శాస్త్ర ప్రమాణం దృష్ట్యా ఈ కళాఖండాలను సరైన విమర్శకు గురిచేయడం ఎంతైనా అవసరం. అలా చేయడం వల్ల తక్కువ కళా ప్రమాణం గల కళ క్రమంగా ఉన్నత ప్రమాణాలు అందుకోవడానికీ, విస్తృత ప్రజానీకం సాగించే పోరాటపు అవసరాలు తీర్చలేని కళ, తీర్చే కళగా రూపొందడానికీ అవకాశం ఉంటుంది.

రాజకీయ లక్షణం ఉన్నది, కళా లక్షణం ఉన్నది. ఈ రెంటికీ ఉండే సంబంధం ఏమిటి? రాజకీయాలకూ, కళకూ సామ్యం లేదు. సాధారణ ప్రపంచ దృష్టికి కళా సృష్టి విధానాలతోనూ, విమర్శతోనూ సామ్యం లేదు. అరూపమూ (abstract), ఎంతమాత్రమూ మార్చరానిదీ అయిన రాజకీయ లక్షణమే గాక, అరూపమూ ఎంతమాత్రమూ మార్చరానిదీ అయిన కళా లక్షణం కూడా ఉంటుందని మనం ఒప్పుకోం. అన్ని వర్గ సమాజాలలోను ప్రతి వర్గానికి దాని దాని రాజకీయ కళా లక్షణాలుంటాయి. అయితే అన్ని సమాజాలలోని అన్ని వర్గాలూ తప్పనిసరిగా తమ రాజకీయ లక్షణాలకు ఎక్కువ ప్రాధాన్యమూ,

"మానవ స్వభావ సిద్ధాంతం"?, మానవ స్వభావమంటూ ఒకటి ఉన్నదా? లేకేం, ఉన్నది. ఉంటే మానవ స్వభావం వాస్తవ రూపంలో ఉన్నదిగాని, భావరూపంలో మానవ స్వభావం అంటూ లేదు. వర్గ సమాజంలో వర్గ స్వభావంతో కూడిన మానవ స్వభావం మాత్రమే ఉంటుంది. వర్గాతీతమైన మానవ స్వభావం ఉండదు.

కళా లక్షణాలకు తక్కువ ప్రాధాన్యమూ ఇస్తాయి. ఎంత ఉన్నతమైనదైనప్పటికీ శ్రామిక సాహిత్యాన్నీ, కళనూ బూర్జువా వర్గం ఎల్లప్పుడూ నిరాకరిస్తుంది. శ్రామికులు కూడ గతకాలపు సాహిత్యం, కళల పట్ల అలాంటి విచక్షణే చూపి, వాటికి ప్రజల పట్ల ఎలాంటి వైఖరి ఉన్నదో, చారిత్రికంగా వాటిలో అభ్యుదయ విలువలున్నదీ లేనిదీ పరిశీలించిన మీదటనే వాటిపట్ల తన వైఖరి నిర్ణయించుకోవాలి. రాజకీయంగా బత్తిగా రియాక్షనరీగా వుండే కొన్ని రచనలలో కొంత కళా విశిష్టత ఉండ వచ్చు. అవి రాజకీయంగా ఎంత రియాక్షనరీగా ఉంటే, వారి కళా ప్రమాణాలు ఎంత ఉన్నతంగా ఉంటే అవి ప్రజలకు అంత విషప్రాయమైనవి. వాటిని నిషేధించడం మరింత అవసరం. దోపిడీ వర్గాలు తమ క్షీణదశలో సృష్టించే కళలలో ఉండే సాధారణ గుణం ఏమిటంటే, వాటిలో ఉండే రియాక్షనరీ రాజకీయ విషయానికీ, కళారూపానికీ మధ్య వైరుధ్యం, మనకు కావలసినది రాజకీయాలకూ, కళకూ ఐక్యత, విషయానికీ, విధానానికీ ఐక్యత, విప్లవ రాజకీయ విషయానికీ, సాధ్యమైనంత ఉన్నత కళారూపానికీ ఐక్యత. కళాన్వితం కాని రచనలలో శక్తి ఉండదు. అవి రాజకీయంగా ఎంత అభ్యుదయకరమైనవి కానివ్వండి. అందుచేత మనం తప్పుడు రాజకీయ దృక్పథం గల కళాఖండాలతో బాటు, రాజకీయ దృక్పథం సరిగా ఉండి కూడా కళా శక్తి లేని "పోస్టర్లు, నినాదాలు" ధోరణిని కూడా వ్యతిరేకిస్తాం. సాహిత్యం, కళల సమస్య విషయంలో మనం రెండు రంగాలలో పోరాటం సాగించాలి.

అనేకమంది కామ్రేడ్‌ల ఆలోచనలలో ఈ రెండు ధోరణులూ కనిపిస్తాయి. చాలామంది కామ్రేడ్‌లు కళాన్వితమైన శిల్పాన్ని తృణీకరిస్తారు అందుచేత ప్రమాణాల పెరుగుదల పట్ల శ్రద్ధ వహించడం అవసరం. అయితే, ప్రస్తుతం రాజ కీయ సమస్యే. పెద్దదని నాకు అనిపిస్తున్నది. కొందరు కామ్రేడ్‌లకు ప్రాథమిక రాజకీయ పరిజ్ఞానం కూడా లేక, రకరకాల అయోమయ మైన భావాలు కలిగి వున్నారు. యేనాన్ నుంచి కొన్ని ఉదాహరణలు చెబుతాను.

"మానవ స్వభావ సిద్ధాంతం"?, మానవ స్వభావమంటూ ఒకటి ఉన్నదా? లేకేం, ఉన్నది. ఉంటే మానవ స్వభావం వాస్తవ రూపంలో ఉన్నదిగాని, భావరూపంలో మానవ స్వభావం అంటూ లేదు. వర్గ సమాజంలో వర్గ స్వభావంతో కూడిన మానవ స్వభావం మాత్రమే ఉంటుంది. వర్గాతీతమైన మానవ స్వభావం ఉండదు. మనం శ్రామిక వర్గానికీ జన బాహుళ్యానికీ సంబంధించిన మానవ స్వభావాన్ని బలపరిస్తే, బూర్జువా, భూస్వామి వర్గాల వారు తమ వర్గాలకు సంబంధించిన మానవ స్వభావాన్ని బలపరుస్తారు. పైకి అనరు గాని, సృష్టిలో అదే అసలైన మానవ స్వభావమని నిరూపిస్తారు. కొందరు పెటీ బూర్జువా మేధావులు ఆకాశానికెత్తే మానవ స్వభావం జన బాహుళ్యానికి వెకిలిగానూ, విరుద్ధంగానూ ఉంటుంది. వారి దృష్టిలో మానవ స్వభావమనేది సారాంశంలో బూర్జువా వ్యక్తివాదం తప్ప మరేమీ కాదు. దాన్ని బట్టి వారి దృష్టిలో శ్రామిక మానవ స్వభావం మానవ స్వభావానికి విరుద్ధమైనది. యేనాన్‌లో కొందరు సాహిత్య, కళా సిద్ధాంతమనేదానికి ఆధారభూతమని ప్రతిపాదించే "మానవ స్వభావ సిద్ధాంతం" ఇలాగే ఉంటుందని చెబుతారు. ఇది పూర్తిగా తప్పు.

"సాహిత్యం, కళలకు మూలకందం ప్రేమ, మానవాళిపై ప్రేమ" సాహిత్యం, కళలు ప్రేమ నుంచి ఉత్పన్నం కావచ్చు. కాని అంతకన్నా మౌలికమైనది ఉన్నది. ప్రేమభావం ప్రత్యక్ష ఆదరణ ఫలితం. మనం భావాలకన్న ప్రత్యక్ష ఆచరణను మౌలికంగా భావిస్తాం. మేధావి వర్గం నుంచి వచ్చిన మన రచయితలూ, కళాకారులూ శ్రామికులను ఎందుకు ప్రేమిస్తారంటే, తమకూ, శ్రామికులకూ ఒకే భవిష్యత్తు అనే భావాన్ని సమాజం కలిగించింది గనుక, జపాన్ సామ్రాజ్యవాదం మనని బాధిస్తుంది గనుక మనం జపాన్ సామ్రాజ్యవాదాన్ని ద్వేషిస్తాం. ఏదో ఒక కారణం లేకుండా ప్రేమించటమూ, ద్వేషించటమూ అన్నది ప్రపంచంలో ఎక్కడా వుండదు. మానవ జాతిని ప్రేమించటమనే దాని మాటకు వస్తే, మానవ జాతిలో వర్గ విభజన ఆరంభమయ్యాక అలాంటి సర్వ వ్యాప్త ప్రేమ ఎన్నడూ లేదు. గతంలో పాలక వర్గాల వారందరూ దాన్ని ఆశ్రయించారు. అలాగే యతులూ, జ్ఞానులూ అనబడేవారు కూడా చేశారు. కాని దాన్ని ఆచరణలో పెట్టినవారు లేరు. ఎందుకంటే వర్గ సమాజంలో అది అసాధ్యం. ప్రపంచమంతటా వర్గ విభజన పోయిననాడు నిజమైన మానవ ప్రేమ ఉంటుంది. వర్గాల మూలంగా సమాజంలో అనేక శత్రు సముదాయాలు ఏర్పడ్డాయి. వర్గాలు పోయాక మానవ జాతి పట్ల ప్రేమ ఉంటుంది గాని ఇప్పుడు కాదు. మనం శత్రువులను ప్రేమించలేం. సామాజిక దుర్మార్గాన్ని ప్రేమించలేం. వాటిని నాశనం చేయడం మన ఆశయం. ఇది సాధారణ వివేకం. ఇది మన కామ్రేడ్‌లలో కొందరికి ఇంకా అర్థం కాలేదనుకోవాలా?

"సాహిత్యం, కళలు ఎల్లప్పుడూ మంచి చెడ్డలను సమంగా, చెరిసగంగా చిత్రిస్తున్నాయి". ఈ మాటలో అనేక అయోమయ భావాలున్నాయి. సాహిత్యం, కళలు ఎల్లప్పుడూ ఇలా చేశాయన్నది నిజం కాదు. అనేకమంది పెటీ బూర్జువా రచయితలు ఏనాడూ మంచి చూడలేదు. వారి రచనలు చెడ్డవే బయటపెట్టి "బట్టబయలు సాహిత్యం" (exposuer) గా పేరు తెచ్చుకున్నాయి. కొన్ని రచనలు కేవలమూ నిరాశావాదాన్నీ, ప్రపంచ విముఖతనూ ఉపదేశించటంలో ప్రత్యేకత చూపాయి. దీనికి విరుద్ధంగా సోవియట్ సాహిత్యం సోషలిస్టు నిర్మాణ దశలో మంచినే ప్రధానంగా చిత్రించింది. అందులో కూడా కార్యనిర్వహణ లోని లోపాలూ, పనికిమాలిన పాత్రలూ చిత్రించబడ్డాయి. ఈ విధంగా మంచిచెడ్డల తారతమ్యం ద్వారా మొత్తం చిత్రణ "కాంతివంతంగా" కనబడేటట్టు చేయడమే. అది కూడా చెరిసగం సూత్రం మీద కాదు. బూర్జువా వర్గానికి చెందిన రచయితలూ, కళాకారులూ ప్రతీ ఘాతుక దశలో ప్రజలు మూకలయినట్టూ, తాము పరమ పావనులైనట్టూ

చిత్రించి మంచి చెడ్డలను తారుమారు చేస్తారు. మెచ్చుకోవాలా, రచ్చపెట్టాలా అన్న సమస్యను నిజమైన విప్లవ రచయితలు మాత్రమే సరిగా పరిష్కరించగలరు. ప్రజాబాహుళ్యానికి అపకారం చేసే దుష్టశక్తులన్నిటినీ బట్టబయలు చెయ్యాలి. ప్రజాబాహుళ్యంయొక్క విప్లవ పోరాటాలనన్ని టినీ శ్లాఘించాలి. విప్లవ రచయితల, కళా కారుల ప్రధాన కర్తవ్యం ఇదే.

"సాహిత్యం, కళల పని ఎల్లప్పుడూ బట్టబయలు చెయ్యడమే ఈ ఉద్ఘాటన కూడా. ముందు దానిలాగే చరిత్ర, శాస్త్రం తెలియక చేసినదే. సాహిత్యం, కళలు చెడ్డను ఆవిష్కరించ డానికి మాత్రమే ఎన్నడూ అంకితం కాలేదని మనం చూసి వున్నాం. విప్లవ రచయితలూ, కళాకారులూ రచ్చకు లాగేది ప్రజలను కాదు. వారిపై దౌర్జన్యమూ, దోపిడీ చేసి, హింసించి తమ దుష్ప్రభావాన్ని ప్రజలపై చూపే వారిని మాత్రమే. ప్రజలలో కూడా లోపాలుంటాయి. అవి ప్రజల మధ్య విమర్శ తోనూ, ఆత్మవిమర్శ తోనూ పరిష్కారం కావాలి. అలాంటి విమర్శా, ఆత్మవిమర్శా సాహిత్యం, కళలు నిర్వర్తించవలసిన ముఖ్య విధులలో ఒకటి. అయితే దీన్ని ప్రజలను రచ్చకెక్కిం చడంగా భావించరాదు. ప్రజలకు సంబంధిం చినంత వరకు ఈ సమస్య బోధనకూ, ప్రమా ణలు పెంచడానికీ సంబంధించిన సమస్య. విప్లవ విద్రోహులైన రచయితలూ, కళాకారులూ మాత్రమే ప్రజలను "వట్టి మూర్ఖులు" గాను, విప్లవ ప్రజానీకాన్ని "నిరంకుశమైన మూకలు"గానూ చిత్రిస్తారు.

"ఇది ఇప్పటికీ అపహాస్య రచనల కాలమే. లూసున్ రచనలు శైలి ఇంకా అవసరం" దుష్టశక్తుల పరిపాలనలో స్వాతంత్ర్యం లేక లూసున్ ప్రజ్వలించే అపహాస్యాన్నీ, స్తంభించే పరిహాసాన్నీ రచనల రూపంలో పోరాటానికి వినియోగించారు. ఆయన చేసినది సరి అయిన పని. మనం కూడా ఫాసిస్టులను, చైనాలోని రియాక్షనరీలను, ప్రజలకు ద్రోహం చేసే వాటినన్నిటినీ ఘాటుగా వెటకారం చెయ్యాలి. కాని షెన్సీ – కాన్సూ – నింగ్సియా సరిహద్దు ప్రాంతంలోనూ, శత్రు శ్రేణి వెనుక వుండే జపాన్ వ్యతిరేక స్థావరాలలోనూ మనం విప్లవ రచయితలకూ, కళాకారులకూ సంపూర్ణ ప్రజాతంత్రమూ, స్వేచ్ఛా ఇచ్చి, విప్లవ విద్రోహులకు మాత్రమే నిరాకరించాం గనుక రచనా విధానం అచ్చంగా లూసున్ ధోరణిలోనే ఉండకూడదు. ఇక్కడ మనం గొంతులెత్తి అరవవచ్చు. కప్పిపుచ్చిన వ్యంగ్యం అవసరం లేదు. అది ప్రజలకు సులువుగా అర్థంకాదు.

"సాహిత్యం, కళల పని ఎల్లప్పుడూ బట్టబయలు చెయ్యడమే ఈ ఉద్ఘాటన కూడా. ముందు దానిలాగే చరిత్ర, శాస్త్రం తెలియక చేసినదే. సాహిత్యం, కళలు చెడ్డను ఆవిష్కరించ డానికి మాత్రమే ఎన్నడూ అంకితం కాలేదని మనం చూసి వున్నాం. విప్లవ రచయితలూ, కళాకారులూ రచ్చకు లాగేది ప్రజలను కాదు. వారిపై దౌర్జన్యమూ, దోపిడీ చేసి, హింసించి తమ దుష్ప్రభావాన్ని ప్రజలపై చూపే వారిని మాత్రమే."

లూసున్ "అపహాస్య రచనలు" చేసిన కాలంలో ఎన్నడూ విప్లవకారులను వెటకారం చేయలేదు. అధిక్షేపించలేదు. శత్రువు మీద చేసిన రచనలకూ వీటికీ పోలికే లేదు. ప్రజలలో లోపాలను విమర్శించడం అవసరమేనని మనం ముందే అనుకున్నాం. కాని ఆ పని చేయడంలో మనం నిజంగా ప్రజల దృక్పథం అవలంబించి, వారిని రక్షించడానికీ, బోధించడానికీ హృదయ పూర్వకమైన ఆతురత కనబరచాలి. కామ్రేడ్‌లను శత్రువులను చూసినట్టు చూడటం శత్రుపక్షం వహించడమే. అందుకని మనం అపహాస్యాలు మానాలా? లేదు. అపహాస్య రచనలు ఎప్పుడూ అవసరమే. కాని అపహాస్యంలో చాలా రకాలున్నాయి. ప్రతిదీ ఒక్కొక్క దృక్పథం కలిగి ఉంటుంది. శత్రువులతో వ్యవహరించడానికి ఉపయోగించేదీ, మిత్రులతో ఉపయోగించేదీ మనలో మనం ఉపయోగించేదీ. మనకు అపహాస్య రచనలంటే అభ్యంతరం లేదు. అపహాస్యాన్ని దుర్వినియోగపరచడటమే మనం నిషేధించాలి.

"నాకు మెప్పులూ, స్తోత్రాలూ అలవాటు లేదు. మంచిని స్తోత్రం చేసే వాళ్ళ రచనలు గొప్పవని గాని, చెడ్డను చిత్రించే వాళ్ళ రచనలు పనికిమాలినవని గాని ఎక్కడా లేదు" – నీవు బూర్జువా రచయితవూ, కళాకారుడివీ అయితే బూర్జువాలను స్తోత్రం చేస్తావు గాని శ్రామిక ప్రజలను స్తోత్రం చెయ్యవు. అదైనా కావాలి, ఇదైనా కావాలి. బూర్జువాలను స్తోత్రం చేసే వాళ్ళ రచనలు గొప్పవనీ, వాళ్ళ దోషాలను చిత్రించే రచనలు పనికిమాలినవనీ ఎక్కడా లేదు. శ్రామికులను స్తోత్రం చేసేవారి రచనలు గొప్పవి కావడానికి లేదు. కాని శ్రామికులలోని "అంధకారాన్ని" చిత్రించే రచనలు తప్పక పనికిమాలినవే. ఇవి సాహిత్యం, కళలకు చెందిన చారిత్రక వాస్తవాలు కావా? మానవ చరిత్రను సృష్టించే ప్రజలను మనం ఎందుకు స్తోత్రం చెయ్యకూడదు. శ్రామిక వర్గం కమ్యూనిస్టు పార్టీనీ, నూతన ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని ఎందుకు స్తోత్రం చెయ్యకూడదు. ఒక రకం మనిషికి ప్రజల ఉద్యమమంటే ఉత్సాహం ఉండదు. అతను ప్రజా పోరాటాల నూ, విజయాలనూ, నాయకత్వాన్నీ పక్కన నిలబడి, నిర్లక్ష్యంగా గమనిస్తాడు. అతనికి ఇష్టమైనదీ, విసుగు లేకుండా మెచ్చుకునేదీ తననూ, బహుశా తన ముఠాకు చెందిన మరికొద్ది మందినీ మాత్రమే. సహజంగా అలాంటి పెటీ బూర్జువా అహంభావులు విప్లవ ప్రజానీకం యొక్క చర్యలను, గుణాలనూ కీర్తించడానికి గాని, పోరాటంలో ప్రజల ధైర్యాన్నీ, విజయంలో విశ్వాసాన్ని పెంచడానికి గాని ఇష్టపడరు. విప్లవ శ్రేణుల మధ్య ఇలాంటి వాళ్ళు చెద పురుగులు మాత్రమే. నిజానికి విప్లవ ప్రజానీకానికి ఇలాంటి "గాయకులతో" పనిలేదు.

"దృక్పథం సమస్య లేదు నా వర్గ దృక్పథం సరి అయినది. నా ఉద్దేశాలు మంచివి. నా అవగాహన బాగానే వున్నది. కాని నాకు భావ ప్రకటన చేతగాక ఫలితం చెడిపోతున్నది". ఉద్దేశ ఫలితాలను గురించి గతి తార్కిక భౌతిక దృక్పథం ఏమిటో ఇదివరకు చెప్పాను. ఇప్పుడు నేనడిగేదేమంటే, ఫలితం సమస్య దృక్పథం మీద ఆధారపడినది కాదా? ఆశయం మీద మాత్రమే ఆధారపడి పనిచేస్తూ, ఫలితం ఎలా ఉంటుందని ఆలోచించనివాడు, మందులు మాత్రమే ఇస్తూ, వాటితో ఎంతమంది చస్తున్నదీ లక్ష్యపెట్టని వైద్యుడి వంటివాడు, లేదా ప్రకటనలు మాత్రం చేసి, అవి అమలు జరుగుతున్నాయా లేదా అన్నది పట్టించుకోని రాజకీయ పార్టీని తీసుకోండి. ఇది సరైన వైఖరా అని అడగవచ్చునే! ఇందులో ఉద్దేశాలు మంచివేనా? ముందుగా ఫలితాన్ని అంచనా వేసినప్పటికీ పొరపాట్లు జరగవచ్చుననుకోండి, కాని ఫలితాలు దుష్టంగా ఉన్నట్లు రుజువైనాక కూడా పాత గాడిలోనే నడుస్తూ ఉన్నప్పుడు ఉద్దేశం మంచిదవుతుందా? ఒక పార్టీని గాని,

❝ ఇక్కడ చర్చించిన సమస్యలు యేనాన్‌లోని మన సాహిత్య, కళా బృందాలలో ఉన్నాయి. దీన్నిబట్టి ఏం తేలు తుంది? మన సాహిత్య, కళా బృందాలలో తప్పుడు ధోరణులు ఇప్పటికీ తీవ్రంగా ఉన్నాయనీ, ఆదర్శవాదమూ, పిడివాదమూ, శుష్కభ్రమలూ, శుష్క అభి భాషణా, ఆచరణ పట్ల తిరస్కార భావమూ, ప్రజలు దూరంగా ఉన్నట్టూ తేలుతుంది. వీటిని సరిచేయడానికి గట్టిగానూ, తీవ్రంగానూ ఉద్యమించవలసి ఉన్నది. ❞

ఒక వైద్యుణ్ణి గాని అంచనా వేసేటప్పుడు ఆచరణను చూడాలి. ఫలితాన్ని చూడాలి. రచయితకు కూడా అదే వర్తిస్తుంది. నిజంగా సదుద్దేశాలు గల వాడు ఫలితాన్ని పరిగణించాలి. అనుభవాన్ని బేరీజు వేసుకోవాలి. పద్ధతులను – రచన విషయంలో భావ ప్రకటనా శిల్పాన్ని – అధ్యయనం చేయాలి. నిజంగా సదుద్దేశాలు గలవాడు తన పనిని అత్యంత చిత్తశుద్ధితో దోష విమర్శ చేసుకుని, తప్పులు దిద్దుకోవడానికి తీర్మానించుకోవాలి. కేవలం ఈ కారణం చేతనే కమ్యూనిస్టులు ఆత్మవిమర్శ విధానం అవలంబిస్తారు. ఇది సరైన దృక్పథం. ఈ విధానం అవలంబించి, బాధ్యతాయుతంగా పని చేయడం ద్వారా మాత్రమే సరైన దృక్పథం క్రమంగా తెలిసివచ్చి, చక్కగా ఫలితాన్ని చేజిక్కించుకుంది. ఆచరణలో ఈ మార్గం అనుసరించక, ''అవగాహన బాగానే ఉన్నది'' అని ఆత్మసంతృప్తి ప్రకటించిన మాత్రాన, వాస్తవంగా అవగాహన ఏమీ లేదన్నమాటే.

"మిమ్మల్ని మార్క్సిజం అధ్యయనం చేయమనడం గతి తార్కిక భౌతిక సృజన విధానం చేసే పొరపాటును మరల మరల చేయమన టమే. అది సృజన ప్రజ్ఞకు హానికరం." మార్క్సిజమును అధ్యయనం చేయడమంటే, ప్రపంచాన్నీ, సమాజాన్నీ, సాహిత్యం,కళలనూ పరిశీలించడంలో గతి తార్కిక భౌతిక, చారిత్రక భౌతిక దృక్పథాలను ఉపయోగించడం. అంతేకాని మన రచనల లోనూ, కళాఖండాల లోనూ తాత్వికోపన్యాసాలు ప్రవేశపెట్టమని అర్థం కాదు. మార్క్సిజం ఎలాగైతే పరమాణువులకూ, ఎలక్ట్రానులకూ సంబంధించిన సిద్ధాం తాలను విశ్లేషిస్తుంది గాని, వాటికి ప్రత్యామ్నాయం కాదో, అలాగే అది సాహిత్య, కళాసృష్టిని విశ్లేషిస్తుంది గాని, వాటికి ప్రత్యామ్నాయం కాదు. శూన్యమూ, శుష్కమూ అయిన పిడివాద సూత్రాలు సృజన ప్రజ్ఞను నిజంగానే నిర్మూలిస్తాయి. అంతేకాదు, అవి ముందు మార్క్సిజమునే నిర్మూలిస్తాయి. పిడివాదంతో కూడిన "మార్క్సిజం" మార్క్సిజం కాదు, అది మార్క్సిస్టు వ్యతిరేకవాదం, అయితే మార్క్సిజం సృజన ప్రజ్ఞను నిర్మూలించదా? నిర్మూలిస్తుంది. ఫ్యూడల్, బూర్జువా, పెటీ బూర్జువా, మితవాద, వ్యక్తివాద, శూన్యవాద, శుద్ధ కళావాద, అభిజాత్య, క్షీణ, నిరాశావాద సృజన ప్రజ్ఞను అది తప్పక నిర్మూలిస్తుంది. అలాంటి సృజన ప్రజ్ఞలు జన బాహుళ్యానికీ, శ్రామికులకూ విరుద్ధమైనవి. శ్రామిక వర్గ రచయితలకూ, కళాకారులకూ సంబంధించినంతవరకు ఇలాంటి సృజన ప్రజ్ఞలు నిర్మూలం కావద్దా? కావాలనుకుంటాను, వాటిని పూర్తిగా నాశనం చేయాలి. అవి నాశనం అవుతుండగా నూతన సృష్టికి అవకాశం వుంటుంది.

## 5

ఇక్కడ చర్చించిన సమస్యలు యేనాన్‌లోని మన సాహిత్య, కళా బృందాలలో ఉన్నాయి. దీన్నిబట్టి ఏం తేలుతుంది? మన సాహిత్య, కళా బృందాలలో తప్పుడు ధోరణులు ఇప్పటికీ తీవ్రంగా ఉన్నాయనీ, ఆదర్శవాదమూ, పిడివాదమూ, శుష్కభ్రమలూ, శుష్క అభి భాషణా, ఆచరణ పట్ల తిరస్కార భావమూ, ప్రజలు దూరంగా ఉన్నట్టూ తేలుతుంది. వీటిని సరిచేయడానికి గట్టిగానూ, తీవ్రంగానూ ఉద్యమించవలసి ఉన్నది.

శ్రామికవర్గానికీ, పెటీ బూర్జువా వర్గానికి భేదం ఏమిటో స్పష్టంగా తెలియని కామ్రేడ్‌లు మనలో ఇంకా ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరి, పూర్తిగా పార్టీతో కలవక, సిద్ధాంతాలతో అసలే అవగాహన లేని వారు చాలామంది ఉన్నారు. సిద్ధాంతాల దృష్ట్యా పార్టీతో కలవని వారి బుర్రల్లో దోపిడీ చేసే వర్గాల తాలూకు చెత్త చాలా ఉంటుంది. శ్రామిక వర్గ సిద్ధాంతం గాని, కమ్యూనిజంగాని, పార్టీగాని వారికి ఎంతమాత్రమూ తెలియదు. ''శ్రామికవర్గ సిద్ధాంతమా? పాత చింతకాయపచ్చడి!'' అనుకుంటారు. దాన్ని సంపాదించడం తేలిక గాదని వారికి తెలియదు. కొందరిలో కమ్యూనిస్టు వాసన కొంచెం కూడా వారు బతికి వుండగా కూడా కలగదు. చివరకు వారు పార్టీని వదిలిపోతారు. అందుచేత మన పార్టీలోనూ, అనుయాయుల లోనూ అధిక సంఖ్యాకులు స్పష్టమైన వాళ్ళూ, విశ్వసనీయులు అయినప్పటికీ, మనం విప్లవోద్యమాన్ని మరింత పటిష్టంగా వృద్ధి చేసి, విజయం శీఘ్రతరం చేయాలంటే, మనం పరిస్థితిని సిద్ధాంతరీత్యానూ, నిర్మాణ దృష్ట్యానూ కూడా చక్కబరచడానికి తీవ్ర కృషి జరపాలి. నిర్మాణరీత్యా పరిస్థితిని చక్కబరచాలంటే ముందుగా సిద్ధాంత దృష్ట్యా చక్కబరచాలి. శ్రామిక వ్యతిరేక సిద్ధాంతాలకు విరుద్ధంగా శ్రామిక సిద్ధాంతంతో ప్రతిఘటించి పోరాటం సాగించాలి. యేనాన్‌లోని సాహిత్య, కళా వర్గాలలో సిద్ధాంత పోరాటం ఇదివరకే సాగుతున్నది. అది అత్యవసరం కూడానూ. పెటీ బూర్జువా వర్గానికి చెందిన మేధావులు సర్వవేళలా మొండిగా, సర్వవిధాలా సాహిత్యం, కళల ద్వారా కూడా తమ స్వరూపాన్ని సాక్షాత్కరింపచేసి, తమ అభిప్రాయాలను ప్రచారం చేయ ప్రయత్నిస్తారు. ఈ పరిస్థితిలో ఈ ''కామ్రేడ్''లను గట్టిగా కుదిపి "ఇదేమి కుదరదు, శ్రామికవర్గం మీకు అనుగుణంగా మారదు, మీకు లొంగిపోవడమంటే బడా భూస్వామ్య వర్గానికి, బడా బూర్జువా వర్గానికీ లంగిపోయి, మా పార్టీ నాశనాన్నీ, దేశ నాశనాన్నీ తెచ్చుకునే ప్రమాదాన్ని కొనితెచ్చుకోవడమే" అని గట్టిగా చెప్పాలి. అయితే మనం ఎవరికి లంగిపోవాలి? శ్రామిక వర్గ నాయకత్వ రూపంలోనే మనం పార్టీనీ, ప్రపంచాన్నీ తీర్చిదిద్దగలం. సాహిత్య, కళారంగానికి చెందిన కామ్రేడ్‌లు ఈ దీర్ఘ చర్చ యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఈ సంఘర్షణలో చేరిపోతారని ఆశిస్తాం. అలా చేయడం వల్ల ప్రతి ఒక కామ్రేడ్ కూడా లోపాలులేనివాడుగా కావటానికి, మన శ్రేణులన్నీ సైద్ధాంతికంగానూ, నిర్మాణరీత్యానూ నిజంగా ఏకమై, బలపరడటానికి అవకాశం వుంటుంది.

మన కామ్రేడ్‌లలో చాలామంది ఆలోచనలు అడ్డదిడ్డంగా వున్న కారణంచేత, మన విప్లవ స్థావరాలకూ, కొమింటాంగ్ ప్రాంతాలకూ నిజమైన వ్యత్యాసం గ్రహించలేక, ఆ కారణంగా అనేక పొరపాట్లు

పడుతున్నారు. చాలామంది కామ్రేడ్‌లు షాంఘైలోని అటకల నుంచి ఇక్కడికి వచ్చారు. అలా వారు అటకల నుంచి విప్లవ స్థావరాలకు రావడంలో ఒక రకమైన ప్రదేశం నుంచి మరొక రకమైన దానికి మాత్రమే గాక, ఒక చారిత్రక దశ నుంచి మరొక దశకు వచ్చారు. ఒక సమాజం బడా భూస్వామ్య, బడా బూర్జువాల పరిపాలన కింద ఉన్న అర్ధవలస, అర్ధ ఫ్యూడల్ సమాజం. రెండవది శ్రామికవర్గ నాయకత్వం కింద ఉన్న విప్లవ నూతన ప్రజాతంత్ర సమాజం. విప్లవ స్థావరాలకు రావటమంటే, అనేక సహస్రాబ్దాల చైనా చరిత్రలో అపూర్వమైన యుగంలోకి, రాజ్యాధికారం ప్రజల అధీనంలో ఉన్న యుగంలోకి రావడమన్నమాట. ఇక్కడ మనచుట్టూ వున్నవారు, మన ప్రచారాన్ని అందుకునేవారూ పూర్తిగా భిన్నమైనవారు. పాత యుగం పోయింది అది తిరిగిరాదు. అందుచేత మనం ఈ కొత్త ప్రజతో నిస్సంకోచంగా కలిసి పోవాలి. ఈ కొత్త ప్రజ మధ్య జీవిస్తూ కొందరు కామ్రేడ్‌లు, నేను ఇంతకుముందు చెప్పినట్టు ఇంత "జ్ఞాన అవగాహనలు చాలని" వారుగా ఉన్నా, "తమ ప్రతాపం ప్రదర్శించే అవకాశంలేని వీరులుగా" ఉండిపోయినా, వారికి కష్టాలు తప్పవు. వారు గ్రామాలలోకి వెళ్ళినప్పుడు మాత్రమే కాదు, ఇక్కడే యేనాన్‌లో కూడా కష్టాలు కలుగుతాయి. "పోనీ నేను కొమింటాంగ్ ప్రాంతాల కోసమే రాస్తూ పోతాను. అది నాకు చేతనైన పని, దానికి జాతీయ ప్రయోజనం ఉంటుంది కూడానూ'' అని కొందరు కామ్రేడ్‌లు అనుకోవచ్చు. ఇది పూర్తిగా తప్పుడు ఆలోచన. కొమింటాంగ్ ప్రాంతాలలో కూడా మార్పు వస్తున్నది. విప్లవ స్థావరాలలోని రచయితలనూ తన ప్రజల గురించీ, నూతన ప్రపంచం గురించీ రాస్తారని అక్కడి వాళ్ళు ఆశిస్తారు గాని, పాత కథలోనే విసిగిస్తారనుకోలేదు. అందుచేత, విప్లవ స్థావరాలలోని ప్రజల కోసం ఎంత బాగా రాస్తే ఆ రచనకు అంత జాతీయ ప్రయోజనం ఉంటుంది. ఫదేయెవ్ "పరాజయం"[11] అన్న రచనలో ఒక చిన్న గెరిల్లా దళానికి చెందిన కథ మాత్రమే చెప్పాడు గాని, పాత ప్రపంచానికి చెందిన పాఠకుల అభిరుచిని తృప్తిపరిచే ప్రయత్నం చెయ్యలేదు. అయినా ఆ పుస్తకం ప్రపంచమంతటా ప్రభావం కలిగించింది. కనీసం చైనాలో దాని ప్రభావం ఎంతటిదో మీకు తెలుసు. చైనా ముందుకు పోతున్నది గాని వెనక్కురాదు. చైనాను ముందుకు తీసుకుపోతున్నది విప్లవ స్థావరాలే గాని, వెనుకబడి, క్షీణిస్తున్న ప్రాంతాలేవీ కాదు. దిద్దుబాటు ఉద్యమంలో ఇది అన్నిటిని మించిన మౌలిక విషయమన్నది కామ్రేడ్‌లు గ్రహించాలి.

**"శ్రామికవర్గానికీ, పెటీ బూర్జువా వర్గానికి భేదం ఏమిటో స్పష్టంగా తెలియని కామ్రేడ్‌లు మనలో ఇంకా ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరి, పూర్తిగా పార్టీతో కలవక, సిద్ధాంతాలతో అసలే అవగాహన లేని వారు చాలామంది ఉన్నారు. సిద్ధాంతాల దృష్ట్యా పార్టీతో కలవని వారి బుర్రల్లో దోపిడీ చేసే వర్గాల తాలూకు చెత్త చాలా ఉంటుంది."**

నూతన ప్రజా యుగంలో లీనం కావటం అత్యవసరం గనుక, వ్యక్తికీ, ప్రజకూ ఉండే సంబంధం గురించిన సమస్యను క్షుణ్ణంగా పరిష్కరించడం అవసరం. లూసున్ కవితలోని ఈ రెండు చరణాలు మన నీతిగా ఉండాలి :


'వెయ్యి మంది కోపంగా వేళ్ళెత్తి చూపినా లక్ష్యం చెయ్యను,

తలవంచి, పిల్లల కోసం ఎద్దులాగా పనిచేస్తాను."

"వేళ్ళెత్తి చూపే వెయ్యిమంది" మన శత్రువులు. వాళ్ళు ఎంత ఆగ్రహించినా మనం లొంగిపోం. "పిల్లలు" ఇక్కడి శ్రామికులకూ, ప్రజలకూ సంకేతం. కమ్యూనిస్టులందరూ, విప్లవకారులందరూ, విప్లవ రచయితలూ, కళాకారులూ అందరూ లూసున్ నుంచి నేర్చుకుని, శ్రామికుల కోసమూ, ప్రజల కోసమూ బతికున్నంత కాలమూ "ఎద్దుల"లాగా నడుము వంచి పనిచెయ్యాలి. ప్రజలతో ఐక్యంకాగోరే మేధావులు తాము ప్రజలనూ, ప్రజలు తమనూ బాగా అర్థం చేసుకునే ప్రక్రియకు గురికావాలి. ఈ ప్రక్రియ కొంత బాధతోను, రాపిడి (ఫ్రిక్షన్) తోనూ కూడి వుండవచ్చు. తప్పక ఉంటుంది కూడాను. కాని మీలో మనోనిశ్చయం ఉంటే ఈ పని సాధించగలుగుతారు.

మన సాహిత్య కళా ఉద్యమానికి మౌలికంగా మార్గం చూపే కొన్ని సమస్యలను గురించి మాత్రమే ఇవాళ ప్రసంగించాను, మరింతగా అధ్యయనం చెయ్యవలసిన ముఖ్యమైన సమస్యలు మిగిలే వున్నాయి. ఇక్కడ ఉన్న కామ్రేడ్‌లు నేను సూచించిన దిక్కుగా పయనించడానికి తీర్మానించుకున్నారని నా నమ్మకం దిద్దుబాటు ఉద్యమంలోను, రానున్న దీర్ఘకాలిక అధ్యయనం, ఆచరణలలోను మీరు మీలోను, మీ చేతలలోను తప్పక పరివర్తన సాధించి అనేక చక్కని రచనలు చేస్తారనీ, వాటిని ప్రజలు ఆప్యాయంగా ఆదరిస్తారనీ, వాటి ద్వారా విప్లవ స్థావరాలలోను, చైనా అంతటా కూడా సాహిత్య, కళా ఉద్యమాన్ని పురోగమింపచేసి, ఉజ్వల దశకు దారితీస్తాయని నమ్ముతున్నాను.

❋


# సోషలిస్టు విప్లవ సేనాని లెనిన్

లెనిన్ ఎలా జీవించాడు? ఏం చేశాడు? ఏం చేశాడు? అన్న విషయాలను అలాగే లెనిన్ జీవితం, కృషి గురించి సరళమైన భాషతో అధ్యయనం చేయడానికి పాఠకులకు అందిస్తున్నాం.

వెల: 40/-

ప్రతులకు
**ప్రజాశక్తి బుక్‌హౌస్**
కారల్‌మార్క్స్‌రోడు, విజయవాడ – 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, ఏలూరు,
విజయవాడ, గుంటూరు ఒంగోలు,
నెల్లూరు కర్నూలు

మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# మహిళా దినోత్సవం: విప్లవ సారం

ఎస్. వెంకట్రావు


రచయిత మార్క్సిస్టు పత్రిక సంపాదకుడు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళల కోసం వంటల పోటీలు నిర్వహించడం లేదా నగలు, చీరలు, ఇతర వస్తువులకు డిస్కౌంటు అమ్మకాలు పెట్టడం కాదు. ఈ దినోత్సవాన్ని పెట్టుబడిదారీ శక్తులు స్వాధీనం చేసుకుని ఫక్తు వ్యాపారంగా మార్చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించాలి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు తమ హక్కులు, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్ పోరాటాల కోసం సమాయత్తం అయ్యే దినం అన్న విషయాన్ని మహిళా లోకానికి ముఖ్యంగా పీడిత మహిళలకు తెలియజెప్పాలి. ఈ రోజు సమాజాన్ని మార్చేందుకు మహిళలు, వారి ప్రతినిధులు సృష్టించుకున్నదనీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సోషలిస్టు విప్లవంలో భాగమనీ, విప్లవ క్రమాన్ని ప్రారంభించిన శ్రామిక మహిళలను గుర్తుచేసుకుని వారి నుండి స్ఫూర్తిని పొంది భవిష్యత్ పోరాటాలకు నాంది పలికే రోజనీ గుర్తు చేయాలి. అలా చేయాలంటే మహిళా ఉద్యమ కార్యకర్తలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుట్టుక పరిణామాన్ని అర్థం చేసుకోవాలి, దాని వెనుకనున్న విప్లవ సారాన్ని అవగాహన చేసుకోవాలి.

అనాదిగా మహిళలు ఇంటా బయటా తీవ్రమైన వివక్షకు, దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారీ సమాజంలో పురుషునితోబాటు మహిళలు కూడా దోపిడీ, పీడనలను గురవుతున్నారు. దాంతోపాటు మహిళగా తక్కువ వేతనాలు, పని ప్రదేశంలో వేధింపులు వారికి లభిస్తున్న అదనపు బాధలు. సమాజంలో ఫ్యూడల్ పీడనను ఎక్కువగా భరిస్తున్నది మహిళలే. నేటి ఆధునిక సమాజం లో కూడా స్వభావరీత్యా ఆమె పరిస్థితి మారలేదు. ఇంకా ఇంటి పని మాత్రమే చేసే మహిళల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ గొడ్డుచాకిరీని ఆమె మరణించే వరకూ ఎలాంటి సెలవు లేకుండా చేస్తోంది.

వర్గ ఆధిపత్యం, పురుష దురహంకారం కలగలిసి మహిళలకు ఈ పరిస్థితిని సృష్టించాయి. మహిళల వీరోచిత పోరాటాలు మనుషులంతా సమానత్వంతో, ప్రేమతో, సంతోషంతో జీవించే నూతన సమాజాన్ని హామీనిచ్చాయి. ఆ పోరాటాలే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆవిష్కరించాయి.

**కార్మికోద్యమంలో భాగంగా మహిళా ఉద్యమం**

1886, మే 1న అమెరికా కార్మికులు సార్వత్రిక సమ్మె ప్రారంభించారు. ఎనిమిది గంటల పనిదినం కోసం పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఈ పోరాటానికి కేంద్రం చికాగో. తరువాతి రోజుల్లో పోలీసు కాల్పుల్లో చికాగోలో అనేక మంది కార్మికులు మరణించారు. పెద్ద సంఖ్యలో అరెస్టయ్యారు. తరువాతి సంవత్సరంలో నలుగురిని ఉరితీశారు. ఈ చారిత్రక పోరాటం మే 1న ప్రారంభమైంది. అందువల్ల అది కార్మిక దినోత్సవం మేడేగా మారింది. తరువాత మరిన్ని శక్తిమంతమైన కార్మిక ఉద్యమాలు జరిగాయి.

రెండవ ఇంటర్నేషనల్‌గా పిలవబడిన సోషలిస్టు ఇంటర్నేషనల్ వ్యవస్థాపక సదస్సు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు ఫ్రెడరిక్ ఎంగెల్స్ సహాయంతో 1889లో పారిస్‌లో జరిగింది. ఆ మహాసభలో మహిళా హక్కుల ఉద్యమ నేత, జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారా జట్కిన్ శ్రామిక మహిళల సమస్యను లేవనెత్తారు. పరిశ్రమలోకి మహిళలు ప్రవేశిస్తే పురుషుల వేతనాలు తగ్గుతాయని, పనిగంటలు పెరుగుతాయన్న వాదనలను ఆమె ఖండించారు. శ్రామిక పురుషుల మాదిరిగానే శ్రామిక మహిళలు కూడా దీర్ఘకాలిక పని గంటలను, అతి తక్కువ వేతనాలను పొందుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆమె వాదించారు. ఎందుకంటే శ్రామిక మహిళల ప్రాథమిక ప్రయోజనాలు శ్రామిక పురుషుల ప్రయోజనాలనే పోలి ఉన్నాయని, అందువల్ల సోషలిజం పతాకం కింద శ్రామిక పురుషులతో కలిసి శ్రామిక మహిళలు కూడా విముక్తి పొందాలని ఆమె స్పష్టం చేశారు.

మహాసభ విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొంది: "సమాన హక్కుల ప్రాతిపదికన పురుష కార్మికులు మహిళలను తమ తోటి కార్మికులుగా చేర్చుకోవడం వారి విధి. జాతీయతతో సంబంధం లేకుండా స్త్రీపురుషు లిరువురికీ సమాన పనికి సమాన వేతనాన్ని సూత్రప్రాయంగా డిమాండ్ చేయాలి."

సోషలిస్టు ఇంటర్నేషనల్ నాల్గవ మహాసభ 1896లో లండన్‌లో జరిగింది. సోషలిస్టు మహిళలు మొట్టమొదటిసారి అక్కడ విడిగా సమావేశమయ్యారు. వారు సోషలిస్టు మహిళా మహాసభను నిర్వహించేందుకున్న అవకాశాల గురించి చర్చించారు.

ఏడవ మహాసభ జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో 1907లో జరిగింది. అందులో లెనిన్ కూడా పాల్గొన్నారు. 1907 ఆగస్టు 17న 'మొట్టమొదటి సోషలిస్టు మహిళా మహాసభ'ను అక్కడ నిర్వహించారు. అప్పటికి ప్రపంచంలో ఏ ఒక్క దేశంలోనూ మహిళలకు ఓటుహక్కు లేదు. చివరికి అభివృద్ధి చెందిన బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ వంటి వాటితో సహా. కేవలం పురుషులు, అది కూడా సంపన్న వర్గాల పురుషులకు మాత్రమే ఓటుహక్కు ఉంది. వారే పార్లమెంటుకు ఎన్నికయ్యేవారు.

ఇలాంటి పరిస్థితుల్లో మొదటి అంతర్జాతీయ సోషలిస్టు మహిళా మహాసభలో మహిళలందరికీ ఓటు హక్కు కావాలని డిమాండ్ చేశారు.

**మొదటి మహిళా దినోత్సవం**

మహిళల హక్కుల కోసం 1908లో

చికాగోలోనూ, న్యూయార్క్‌లోనూ ఆసక్తికరమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా చికాగోలోని గరిక్ థియేటర్‌లో జరిగిన సమావేశం చారిత్రాత్మకమైంది.

అమెరికా సోషలిస్టు పార్టీకి మహిళా విభాగం అక్కడ పెద్ద సమావేశాన్ని నిర్వహించి 1908 మే 3న 'మహిళా దినోత్సవం' జరిపింది. ఇదే నగర స్థాయిలో జరిగిన మొట్టమొదటి మహిళా దినోత్సవం. ఈ పరిణామాలతో ఉత్తేజం పొందిన అమెరికా సోషలిస్టు పార్టీ అదే సంవత్సరంలో 'జాతీయ మహిళా కమిటీ'ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మహిళలకు ఓటుహక్కుతో సహా అనేక తీర్మానాలు ఆమోదించింది. దీని తరువాత అమెరికా సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక కమిటీ ఈ క్రింది తీర్మానాన్ని ఆమోదించింది: "సోషలిస్టు పార్టీ అన్ని స్థానిక శాఖలు (బ్రాంచీలు) మహిళల ఓటుహక్కుకు మద్దతుగా 1909 ఫిబ్రవరి చివరి ఆదివారంనాడు ప్రదర్శనలు నిర్వహించాలని మేము సిఫారసు చేస్తున్నాం." ఇది 1908 డిసెంబర్ 28 నాడు చికాగో డైలీ సోషలిస్టులో ప్రచురితమైంది. అయితే ఆ తీర్మానంలో గానీ లేదా ప్రదర్శనల కోసం చేసిన ప్రకటనలలో గానీ లేదా సమావేశాల్లో గానీ 'మహిళా దినోత్సవం' అనే మాట లేదు.

❝ 1909 ఫిబ్రవరి 28న అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'మహిళా ఓటుహక్కు ప్రదర్శనలు' "మహిళా ఓటు హక్కు సమావేశాలు' విజయవంతంగా జరిగాయి. ఈ ఉద్యమాల్లో స్త్రీపురుషులంతా పాల్గొన్నారు. సోషలిస్టు ప్రెస్‌లో ప్రచురితమైన వార్తలో దీన్ని 'మహిళా దినోత్సవం'గా పేర్కొన్నారు. ❞

ఏదేమైనప్పటికీ 1909 ఫిబ్రవరి 28న అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'మహిళా ఓటుహక్కు ప్రదర్శనలు' "మహిళా ఓటుహక్కు సమావేశాలు' విజయవంతంగా జరిగాయి. ఈ ఉద్యమాల్లో స్త్రీపురుషులంతా పాల్గొన్నారు. సోషలిస్టు ప్రెస్‌లో ప్రచురితమైన వార్తలో దీన్ని 'మహిళా దినోత్సవం'గా పేర్కొన్నారు.

అందువల్ల ఇది జాతీయ స్థాయిలో నిర్వహించిన మొట్టమొదటి 'మహిళా దినోత్సవం'. ఇటువంటి కార్యక్రమాలు ఫిబ్రవరి చివరి ఆదివారాల్లో 1913 వరకూ కొనసాగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా 'మహిళా దినోత్సవం' నిర్వహించాలని నిర్ణయించేందుకు తరువాతి సంవత్సరంలో అంటే 1910లో చారిత్రక సదస్సు జరిగింది.

**తొలి అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

సోషలిస్టు ఇంటర్నేషనల్ మహాసభ 1910 ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 3 వరకు డెన్మార్క్ రాజధాని కోపెన్‌హెగెన్‌లో జరిగింది. అదే సమయంలో 1910 ఆగస్టు 26-27 తేదీల్లో రెండవ అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సదస్సు జరిగింది. 17 దేశాల నుంచి దాదాపు వంద మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆ సదస్సుకు క్లారా జట్కిన్ అధ్యక్షత వహించారు.

సవివరమైన చర్చల అనంతరం మహిళలకు ఓటు హక్కు, మెటర్నిటీ ఇన్సూరెన్స్, మాతాశిశు సంరక్షణ కోసం, యుద్ధానికి వ్యతిరేకంగా అనేక తీర్మానాలను ఆమోదిం చారు. ఆ తీర్మానాలతో పాటు 'మహిళా దినోత్సవం'పై చారిత్రక తీర్మానాన్ని ఆమోదిం చారు. సదస్సుకు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని 1910లో బుక్‌లెట్‌గా ప్రచురించారు. ముసాయిదా తీర్మానాన్ని 'క్లారా జట్కిన్, కాటే డంకర్, ఇతర కామ్రేడ్లు' సంతకాలతో సమర్పించారు. ఈ తీర్మానంలోని అవసరమైన భాగం ఇలా ఉంది :

"అది ఏ రూపంలో జరుగుతుందనే దానితో సంబంధం లేకుండా వార్షిక మేడే ప్రదర్శనల్లో స్త్రీపురుషులిరువురికీ పూర్తి రాజకీయ సమానత్వం కావాలని ప్రకటించాలి. నిరూపించాలి. తమ దేశాలలోని వర్గ చైతన్యమున్న, రాజకీయ, కార్మిక సంఘాలతో కలిసి అన్ని జాతీయతల సోషలిస్టు మహిళలు ప్రత్యేకంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలి. వాటిలో మహిళా ఓటుహక్కు ప్రచారానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలి. సామాజిక అంశాలకు సంబంధించిన సోషలిస్టు భావనకు అనుగుణంగా మొత్తంగా మహిళల సమస్యకు సంబంధించిన డిమాండ్‌తో ఈ చర్చ జరగాలి. ఆ సదస్సు కచ్చితంగా అంతర్జాతీయ స్వభావాన్ని కలిగి ఉండాలి. అత్యంత శ్రద్ధతో దానికి సన్నాహాలు జరగాలి." ఆ తీర్మానం అంతర్జాతీయ దినోత్సవానికి ప్రత్యేకంగా ఒక తేదీని దేన్నీ ప్రతిపాదించలేదు. ప్రతినిధులు మహోన్నత ఉత్సాహంతో ఆ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

1910లో జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సదస్సు ఆమోదించిన తీర్మానమే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి నిజమైన ప్రారంభం.

మహిళా దినోత్సవం జరపాలన్న ఈ నిర్ణయాన్ని సోషలిస్టు మహిళలు అత్యుత్సాహంతో అమలు చేశారు. వారు మొట్టమొదటి మహిళా దినోత్సవాన్ని 1911, మార్చి 19, ఆదివారం నాడు ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్‌లలో నిర్వహించారు. ఆ తేదీని ఎన్నుకోడానికి ఒక కారణం ఉంది. 1848 సంవత్సరంలో మార్చి 19న ప్రష్యా రాజు తొలిసారిగా సాయుధ ప్రజల శక్తిని గుర్తించాడు. ఆ సమయంలో ఆయన ప్రజలకు అనేక వాగ్దానాలు చేశాడు. అందులో మహిళలకు ఓటు హక్కును ప్రవేశపెడతాననే వాగ్దానం ఒకటి. అయితే ఆయన ఆ వాగ్దానాన్ని నెరవేర్చడంలో విఫలమయ్యాడు అది వేరే విషయం. ఆనాటి ఘన విజయాన్ని పురస్కరించుకుని మార్చి 19ని మహిళా దినోత్సవంగా నిర్ణయించారు.

మొట్టమొదటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1911లో జరిగింది. దాని విజయం అన్ని అంచనాలనూ తలకిందులు చేసింది. శ్రామిక మహిళా దినోత్సవం రోజు జర్మనీ, ఆస్ట్రియాలో మహిళలు సంద్రంలా పోటెత్తారు. ప్రతి చోటా సమావేశాలు జరిగాయి. చిన్న పట్టణాలు, గ్రామాల్లోని హాళ్ళు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. మహిళలకు పురుష కార్మికుల స్థానాలను విడిచి పెట్టాలని వారు అడిగారు. అది నిజంగా శ్రామిక మహిళలు చూపిన తొలి మిలిటెంట్ ఆందోళన. మార్పు కోసం పురుషులు పిల్లలతో ఇళ్ళలోనే ఉండిపోయారు. వారి భార్యలు, కేవలం ఇంటికే పరిమితమైన గృహిణులు సమావేశాలకు వెళ్ళారు. దాదాపు 30 వేల మంది పాల్గొన్న అతిపెద్ద వీధి ప్రదర్శనల్లో పతాకాలను పోలీసులు లాక్కొనే ప్రయత్నం చేశారు. కానీ మహిళా కార్మికులు ఎదురొడ్డి నిలిచారు. వారి మధ్య హోరాహోరీగా ఘర్షణ జరిగింది. అక్కడ రక్తపాతం జరగకుండా పార్లమెంటులోని సోషలిస్టు డిప్యూటీల సహాయంతో మాత్రమే

> **"1914లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐరోపా వ్యాప్తంగా జరిగింది. మార్చి 8న రష్యా నుంచి జర్మనీ వరకూ మహిళలు ఈ దినోత్సవాన్ని నిర్బంధాల మధ్య నిర్వహించారు. మొదటి ప్రపంచ యుద్ధం కనుచూపు మేరలో ఉన్న సమయంలో బోల్షెవిక్ పార్టీ ఈ దినోత్సవం కోసం చాలా జాగ్రత్తగా ఏర్పాట్లు చేసింది. దినోత్సవానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. చివరికి సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఒక సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతించారు."**

ఆపగలిగారు.

మరుసటి సంవత్సరం అంటే 1912 మే 12 ఆదివారం నాడు జర్మనీ, స్వీడన్‌లతో సహా పలు దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. స్టట్‌గార్ట్ (జర్మనీ)లో ప్రముఖ మార్క్సిస్టు విప్లవయోధురాలు రోజా లగ్జంబర్గ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ప్రసంగించారు. ఆమె సగర్వంగా ఇలా చెప్పారు :

"150 వేల మందికి పైగా మహిళలు కార్మిక సంఘాల్లో చేరారు.... సోషల్ డెమొక్రసీ పతాక కింద రాజకీయంగా సంఘటితమైన మహిళలు అనేక వేలమంది చేరారు. సంఘాల్లో నిర్వహించిన శ్రామిక మహిళా పోరాటాలు, సోషలిస్టు పార్టీలు, అలాగే ఓటుహక్కు ఉద్యమం మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి."

తరువాతి సంవత్సరం 1913, మార్చి 2న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అత్యంత పరిపుష్టంగా నిర్వహించబడ్డాయి. ఆరోజున క్లారా జట్కిన్ ఒక ప్రత్యేక కరపత్రాన్ని ప్రచురించారు. ఈ సంవత్సరపు అసాధారణమైన విషయమేమంటే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రష్యాలో కూడా నిర్వహించారు.

**రష్యాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

జార్ చక్రవర్తి నిరంకుశ పాలనలోని అణచివేత పరిస్థితిలో పార్టీ 1913 మార్చి 2న (అప్పుడు రష్యా అనుసరించి పాత పద్ధతిలోని జులియన్ క్యాలండర్‌లోని తేదీ 1913 ఫిబ్రవరి 17) అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఆ దినోత్సవానికి కొన్ని నెలల ముందుగానే కొన్ని నగరాల్లో ముఖ్యంగా ఆ కాలంలో రష్యా రాజధానిగా ఉన్న సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో విస్తృత సన్నాహాలు చేశారు.

సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఇతర చోట్లా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘన విజయం సాధించింది. ఈ సమావేశం మహిళా కార్మికుల సంఘీభావాన్ని మేల్కొల్పే దిశగా వారిని కదిలించడంలోనూ, రాజకీయ పార్టీ పనిలో ప్రయోజనాలను కల్పించేదిగానూ పని చేసింది. మహిళలు వివిధ సాంస్కృతిక-విద్యా సంస్థల, వృత్తిపరమైన సంఘాల కమిటీల సభ్యులుగా ఎన్నికయ్యారు" అని జారు ప్రభుత్వ ఇంటెలిజెన్స్ అధికారి వ్రాశాడు.

1914లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐరోపా వ్యాప్తంగా యుద్ధభేరీల్లా మోగింది. మార్చి 8న రష్యా నుంచి జర్మనీ వరకూ మహిళలు ఈ దినోత్సవాన్ని నిర్బంధాల మధ్య నిర్వహించారు. మొదటి ప్రపంచ యుద్ధంకనుచూపు మేరలో ఉంది. బోల్షెవిక్ పార్టీ ఈ దినోత్సవం కోసం చాలా జాగరూకతతో ఏర్పాట్లు చేసింది. దినోత్సవాన్ని నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడానికి పోలీసులు తిరస్కరించారు. చివరికి సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఒక సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతించారు.

బోల్షెవిక్ మహిళలు మార్చి 8న 'రబోట్‌నిట్సా' (మహిళా కార్మికురాలు) పేరుతో మహిళా పత్రికను ప్రచురించేందుకు ప్రయత్నించారు. ఆ సందర్భంగా పోలీసులు దాడి చేసి 13 మంది ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే హాలిడే కమిటీ సభ్యులను అరెస్టు చేశారు. పోలీసులు తరువాత మిగతా వారి వెంటపడ్డారు. 30 మందికి పైగా ఆ కార్యక్రమ నిర్వాహకులను అరెస్టు చేశారు. అయినప్పటికీ ఇతర కామ్రేడ్స్ ఆ పత్రికను పూర్తి చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున 12 వేల కాపీలను పంపిణీ చేశారు.

ఆ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు జారు ప్రభుత్వం వేలాది మంది పోలీసులను మోహరించింది. అనుమతించిన ఒక్క సమావేశాన్ని కూడా పోలీసులు మూసేశారు. దాంతో కార్మికులు వీధుల్లోకి వచ్చి విప్లవ గీతాలు ఆలపించసాగారు. అందులో పాల్గొన్నవారిని పారదోలేందుకు పోలీసులు కొరడాలను ఉపయోగించారు. అనేక మందిని అరెస్టు చేశారు. జైలులో ఉన్నవారు కూడా మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. మహిళలు నగరంలో చిన్నచిన్న బృందాలుగా ఏర్పడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు రబోట్‌నిట్సాను కొని వీధుల్లో బిగ్గరగా చదివారు. దీన్ని మొత్తం కార్మికవర్గ కార్యక్రమంగా మార్చేందుకు బోల్షెవిక్ మహిళలు కార్మికవర్గ పురుషులను కూడా కూడగట్టారు. ఆరోజు అర్ధరాత్రి మూడు వందల మంది కార్మికులు ట్రోయిట్స్‌కీ బ్రిడ్జి వద్ద గుమిగూడి "మేము మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాం'' అని నినాదాలు చేశారు. పోలీసులు వారిని వెళ్ళగొట్టారు. వారి ఆనందం ఎంతో కాలం నిలవలేదు. నాలుగు నెలల అనంతరం మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది.

నాలుగేళ్ళ పాటు సాగిన ఆ యుద్ధంలో 160 లక్షల మంది మరణించారు. అనేక దేశాల్లోని కార్మికవర్గ పార్టీలు జాతీయ దురభిమానానికి గురయి, యుద్ధానికి మద్దతుగా వైఖరులు తీసుకున్నారు. యుద్ధం పెద్ద ఎత్తున వినాశనాన్ని సృష్టించింది.

ఆ క్లిష్ట పరిస్థితుల్లో కూడా విప్లవాత్మక సోషలిస్టు మహిళలు చేతులు కట్టేసుకొని లేరు. ఒక బోల్షెవిక్ మహిళా నేత ఇనెస్సా అర్మాండ్ సూచన మేరకు క్లారా జట్కిన్ తటస్థ దేశమైన స్విట్జర్లాండ్‌లోని బెర్న్‌లో 1915 మార్చి 26-28 వరకు సోషలిస్ట మహిళల అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. క్లారా జట్కిన్, కృపస్కయా (బోల్షెవిక్ మహిళా నేతల్లో ఒకరు, లెనిన్ సతీమణి), ఇనెస్సాతో సహా ఎనిమిది దేశాల నుంచి దాదాపు 30 మంది ప్రతినిధులు ఆ సదస్సుకు హాజరయ్యారు.

అనేక తీర్మానాలను ఆమోదించిన అనంతరం సదస్సు ముగింపులో ఒక మేనిఫెస్టో - కార్మికవర్గ మహిళలకు - పేరుతో విడుదల చేశారు. "మీ భర్తలెక్కడ? మీ కుమారులు ఎక్కడ?" అని అది ప్రశ్నించింది. "ఈ యుద్ధం వల్ల కార్మికులు పొందబోయేది ఏమీలేదు. వారు అన్నింటిని కోల్పోయారు. తమకు అత్యంత ప్రియమైన ప్రతి ఒక్కదాన్నీ కోల్పోయారు" అని తెలిపింది. మహిళలను కార్యాచరణకు పూనుకోవలసిందిగా, శాంతి కోసం డిమాండ్ చేయాల్సిందిగా పిలుపునిచ్చింది.

ఆ శాంతియుతమైన పిలుపు ఇంకా ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్న బోల్షెవిక్ మహిళలకు ఆనందం కల్గించలేదు. ఏమైతేనేం

తమ దేశాలకు తిరిగి వచ్చిన అనంతరం క్లారా జట్కిన్‌ను, ఫ్రెంచి ప్రతినిధి సివోనానును రాజద్రోహం ఆరోపణలపై అరెస్టు చేశారు.

1915 మార్చి 7 ఆదివారం ఉదయం స్విట్జర్లాండ్‌లో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.

యుద్ధం రష్యాను సర్వనాశనం చేసింది. దాదాపు 20 లక్షల మంది మరణించారు. అంతే సంఖ్యలో యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. దాదాపు పది లక్షల మంది జాడ తెలియకుండా పోయారు. దేశంలో పేదరికం విలయతాండవం చేసింది. రష్యా కార్మికులు తమ పరిస్థితులు దిగజారడాన్ని చవిచూశారు. నిరసనలు సర్వసాధారణమయ్యాయి.

విప్లవకర మహిళలు ఆదర్శప్రాయమైన పాత్రను నిర్వహించారు. 1917 నాటికి రాజధాని పెట్రోగ్రాడ్ (పాత పేరు సెయింట్ పీటర్స్‌బర్గ్)లో 889 మంది మహిళలు రాజకీయ ఖైదీలుగా జైళ్ళకెళ్ళారు.

**'మార్చి 8' కి అసలు మూలం**

ఇంకెలాంటి కన్నీళ్ళు లేవు! ఎలాంటి మౌనం లేదు! పెట్రోగ్రాడ్, శివారు ప్రాంత శ్రామిక మహిళలు కార్యాచరణకు దిగారు! అది 1917 మార్చి 8 (రష్యా అప్పుడు అనుసరిస్తున్న జులియన్ కేలండర్ ప్రకారం అది ఫిబ్రవరి 23) రష్యాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. వైబోర్గ్ ప్రాంతంలోని వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, వారిలో దాదాపు అందరూ మహిళలే సమ్మెకు దిగి, వీధుల్లోకి వచ్చారు.

ఇప్పటి వరకూ అన్ని దేశాల్లోనూ ఆదివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిపిన విషయాన్ని మీరు గుర్తించే ఉంటారు. ఇప్పుడు మొట్టమొదటిసారి ఒక పనిదినం రోజున 1917 మార్చి 8 గురువారంనాడు పెట్రోగ్రాడ్ మహిళా కార్మికులు సమ్మెచేసి వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వారు నగరంలోని ప్రధాన రహదారి నెవ్‌స్కీ ప్రాస్‌పెక్ట్ దిశగా ప్రదర్శన జరిపి కార్మికులను తమతో కలిసిరావల్సిందిగా పిలుపునిచ్చారు. ఖనిజాల ఫ్యాక్టరీల వద్ద వారు హిమగోళాలను, ఖనిజాల ముక్కలను ఫ్యాక్టరీ కిటికీల్లోకి విసురుతూ పురుష కార్మికులను బయటకు రావాలని, సమ్మె చేయాలని, రొట్టె కోసం, యుద్ధాన్ని అంతం చేయాలని తమ గళాలు విప్పాలని కోరారు. యువ కార్మికులు వరదలా రావడం ప్రారంభమైంది. ఏడు వేల ఐదు వందల మంది ఫ్యాక్టరీల నుంచి బయటికి వెల్లువలా వచ్చారు. వారు బయటికి రావడాన్ని చూసిన మహిళలు ఆనందంతో కేరింతలు కొట్టారు. వారి చేయిపట్టి లాగి ప్రధాన రహదారివైపు గుంజారు.

> **"సిగరెట్ ఫ్యాక్టరీకి చెందిన మహిళలు ఒక మెటల్ వర్క్ ప్లాంటులోకి చొచ్చుకుపోయారు. వారి నేతల్లో ఒకరు తన ఛాతీకి ఎరుపు రంగు పట్టీని ధరించి బిగ్గరగా ఇలా ప్రకటించారు : "కామ్రేడ్స్, చర్చలు చాలు! వీధుల్లోకి రండి. మేము రొట్టెను, స్వేచ్ఛను కోరుతున్నాం!" కార్మికులు వారితో చేరారు. ఫుడ్ స్టోర్స్ వద్ద బారులు తీరి నిలబడిన మహిళలు కూడా వారితో చేరారు. వారిలో కొందరు తమ పిల్లలతో సహా వచ్చారు. విద్యార్థులు, కార్యాలయాల ఉద్యోగులు కూడా వారితో చేరారు."**

సిగరెట్ ఫ్యాక్టరీకి చెందిన మహిళలు ఒక మెటల్ వర్క్ ప్లాంటులోకి చొచ్చుకుపోయారు. వారి నేతల్లో ఒకరు తన ఛాతీకి ఎరుపు రంగు పట్టీని ధరించి బిగ్గరగా ఇలా ప్రకటించారు : "కామ్రేడ్స్, చర్చలు చాలు! వీధుల్లోకి రండి. మేము రొట్టెను, స్వేచ్ఛను కోరుతున్నాం!" కార్మికులు వారితో చేరారు. ఫుడ్ స్టోర్స్ వద్ద బారులు తీరి నిలబడిన మహిళలు కూడా వారితో చేరారు. వారిలో కొందరు తమ పిల్లలతో సహా వచ్చారు. విద్యార్థులు, కార్యాలయాల ఉద్యోగులు కూడా వారితో చేరారు.

అనేక ప్రదేశాల్లో పోలీసులతో ఘర్షణలు కూడా జరిగాయి. మహిళలే స్వయంగా నచ్చజెప్పడం ద్వారానో లేక బలవంతంగానో వారిని ఎదుర్కొన్నారు. పోలీసులను పారద్రోలారు. తమకు మద్దతివ్వాల్సిందిగా వారు సైనికులను కూడా కోరారు. 128 వేల మంది ప్రజలు ఆ రోజున ప్రదర్శన జరిపారు. వారు మా పిల్లలకు తిండి పెట్టండి, మేము, సైనికుల భార్యలం యుద్ధం అంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం, ఐక్యత వర్ధిల్లాలి అనే బ్యానర్లను ప్రదర్శించారు. మరొకటి కూడా దర్శనమిచ్చింది. అదేమంటే రాచరికాన్ని కూలదోయండి.

1917 మార్చి8న ఈ వీధుల్లో రష్యా విప్లవం ప్రారంభమయింది. రష్యా చరిత్రలో దీన్ని 'ఫిబ్రవరి విప్లవం'గా పిలుస్తారు. ఎందుకంటే అప్పుడు రష్యా అనుసరించే పాత తరహా జులియన్ కేలండర్ ప్రకారం మార్చి 8 ఫిబ్రవరి 23గా ఉంది. రష్యా విప్లవంలో ఈ కీలకమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవ మార్చి 8వ తేదీకి నిజమైన మూలంగా మారింది.

**కూలిపోయిన రాచరికం**

రెండవ రోజున రెండు లక్షల వేల మంది వీధుల్లో ప్రదర్శన జరిపారు.

సార్వత్రిక సమ్మెలో భాగంగా బోల్షెవిక్కులు రవాణా వ్యవస్థను పూర్తిగా స్తంభింపజేశారు. కాకసస్ ప్రాంతానికి చెందిన ఒక బోల్షెవిక్, రబోట్‌నిట్సా బృందంలో భాగమైన నైనా అజడ్‌జనోవా వీధుల్లోకి వెళ్ళారు. ఆమె ట్రామ్ కార్ వెళ్ళే పట్టా మధ్య నిలబడ్డారు. దాని వేగం తగ్గిస్తున్న సూచనలు కన్పించనప్పటికీ ఆమె తన స్థానం నుంచి కదల లేదు. కానీ ట్రామ్ ఆమెకు చాలా దగ్గరగా వచ్చి ఆగిపోయింది. ఆమె కొన్ని క్షణాల పాటు భయభ్రాంతులకు లోనయ్యారు. కానీ వెంటనే తెప్పరిల్లారు. అందులోకి ఎక్కి అజడ్‌జనోవా డ్రైవర్ నుంచి తాళాలు తీసుకున్నారు. రష్యాను స్తంభింపజేసేందుకు, విప్లవాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు ఇలాంటి చర్యలు జరిగాయి. మార్చి 10 నాటికి పెట్రోగ్రాడ్ పూర్తిగా మూతబడింది.

సైన్యం వందలాది మంది నాయకులను –మహిళలు, పురుషులను– అరెస్టు చేసింది. నిరసనకారులపై సైన్యం కాల్పులు జరిపింది. అందులో నూట అరవైతొమ్మిది మంది మరణించారు. వెయ్యి మంది గాయపడ్డారు. ఈ క్రూరత్వంతో ఆగ్రహించి సైన్యంలోని ఒక సెక్షన్ తరువాత మరొకటిగా ప్రజలలో చేరడం ప్రారంభించింది. వారిని ఆపేందుకు ప్రయత్నించిన పోలీసులను వారు అరెస్టు చేశారు. నగర సైన్యంలోని నాల్గింట మూడు వంతుల మంది – 66 వేల మంది సైనికులు– తమ తుపాకులతో సహా విప్లవంలో చేరిపోయారు. చరిత్రాత్మక 'పెట్రోగ్రాడ్ సోవియట్ ఆఫ్ వర్కర్స్ అండ్ సోల్జర్స్ డిప్యూటీస్' ఏర్పాటయింది. మార్చి 16 నాటికి జార్‌ను కూల్చివేశారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నుంచి ప్రారంభమైన విప్లవం జారు పాలనను కూల్చిన వైనం ఇది.

**ప్రపంచ తొలి సోషలిస్టు విప్లవం:**

> **"సోషలిస్టు రష్యా రాజ్య వ్యవహారాల్లో బాధ్యతాయుతమైన స్థానాల్లోకి మహిళలను నియమించింది. కొల్లంతాయ్ ప్రజా వ్యవహారాల మంత్రిగా నియమితులయ్యారు. మరో మూడు రోజుల్లోనే అంటే నవంబర్ 11న ఎనిమిది గంటల పని దినం, కల్పిస్తూ మరో డిక్రీ వెలువడింది. ప్రపంచ తొలి కార్మిక రాజ్యం మహిళలకు మొట్టమొదటి సారి ఓటు హక్కు కల్పించింది. ఇంగ్లాండు, అమెరికాల కంటే ముందే మహిళలకు ఈ హక్కును కల్పించిన అది పెద్ద దేశంగా రష్యా మారింది."**

### మహిళలకు హక్కులు

ఏక వ్యక్తి పాలన ఓడిపోయింది. కానీ బూర్జువా శక్తుల నేతృత్వంలోని నూతన ప్రభుత్వం ప్రజలను భంగపాటుకు గురిచేసింది. ముఖ్యమైన సమస్యలైన యుద్ధం, ఆహారం, భూమికి సంబంధించి అది ఏమాత్రం దృష్టి పెట్టలేదు.

లెనిన్ ఏప్రిల్‌లో రష్యాకు వచ్చారు. అధికారమంతా సోవియట్‌లకే అనే లెనిన్ నినాదం కార్మికుల్లో మార్మోగింది. సైనికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీధుల్లో సాయుధ ప్రదర్శనలు జరిపారు. ఈలోగా ఆహార కొరత వచ్చింది. ధరలు పెరిగిపోయాయి. కష్టించే రైతులు పెద్ద భూస్వాముల భూములను స్వాధీనం చేసుకోవడం ప్రారంభించారు. ప్రభుత్వం ఆందోళనలను అణచివేసేందుకు ప్రయత్నించింది. ఈ పరిణామాలతో ఆగ్రహించిన కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఐదు లక్షల మందికి పైగా కార్మికులు, సైనికులు పెట్రోగ్రాడ్‌లో ప్రదర్శన జరిపారు.

ప్రభుత్వం జార్ చక్రవర్తి భాషనే మాట్లాడింది. యుద్ధ రంగం నుంచి వెనక్కు తెచ్చిన సైనికులు ప్రదర్శకులపై కాల్పులు జరిపారు. దాదాపు నాలుగు వందల మంది మరణించడం, గాయపడటం జరిగింది. ఆందోళనకు కొంత విరామం ఏర్పడింది. బోల్షెవిక్కులు చెప్పిందే నిజమని పెట్రోగ్రాడ్ సోవియట్ పేర్కొంది. రష్యా విప్లవపు సమూల మార్పు దశ ఆరంభమైంది.

ప్రపంచపు తొలి సోషలిస్టు విప్లవం మొదలయింది. ఎర్ర సైనికులు (కార్మిక సేనలు), సైనికులు, నావికులు 1917 నవంబర్7న ముఖ్యమైన ప్రభుత్వ సంస్థలన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. ఆ మరునటి రోజు కార్మికులు, రైతులు అధికారాన్ని చేపట్టినట్లు లెనిన్ ప్రకటించారు. సోషలిస్టు రష్యా విజయ గమనం ప్రారంభమైంది.

అదే రోజు అంటే మార్చి 8 సంధ్యా సమయంలోనే యుద్ధం ముగిసిందనే తొలి డిక్రీ (చట్టం) వెలువడింది. స్త్రీపురుష బేధం లేకుండా దున్నే వారికే భూమి అనే రెండవ డిక్రీ వెలువడింది. లెనిన్ అధ్యక్షతన కార్మిక, కర్షక ప్రభుత్వం ఏర్పాటవుతున్నట్టుగా సోవియట్‌ల కాంగ్రెస్ మరో తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్య వ్యవహారాల్లో బాధ్యతాయుతమైన స్థానాల్లోకి మహిళలు ప్రవేశించారు. ఉదాహరణకు కొల్లంతాయ్ ప్రజా వ్యవహారాల మంత్రిగా నియమితులయ్యారు. మరో మూడు రోజుల్లోనే అంటే నవంబర్ 11న ఎనిమిది గంటల పని దినం, వారంలో ఒకరోజు సెలవు కల్పిస్తూ మరో డిక్రీ వెలువడింది.

ప్రపంచ తొలి కార్మిక రాజ్యం మహిళలకు మొట్టమొదటి సారి ఓటు హక్కు కల్పించింది. ఇంగ్లాండు, అమెరికాల కంటే ముందే మహిళలకు ఈ హక్కును కల్పించిన అది పెద్ద దేశంగా రష్యా మారింది.

వివిధ చట్టాలు, ఉత్తర్వుల ద్వారా సోవియట్ ఈ దిగువ డిక్రీలను విడుదల చేసింది.

– సమాన పనికి సమాన వేతనం, ఎలాంటి లింగ వివక్ష లేకుండా పనిచేసేందుకు సమాన హక్కు.

– గర్భిణీ స్త్రీలకు ప్రసవానికి ముందు ఎనిమిది వారాలు, ప్రసవానంతరం ఎనిమిది వారాలు వేతనంతో కూడిన సెలవు. తమ పిల్లలకు పాలిచ్చేందుకు ప్రతి మూడు గంటలకొకసారి కనీసం అరగంట విరామం. రాత్రిపూట పని, అదనపు పని నుంచి మినహాయింపు, ప్రసవానికి ముందు, తరువాత నగదు అలవెన్సుతోపాటు రక్షణ.

– వివాహాల రిజిస్ట్రేషన్, విడాకుల మంజూరుకు సంబంధించి చర్చికున్న అధికారాన్ని రద్దుచేయడం. ప్రభుత్వ రిజిస్ట్రారు వద్ద రిజష్టరు చేసుకున్న వివాహానికి మాత్రమే చెల్లుబాటు ఉంటుంది. విడాకులు మంజూరు చేసే అధికారం కేవలం కోర్టుకు మాత్రమే ఉంటుంది. విడాకుల చట్టాన్ని సులభతరం చేయడం.

– "చట్టబద్ధమైన", "అక్రమ" సంతానం మధ్య ఉన్న తేడాను తొలగించి దాన్ని చాలా జాగరూకతతో కూడిన పదం "రిజిష్టరు వివాహం చేసుకొనని తల్లిదండ్రుల పిల్లలు" అనే పదాన్ని ఉపయోగించడం. తద్వారా తాము వివాహం చేసుకోని పురుషులు తమ పిల్లల బాధ్యతను చూసేలా మహిళలు అధికారం పొందగలుగుతారు.

– పిల్లలందరికీ 18 సంవత్సరాలు వచ్చే వరకూ తల్లిదండ్రులే బాధ్యత వహించేలా వారికి హక్కు కల్పించడం.

– గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయడం, దానికి ఉచిత, భద్రతతో కూడిన వైద్య సహాయం అందేలా గ్యారంటీ ఇవ్వడం.

– స్వలింగ సంపర్కం చర్యలను, ఇతర పరస్పర అంగీకారంతో జరిగే లైంగిక కార్యకలాపాలను నేరపూరితం కావని నిర్ధారించడం.

– "లైంగిక వ్యవహారాల్లో, వాటిలో ఎవరూ గాయపడనంత వరకూ, ఎవరి ప్రయోజనాల దురాక్రమణ జరగనంత వరకూ రాజ్యం, సమాజం ఏ విధంగానూ జోక్యం చేసుకోరాదు" అనే సూత్రాన్ని ప్రకటించారు.

మహిళల స్వేచ్ఛకు సంబంధించి సోవియట్ రికార్డును గురించి 1919లో లెనిన్ ఇలా వ్రాశారు :

"మహిళల పరిస్థితినే తీసుకుందాం. ఈ రంగంలో మనం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే మనం చేసిన దానిలో వందల వంతు కూడా ప్రపంచంలోని ఏ ఒక్క దేశంగానీ, ఎంతో అభివృద్ధి చెందినట్లు చెప్పుకుంటున్న బూర్జువా రిపబ్లిక్ గానీ అనేక దశాబ్దాల్లో కూడా చేయలేదు. అన్ని పౌర సమాజాల్లో ఉన్న, బూర్జువా, పెట్టుబడిదారీ విధానం సిగ్గుపడేలా మహిళలను అసమాన స్థితిలో ఉంచిన, విడాకులను తిరస్కరిస్తున్న, దాని కోసం ఏర్పాటుచేసిన హేయమైన నిబంధనలు విధించిన, వివాహేతరంగా జన్మించిన పిల్లల గుర్తింపును తిరస్కరించే, వారి తండ్రుల అన్వేషణ జరిపేందుకు తిరస్కరించే అనేక ధూర్త చట్టాలను పునాది స్థాయి నుంచే తొలగించాం. ఈ రంగంలో మనం సాధించిన దానికి గర్వపడేందుకు మనకు వెయ్యి రెట్ల హక్కుంది."అయినప్పటికీ చేయగలిగినంత చేయలేదనే లెనిన్

*(మిగతా 34వ పేజీలో)*

ఈ మాసం ప్రత్యేకం

# విద్యావేత్తల మౌనం మరింత ప్రమాదకరం



రచయిత ప్రపంచంలో అత్యంత ప్రతిభావంతురాలైన చరిత్ర పరిశోధకులు. ప్రాచీన భారత చరిత్ర పరిశోధనలో ఆమె ప్రసంశనీయమైన కృషి చేశారు. 1961 ప్రచురితమైన ఆమె గ్రంథం 'అశోకుడు, మౌర్య సామ్రాజ్య పతనం' తరువాత ఆమె అనేక గ్రంథాలు రాశారు.

**మానవ పరిణామంలో ప్రశ్న పాత్ర గురించీ, యూరప్ చరిత్రలో, భారత చరిత్రలో ప్రశ్నించే సంప్రదాయపు పాత్ర గురించీ రొమిలా థాపర్ ఉపన్యాసంలోని రెండవ**

**రొమిలా థాపర్**

ఇవాళ మనకు విభిన్న వృత్తులలో ప్రత్యేక నైపుణ్యం సాధించినవారున్నారు. కాని వారిలో అత్యధికులు తమ ప్రత్యేక విభాగానికి బైట ప్రపంచంలో ఏమి జరుగుతన్నదో పట్టించుకో వడం లేదు. వీరు ప్రజాహిత మేధావుల స్థానాన్ని ఆక్రమిస్తున్నారని కూడ వింటున్నాం. కాని ఈ ప్రత్యేక నిపుణులూ, ప్రజాహిత మేధావులూ ఒకటి కాదు. ఉదాహరణకు, గతంలో కూడ లెక్కలేనంత మంది విద్యావేత్తలు ఉండేవారు. కాని వారిలో చాలమంది అధికారా న్ని ఎదుర్కోవడానికి , కనీసం ఆ అధికారం స్వేచ్ఛాలోచనా మార్గాన్ని అడ్డుకుంటున్నప్పుడు కూడ సిద్ధపడలేదు. వారు తమ జ్ఞాన సముపార్జ నా క్రమాన్ని నిరాటంకంగా కొనసాగించదలచు కోవడమా, లేక అధికారం ఆజ్ఞాపిస్తే వారు తమ జ్ఞానాన్ని కూడ వదిలేయడానికి సిద్ధంగా ఉండడం ఇందుకు కారణమా?

ప్రజాహిత మేధావిని నిర్వచిస్తూ చాల రచనలే వచ్చాయి. ఆ పేరుతో పిలవాలంటే ఒక వ్యక్తి అధికారంలో ఉన్నవారి నుంచి స్వతంత్రమైన వైఖరి తీసుకోవాలి. తద్వారా ఆ భావాలను ఎవరు ప్రచారం చేస్తున్నారనే దానితో సంబంధం లేకుండా చర్చనీయ అంశాలను లేవనెత్తడానికి ఆ వ్యక్తికి అవకాశం దొరుకు తుంది. హేతుబద్ధ విమర్శ ప్రధానమైన నాం దిగా ఉంటుంది. ప్రజాహిత మేధావి వీలయి నంత వరకు స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరిస్తు న్నాడని ఇతరులు అనుకునేలా ఉండాలి.

సుప్రసిద్ధమైన వృత్తి నిపుణుల స్థాయి ఉంటే స్వతంత్ర ప్రతిపత్తి నెరపడం కొంత వరకు సులభమవుతుంది. ఇవాళ్టి ప్రజాహిత మేధావికి ఆ స్థాయితో పాటు అదే సమయంలో పౌరుల హక్కులు ఏమిటనే విషయంలోనూ, ప్రత్యేకించి సామాజిక న్యాయ అంశాలలోనూ అభినివేశం ఉండడం అవసరం. అంతేకాదు, ప్రజా సంబంధ వ్యవహారాలను లేవనెత్తే సంసిద్ధత కూడ ఉండాలి

సమాజం తరపున మాట్లాడడమే ఒక రక మైన నైతిక అధికారాన్ని కలిగిస్తుంది. విశాలమైన వృత్తి నైపుణ్య గౌరవాన్నీ, సమాజం పట్ల పట్టిం పునూ కలగలపడమే కొన్నిసార్లు ఆ వ్యక్తికి నైతిక అధికారాన్ని సంతరించి పెడుతుంది. అదే ప్రజా మద్ద తును సమకూరుస్తుంది.వృత్తిపరమైన నిపుణులకు, విద్యావేత్తలకు ఒక మానసిక ధోరణిలాగానే స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలి. అటువంటి వ్యక్తులు విశాలమైన సమాజపు సమస్యల గురించి ప్రత్యామయ్నాయ మార్గాలలో ఆలోచించడం ఎట్లాగో సూచిస్తారు. ఈ పని వారు మాత్రమే చేస్తారని కాదు. ఆ ఆలోచన హేతుబద్ధ తార్కిక విశ్లేషణ నుంచి రూపొందు తుంది. అయినా, ఇవాళ విద్యావేత్తలు స్థూలంగా ప్రత్యామ్నాయం అనేదాన్ని ప్రకటించే హక్కును సమర్థించడానికి కూడా సంకోచిస్తున్నారు. ఎంత సున్నితంగా వ్యక్తీకరించిన హేతుబద్ధ వ్యాఖ్యా నాలనైనా సమర్థించడం గురించి చెప్పనే అక్కర లేదు. ఇవాళ ఎంత సులభంగా పుస్తకాలను నిషేధిస్తున్నారో, దుకాణాల నుంచి ఉపసం హరించి ధ్వంసం చేస్తున్నారో, పుస్తకాలను తగుల బెట్టమని పిలుపులు ఇస్తున్నారో, మత, రాజకీయ ఒత్తిడులతో, రాజ్యం జోక్యంతో పాఠ్య ప్రణాళి కలను మారుస్తున్నారో చూస్తేనే మన విద్యావేత్త లు ఎంత సంక్షోభంలో ఉన్నారో అర్థమవు తుంది. పేరుపొందిన ప్రచురణకర్తల వెన్నుముు కలు కూడ పక్షవాతానికి గురవుతున్నాయి. ఇటు వంటి చర్యలు జరిగిపోతుంటే చాలా మంది విద్యావేత్తలలో, వృత్తినిపుణులలో అంత తక్కువ ప్రతిస్పందన కనబడుతున్నదెందుకు?, ఈ పనులన్నీ చేస్తూ రెచ్చగొడుతున్నవారు రాజకీయ అధికారపు అండ ఉన్నవారనే భయం అని సాధార ణంగా వినబడే సమాధానం. అదొక్కటే సమా ధానమా?

గత కొన్ని దశాబ్దాలలో ఉదారవాద స్థలం కుంచించుకు పోతున్నదని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు. ఒకప్పుడు అది జరగకుండా పోరాడి అడ్డుకున్నాం. ఇప్పుడది మళ్ళీ మనమీదకి వస్తున్నది. సాంప్రదాయిక అధికారానికి ప్రాతినిధ్యం వహించేవారిని, ప్రత్యేకించి వారు న్యాయాన్ని పాతిపెట్టేవారయి నప్పుడు, ప్రశ్నిం చడం, బాధ్యతాయుతంగా ప్రవర్తించమని అడగడం పదేపదే చేయవలసిన పనులు. కొత్తగా వచ్చిన సోషల్ మీడియా స్వేచ్ఛా స్థలమని అంటుంటారు. అది కొంత వరకు నిజమే. కాని అక్కడ కూడా మత కార్యకలాపాల పైననో, సమకాలీన రాజకీయాల పైననో విమర్శనాత్మక వాఖ్యలను పంచుకుంటే తమ మీద చర్యలు జరుగుతాయేమో అని భయపడే స్థితి వచ్చింది. మరీ ముఖ్యంగా మత అస్థిత్వాలకూ, వాటి రాజకీయాలకూ సంబంధించిన విషయాలలో కొన్ని నిర్దిష్ట మతాల గురించి అర్థరహితమైన పుక్కిటి పురాణాలతో ప్రచారాలు జరుగుతున్నాయి. వీటితో మనం నేరుగా తలపడడం లేదు.

> “ ప్రజాహిత మేధావి పతనానికి చాలా కారణాలున్నాయి. నేనిక్కడ కొన్ని మాత్రమే ప్రస్తావించగలను. అన్నిటికన్నా ఎక్కువ కనబడేదీ, కాని అతి తక్కువగా ఆమోదించబడేది నయా ఉదరవాద సంస్కృతి వల్ల తలెత్తిన అభద్రత. ఉద్యోగాలు అంతకంతకూ ఎక్కువ పోటీమయం అయిపోవడం మానవ సంబంధాల పట్ల విశ్వా సం తరిగిపోవడానికి దారితీస్తున్నది. సంపదలో అసహ్యకరమైన అంతరాలు ఆ దురాక్రమణలను మరింత పెంచుతున్నాయి. ”

**మతం పేరుతో చర్యలు**

ఇటువంటి ప్రశ్నలు అడగడమంటే మత ఉద్దేశాలను ప్రకటిస్తూ తమ అధికారాన్ని మతేతర లక్ష్యాల కోసం వినియోగించే సంస్థల పట్ల, వ్యవస్థల పట్ల విమర్శనాత్మకంగా ఉండడమే. ఆ సంస్థలూ, వ్యవస్థలూ తమ చర్యల ను సమర్థించుకోవడానికి వ్యవస్థీకృత మత నియమ నిబంధనలను చూపెడుతూ ఉంటాయి. ఆ నియమ నిబంధనలు ఇటీవల కనిపెట్టినవి కూడ కావచ్చు. వారి చర్యలు హత్యలకూ, అత్యా చారాలకూ, విధ్వంసానికి సంబంధించినవి కూడ కావచ్చు. ఆ సంస్థలతో సంబంధం లేని వారు మత విశ్వాసాలూ విలువలూ ఎటువంటి హింసనూ ప్రబోధించవని చెపుతూ ఉంటారు. కాని అసలు విషయం అది కాదు అన్ని మతాలూ సద్గుణాలనూ, మానవ విలువలనూ ప్రకటిస్తాయన్నమాట నిజమే. కాని ఇవాళ సవాలు ఎదుర్కొంటున్నది ఆ విలువలు కావు. మతం పేరు మీద పనిచేసే ఈ సంస్థలు ఏ నమ్మకాలతో ఉన్నాయి, ఏ చర్యలకు పాల్పడుతున్నాయి అనేది ప్రశ్న. వారి చర్యలు అన్ని సమయాల్లోనూ మతం ప్రబోధించే విలువలకు అనుగుణంగా ఉండడం లేదు. హిందూ మతంతో, ఇస్లాంతో, సిక్కు మతంతో తమను తాము ముడివేసుకుని, హింసనూ భయోత్పాతాన్నీ పెచ్చరిల్లజేయడానికి ఎంతమాత్రం సందేహించని అటువంటి సంస్థలు మనకు సుపరిచితమే. మతం పేరు మీద మాట్లాడుతున్నప్పటికీ, చట్టానికి భంగకరంగా ప్రవర్తిస్తున్న ఇటువంటి వారి మీద చట్టాన్ని ప్రయోగించాలని అడగగలమా? అటువంటి చర్యలను ఖండించడం, శిక్షించడం అవసరమే. కాని దానితో ఆగిపోవడానికి వీలులేదు. మతాన్ని పరిరక్షించడమనే పేరు మీద అటువంటి చర్యలు ఎందుకు జరుగుతున్నాయో అర్థం చేసుకోవలసి ఉంది. వాటికి ఎలా ముగింపు పలకగలమో ఆలోచించవలసి ఉంది. మతంతో తమను తాము ముడివేసుకునే ఆస్తికులు ఇటువంటి చర్యలను ఆమోదిస్తారా? ఆమోదించకపోతే తమ మత అస్తిత్వాన్ని వాడుకుంటూ అటువంటి హింసా బీభత్స చర్యలకు పాల్పడుతున్న వారి నుంచి తమను తాము దూరం చేసుకుని, తమ మత విలువలను పరిరక్షించుకోవడం వారి బాధ్యత కాదా?

ప్రజాహిత మేధావి పతనానికి చాలా కారణాలున్నాయి. నేనిక్కడ కొన్ని మాత్రమే ప్రస్తావించగలను. అన్నిటికన్నా ఎక్కువ కనబడేదీ, కాని అతి తక్కువగా ఆమోదించబడేది నయా ఉదరవాద సంస్కృతి వల్ల తలెత్తిన అభద్రత. ఉద్యోగాలు అంతకంతకూ ఎక్కువ పోటీమయం అయిపోవడం మానవ సంబంధాల పట్ల విశ్వాసం తరిగిపోవడానికి దారితీస్తున్నది. సంపదలో అసహ్యకరమైన అంతరాలు ఆ దురాక్రమణలను మరింత పెంచుతున్నాయి. ఆడంబరమైన ప్రదర్శ నలే అమోదయోగ్యమని చెప్పే కాకి బంగారమే విలువలకు ప్రమాణం అవుతున్నది. అవినీతిని అతి సులభంగా అంగీకరించడం సర్వసాధారణ మైపోయింది. ధనికులు ఆడంబరంగా పూజించే కొత్త దేవతగా డబ్బు అవతరించింది. మిగిలిన వాళ్లందరూ అది బొట్లు బొట్లుగా ఎప్పుడు జారిపడు తుందా అని ఆదుర్దాగా వేచి చూస్తున్నారు. సమానత్వం కోరుకునే హక్కు ఉందనే సంతో షానికీ, కొత్తగా రూపొందుతున్న కుల, ధన అధికారపు రూపాల వల్ల ఆ హక్కు కాలరాయ బడడానికీ మధ్య ఘర్షణ సాగుతున్నది.

ఈ నయా–ఉదారవాద సంస్కృతినీ, ఆర్థిక వ్యవస్థనూ సులభంగా మార్చడం సాధ్యం కాదు. కాని వాటి దుష్పరిణామాలను తగ్గించవచ్చు. కాకపోతే ఆ పని జరగాలంటే, సమాజపు వనరుల మీద పౌరులందరికీ హక్కులు ఉన్నాయనీ, సంక్షేమం కోసం సామాజిక న్యాయం కోసం అడిగే హక్కు ప్రజలకు ఉందనీ, ఆ హక్కుల పునాది పైననే సమాజం నిర్మాణం కావాలనీ మనకు స్పష్టత ఉండాలి. నిజానికి స్వాతంత్ర్య పోరాట సమయంలో, మన జాతి రాజ్యం నిర్మాణమవుతున్న సందర్భంలో ఈ అవగాహనే ఉండింది. పౌరులందరికీ సైద్ధాంతికంగా మాత్రమే కాక, వాస్తవంలో సమానహ క్కులు ఉండే సమాజాన్ని నిర్మించడం ఎలా అని 1960లలో, 1970లలో జరిగిన వాదనలు నాకింకా గుర్తున్నాయి. ఒక చలనశీల సమాజం లో లాగ, మన సమాజంలో కూడ అటువంటి చర్చలు కొనసాగవలసి ఉంటుంది. ప్రశ్నలు లేవనెత్తవలసి ఉంటుంది. అందుకు మనం ప్రజాహిత మేధావుల దగ్గరికి వెళ్లక తప్పదు. వారిని ముందుకు తేక తప్పదు. అయితే దాని కన్నా ముఖ్యంగా మనకు అటువంటి ప్రశ్నలు అడగడం అవసరమని భావించే ప్రజా బాహుళ్యం కూడా కావాలి.

మరి, ఏమి చర్చించాలో, ఎందుకు చర్చించాలో అవగాహన ఉన్న ప్రజాబాహుళ్యాన్ని ఎలా తయారు చేయగలం? విమర్శనాత్మక హేతుబద్ధతతో లేవనెత్తే ప్రశ్నలకు ప్రతిస్పందించే ప్రజాబాహుళ్యాన్ని ఎలా తయారు చేయగలం? ప్రతి స్పందన అంటే ఏది సూచిస్తే దాన్ని యథా లాపంగా ఆమోదించడం అని కాదు. కాని కనీసం ప్రత్యామ్నాయ భావాలను చర్చకు పెట్టాలి. పరిష్కారాలను సూచించాలి. ఇది జరగాలంటే మొట్టమొదట విద్యావంతులైన ప్రజాబాహుళ్యం ఉండాలి. ఆ ప్రజాబాహుళ్యం ప్రజాహిత మేధావుల పాత్రను అంగీకరించేది మాత్రమే కాకూడదు. వారి అవసరాన్ని గుర్తిం చేదిగా ఉండాలి.

**మనకు మనం విద్యావంతులం కావడం**

విద్యావంతులైన ప్రజాబాహుళ్యంగా మారాలంటే మనకు మనం ఎటువంటి విద్యా శిక్షణ పొందాలి? ఈ ప్రశ్న ఇటు ఇభిన్న శాఖలలోని వృత్తి నిపుణులకూ, అటు ఎందరో ప్రజాహిత మేధావులకూ సంబంధించినది. ఈ ఇద్దరూ కూడ తమ ప్రత్యామ్నాయ అధికారాన్ని తమ వృత్తిపరమైన స్థాయి నుంచే పొందుతారు. ఇవాళ మనకు మనం విద్యాశిక్షణ పొందడానికి ప్రధానంగా రెండు వనరులున్నాయి. మొదటిది. మౌఖిక రూపంగా అసంఘటిత దృశ్య శ్రవణ మాధ్యమాలు. రెండవది క్రమబద్ధమైన విద్యా సంస్థల వ్యవస్థ.

ఈ రెండింటికీ మధ్యంతరంగా ఉన్నది ఇంటర్నెట్. మిగిలిన రెండింటి లాగానే ప్రస్తుతం దీని ప్రభావ పరిధి కూడా మొత్తం సమాజానికీ విస్తరించినది కాదు. టివి ఛానళ్ళు అరుదైన మినహాయింపులతో ఒకదాన్నుండి మరొక ఛానల్‌కు కుప్పిగంతులు వేస్తుంటారు. ప్రతి ఒక్క విషయాన్ని, అది ఎంత అసంగతం గానైనా సరే, ప్రస్తుత రాజకీయ పార్టీ ప్రతినిధు లతో నిండిపోయేలా చూస్తున్నారు. ఆ రాజకీయ పార్టీల ప్రచారార్భాటం కింద నిజమైన చర్చ అణగిపోతున్నది. ఆ పార్టీ ప్రతినిధులు ప్రకటనల వెనుక వాస్తవమేమిటో పరిశోధించడానికి ఏ ఒక్క కార్యక్రమమూ ప్రయత్నించదు. టెలివిజన్ మీద ఒక ప్రత్యామ్నాయ ఛానల్ అవకాశమే లేదా అని నాకు ఆందోళన కలుగుతున్నది. ఒకవేళ అందుకు తగిన ఆర్థిక వనరులు సమకూ ర్చడం కష్టమైతే కనీసం వ్యాపార లాభాల మీద మాత్రమే దృష్టి లేని ఒక రేడియో ప్రసార కేంద్రమైన సాధ్యం కాదా అనుకుంటున్నాను. ప్రత్యామ్నాయ భావాలను పరిష్కారాలనూ అన్వేషించడాన్ని ప్రోత్సహించే వేదిక, ఒకే ఒక్క బైట్‌ను దాటి అన్వేషించే వేదిక, విమర్శనాత్మక విచారణ సాగించాలనే ప్రేరణ ఉన్న వేదిక సాధ్యం కాదా? మరుసటి ఎన్నికల ప్రయోజ నాలు అనే క్షణికమైన ఆసక్తిని మించి, సమాజం పట్ల ఆసక్తి గల వారి గళాన్ని వినిపించే వేదికను ఎట్లా ఏర్పాటు చేయగలం? అటువంటి వేదిక భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నవారెవరు?

ఇక మరొక విద్యా శిక్షణల వనరు ఉంది. అది క్రమబద్ధమైన విద్యారంగం దీన్ని రెండు స్థాయిలలో చూడవలసి ఉంది. మొదటిది విద్య పాఠ్య ప్రణాళికల సారాంశం. రెండవది. విద్యా సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి. విద్య క్రమ క్రమంగా విద్యావేత్తల చేతినుంచి దూరమవుతూ రాజకీయవేత్తల, రాజకీయ సంస్థల చేతుల్లోకి చేరుతున్నది. రాజకీయ సంస్థలు తమను తాము సాంస్కృతిక మత సంస్థలుగా చెప్పు కుంటున్నాయి. ఇవాల్టి రాజకీయవేత్తలు మేధావులతో సంబం ధాలంటూ పెట్టుకుంటే ఎటువంటి సంబంధాలు పెట్టుకుంటున్నారనేది అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

ఒక వ్యక్తిని విశ్లేషణాత్మక, తార్కిక, స్వతం త్ర పద్ధతుల్లో ఆలోచించేలా తయారు చేయడమే ఆదర్శవంతమైన విద్యాశిక్షణ సారాంశం కావా లి. విద్యాశిక్షణ వ్యక్తికి సృజనాత్మక ఆలోచన నివ్వాలని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. విద్యా శిక్షణ పొందిన వ్యక్తి కేవలం హేతుబద్ధ ఆలో

> **“ విద్యా శిక్షణలో మొట్టమొదటి అడుగు అప్పటికి ఉనికిలో ఉన్న జ్ఞానం గురించి సమాచారాన్ని అందించడం. ఆ తర్వాతి అడుగు ఆ ఉన్న జ్ఞానం స్థానంలో విద్యార్జనా క్రమం ద్వారా కొత్త, మెరుగైన జ్ఞానాన్ని చేర్చవలసిన అవసరం ఉందా అని అంచనావేయడం. ఇవాళ ఉన్న విద్యావ్యవస్థ చాల పాఠశాలల్లో మొదటి అడుగుకే చేరడం లేదు. ”**

చనా శక్తిని ఉపయోగించాలి. సాంకేతిక పరి జ్ఞాన రూపంలో తనకు అందుతున్న జ్ఞానానికి ఒక నిర్దిష్ట నేపథ్యం ఉన్నదనీ, ఆ నేపథ్యమే ఆ జ్ఞానాన్ని ఉత్పత్తి చేసి, దాన్ని పెంచి పోషిస్తుందనే వాస్తవాన్ని గ్రహించాలి. జ్ఞానం శూన్యం నుంచి ఊడిపడదు. ఇరవయ్యో శతాబ్దిలోని విశిష్ట సాంకేతిక అన్వేషణలు ఆ శతాబ్దిలో మాత్రమే జరగడానికి అవకాశం ఉంది. ఆ అన్వేషణలు మూడు వేల సంవత్సరాల క్రితం సాంకేతిక, అనుబంధ జ్ఞానం లేకుండా వెలువడడానికి అవకాశం లేదు. ఏ శాస్త్రీయ అన్వేషణకైనా సుదీర్ఘకాలం పడుతుంది. విజ్ఞానశాస్త్ర చరిత్ర కారులు ఆ సుదీర్ఘకాలం ఎలా పట్టిందో ఆధారాలతో రుజువు చేస్తారు. ఒక అన్వేషణను సాధ్యం చేసిన సాంకేతిక పరిజ్ఞానమూ, జ్ఞాన మూ చరిత్రలోని ఒకానొక ప్రత్యేక సందర్భంలో ఎలా తలెత్తాయో, ఎలా పురోగమించాయో చూపుతారు.

### శాస్త్ర విజ్ఞాన పాత్ర

మన సమాజంలో విజ్ఞానశాస్త్రం పురోగ మించిందని మనం చెప్పుకోదలచుకుంటే గతంలో జ్ఞానస్థాయిలోనూ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అన్వయ స్థాయిలోనూ ఆ విజ్ఞాన శాస్త్రం నిర్వహించిన పాత్ర ఏమిటో వెలికితీయవలసి ఉంటుంది. ఇరవయో శతాబ్ది అన్వేషణలు వేల సంవత్సరాల క్రితం ప్రాచీన భారతదేశంలోనే ఉన్నాయని గొప్పలు చెప్పుకునే బదులు, అప్పుడు మన దగ్గర ఉండిన విజ్ఞాన శాస్త్రపు, సాంకేతిక పరిజ్ఞానపు స్వభావం ఏమిటో పరిశోధించవలసి ఉంటుంది. మన చరిత్ర క్రమంలో ఉన్నదని కచ్చితమైన ఆధారాలున్న విజ్ఞాన శాస్త్రం ఏమిటో, సాంకేతిక పరిజ్ఞానం ఏమిటో, వాటితో మనం ఏమి చేశామో పరిశోధించవలసి ఉంటుంది.

విద్యా శిక్షణలో మొట్టమొదటి అడుగు అప్పటికి ఉనికిలో ఉన్న జ్ఞానం గురించి సమాచారాన్ని అందించడం. ఆ తర్వాతి అడుగు ఆ ఉన్న జ్ఞానం స్థానంలో విద్యార్జనాక్రమం ద్వారా కొత్త, మెరుగైన జ్ఞానాన్ని చేర్చవలసిన అవసరం ఉందా అని అంచనావేయడం. ఇవాళ ఉన్న విద్యావ్యవస్థ చాల పాఠశాలల్లో మొదటి అడుగుకే చేరడం లేదు. కావలసిన పాఠశాలల కన్నా అతి తక్కువ పాఠశాలలు ఉండడం, ఉన్నవి కూడా దారుణమైన స్థితిలో ఉండడం బహుశా ఉద్దేశపూర్వక విధానమేమో అని కొందరు అనుమానిస్తున్నారు. పౌరులందరూ అక్షరాస్యులు మాత్రమే కాక విద్యావంతులు కూడ అయితే తమకు ప్రమాదమని పాలకులు భావిస్తున్నందువల్లనే ఈ విధానాన్ని కొనసాగి స్తున్నారని అనుమానిస్తున్నారు. గత అర్ధ శతాబ్దంలో పాఠశాలలో చేరడానికైనా తగిన విధంగా జ్ఞానం అందించలేక పోవడంతో మనం ఒక అర్థరహితమైన స్థితికి చేరాం. అయి నా మనం మరిన్ని విశ్వవిద్యాలయాలు, ఐఐటిలు, ఐఐఎంలు, వగైరా వగైరా ఏర్పాటు చేయడానికి ఉవ్విళ్లూరుతున్నాం. ఈ పరిస్థితి అనివార్యంగా విద్యను పలుచబరచి చివరికి నిరర్థక స్థితికి చేరుస్తుంది. ఇది మనను కనిష్ఠ సామాన్య గుణిజం స్థాయికి, అంటే క.సా.గు విద్య స్థాయికి, అట్టడుగుకు చేరుస్తుంది. చిన్నారి పిల్లలలో పరిశోధనాత్మక మేధస్సును పెంపొందించే అత్యవసరమైన ఆలోచనా పద్ధతులను మొద్దుబార్చడమే మన విద్యా వ్యవస్థ చేస్తున్నది. అంటే ప్రజాహిత మేధావులకు ప్రతిస్పందించగలిగే మేధస్సు తయారు కాకుండా పోతున్నది. విద్యావ్యవస్థ ఇలా ఉన్నప్పటికీ స్వతంత్రంగా సృజనాత్మకంగా ఆలోచించగల శక్తి ఉన్నవారు కొందరు తయారవుతున్నందుకు సంతోషించాలి. కాని వారి సంఖ్య మనకు ఎంత మంది కావాలో దానికన్న చాలా తక్కువ. విద్యార్థులు ప్రశ్నలు అడగడానికి ప్రోత్సహించే, స్వతంత్రంగా ఆలోచించడానికి ప్రేరేపించే విద్యా భావనసే

**"మన సమాజంలో ప్రజాహిత మేధావులు లేకుండా పోలేదు. వారిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోనక్కరలేదు. నేను ముందే చెప్పినట్టు వారికి మన సమాజంలోనే పూర్వీకుల పరంపర ఉంది. అయితే చారిత్రక మార్పుల వల్ల వారి పాత్ర, ఇంతకు ముందరి మేధావులకు పూర్తిగా భిన్నంగా కాకపోయినా, విస్తరించవల సిన అవసరం మనకాలంలో ఏర్పడిందని గుర్తిం చలసి ఉంది."**

మనం అనుసరించి ఉంటే మనది ఎంత శక్తివంతమైన, ఆలోచనాత్మకమైన సమాజం అయి ఉండేదో ఒక్కసారి ఊహించండి.


వర్తమాన ప్రజాహిత మేధావులు లేవనెత్తగలిగిన సమస్యలేమిటని ఎవరైన అడగవచ్చు. నిరాదరణకు గురవుతున్న పౌరులకు, ఆ మాటకొస్తే భారతీయులలో అత్యధిక సంఖ్యాకులకు, సుపరిపాలన అందాలంటే వలసవాద మూలాలతో నిర్మాణమైన, కాలం చెల్లిన వ్యవస్థ అవశేషాలతో నడుస్తున్న ప్రస్తుత పద్ధతులను మార్చవలసి ఉంటుంది. జాతీయ సంపద అన్యాయమైన పద్ధతులను మార్చవలసి ఉంటుంది. జాతీయ సంపద అన్యాయమైన పద్ధతిలో పంపిణీ అవుతున్నందువల్ల పేదరికం హెచ్చుస్థాయిలో ఉంది. వలసవాద విధానం సృష్టించిన వర్గీకరణనే వాడుకుంటూ కుల మత ప్రాధాన్యతలు అదే విధంగా కొనసాగుతున్నాయి. వలసవాద ప్రభుత్వం మెజారిటీ మతం, మైనారిటీ మతం అనే తరగతులు కనిపెట్టి, మత అస్థిత్వ రాజకీయాలను ప్రోత్సహించింది. వాటిని ప్రస్తుతం శాశ్వత తరగతులుగా పరిగణిస్తున్నారు. ప్రజాస్వామ్యమంటే ఏ సమస్యకు ఆ సమస్యను బట్టి మెజారిటీ, మైనారిటీలు ఏర్పడతాయి. గనుక ఈ శాశ్వత తరగతులు ప్రజాస్వామ్య నిర్వహణనే అనుమతించడం లేదు. విద్యలో, ఉద్యోగాలలో రిజర్వేషన్ విధానాన్ని శాశ్వత ప్రాతిపదికన కొనసాగిస్తే, వాటివల్ల స్వల్పమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, మత, కుల అస్థిత్వాలను పునరుద్ధరించడమే జరుగుతుంది. ఈ వలసవాద అస్థిత్వాలను పక్కనపెట్టి, సంపద సమాన పంపిణీకి ప్రయత్నాలు చేస్తూ మన సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థనూ ఒక భిన్నమైన పద్ధతిలో పునర్నిర్మించడంలోనే అసలైన పరిష్కారం ఉంది.

**లౌకికంగా ఉండవలసిన అవసరం**

ఒక ప్రజాస్వామిక వ్యవస్థ అంతిమంగా విజయం సాధించాలంటే ఆ సమాజం లౌకికంగా ఉండాలి. అంటే ఆ సమాజం అన్ని మతాల సహజీవనాన్ని దాటి చూడగలగాలి. ఆ సమాజ సభ్యులు పౌరులుగా సమానమైన సామాజిక, ఆర్థిక హక్కులు కలిగి ఉండాలి. తమ మతంతో ప్రమేయం లేకుండా ఆ హక్కులను వినియోగించు కోగలిగి ఉండాలి. ఈ హక్కుల వినియోగానికి సంబంధించిన కార్యకలా పాలలో సమాజం మత సంస్థల అదుపు నుంచి స్వతంత్రంగా ఉండాలి. ఆ సమాజ సభ్యులకు తమ ఇష్టం వచ్చిన మతాన్ని అవలంభించడానికిగాని, ఏ మతాన్ని అవలంభిం చకుండా ఉండడానికి గాని స్వేచ్ఛ ఉండాలి. ఇటువంటి లౌకికీరణ ఎలా ఉంటుందో, ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో అది ఎందుకు అవసర మో వివరించే పని, ఆ లౌకీకరణ క్రమాన్ని పరిరక్షించే పని చేయవలసింది ప్రజాహిత మేధావులే.

మన సమాజంలో ప్రజాహిత మేధావులు లేకుండా పోలేదు. వారిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోనక్కరలేదు. నేను ముందే చెప్పినట్టు వారికి మన సమాజంలోనే పూర్వీకుల పరంపర ఉంది. అయితే చారిత్రక మార్పుల వల్ల వారి పాత్ర, ఇంతకు ముందరి మేధావులకు పూర్తిగా భిన్నంగా కాకపోయినా, విస్తరించవల సిన అవసరం మనకాలంలో ఏర్పడిందని గుర్తిం చలసి ఉంది. మన సమాజాన్ని అర్థం చేసుకోవ డంలో మన ప్రజాహిత మేధావుల పూర్వీకులు కొత్త కోణాలను అదనంగా చేర్చారు. మానవస్థి తిని హేతుబద్ధ, తార్కిక వాదనల ద్వారా వివరించడానికి ప్రయత్నించారు. సమాజాన్ని అదుపు చేసే వారి మీద లౌకిక, నైతిక అధికారాన్ని నెరపిన గతకాలపు భిన్నవాదాలు ఆ ప్రజాహిత మేధావులను అంతర్గతంగా పోషించాయి. మనకాలానికి ముందు కాలంలోని ఆ ఆలోచనలే వలసవాద అధిపత్యాన్ని తోసిరాజ న్నాయి. విమర్శనాత్మక హేతుబద్ధతను పాటించే ప్రజా హిత మేధావులు ఈ ఉజ్వల పరంపరకు వారసులు. వ్యాసాన్ని సుదీర్ఘమైన ప్రశ్నతోనే ముగించదల చాను. స్వతంత్రంగా ఆలోచించగలిగిన వారికీ, అవసరమైన ప్రశ్నలు వేసేవారికీ మనదగ్గర కొదవలేదు. కాని తరచుగా ఏమవుతున్నదంటే, గొంతులు వినబడవలసినవేళ మౌనం రాజ్య మేలుతున్నది. మనం వ్యవస్థను ఆమోదించే సౌఖ్యానికి సులభంగా లోబడి జీర్ణమైపోయామా? ప్రశ్నిస్తే రాగల, వచ్చే ప్రతీకారానికి భయపడిపో తున్నామా? ఆలోచించడానికీ, ఉమ్మడిగా ఆలోచించడానికీ మనను ప్రోత్సహించే స్వతంత్ర స్థలం కావలసి ఉందా?

**(వీక్షణం పత్రిక సౌజన్యంతో)**

## 21 శతాబ్దానికి మార్గదర్శకుడు లెనిన్

లెనినిస్టు సిద్ధాంతాన్ని ఎలా వర్తింపచేయాలో అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం తోడ్పడుతుంది. ఈ పుస్తకం అన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ బ్రాంచీల్లో లభిస్తాయి.

వెల: 40/-

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**


కారల్‌మార్క్స్‌రోడు, విజయవాడ - 2

ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు

విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, గుంటూరు ఒంగోలు, నెల్లూరు కర్నూలు

# ఉద్యమం ఎదుర్కొంటున్న తక్షణ సవాళ్ళు




పుస్తక పరిచయం

ఎంవిఎస్ శర్మ

ప్రపంచ వ్యాప్తంగానూ, మన దేశంలోనూ విప్లవోద్యమాలు పెను సవాళ్ళు ఎదుర్కొంటున్న కాలంలో మనం ఉన్నాం. మనకు ఎదురయే సవాళ్ళను అధిగమించే కృషితోటే మనం పురోగమించగలుగుతాం. నిత్యం ఉద్యమంలో అంకితభావంతో పని చేస్తున్న మన కామ్రేడ్స్‌కు తామెదుర్కొంటున్న సవాళ్ళేమిటో తెలుసు. కానీ కొద్దిమందికి మాత్రమే వాటిని అధిగమించి ముందుకు సాగడం పట్ల స్పష్టత ఉంటుంది. ఇటువంటి పరిస్థితినే రష్యన్ విప్లవోద్యమం ఎదుర్కొంటున్నప్పుడు లెనిన్ "ఏం చేయాలి?" అన్న గ్రంథం రాశాడు. 1902లో రచించిన ఈ గ్రంథానికి టైటిల్ కింద "ఉద్యమం ఎదుర్కొంటున్న తక్షణ సవాళ్ళు" అన్న ట్యాగ్ లైన్ కూడా ఉంటుంది.

**పూర్వ రంగం**

1900-1903 మధ్య కాలంలో ప్రపంచం యావత్తూ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ సంక్షోభం ఫలితంగా రష్యాలో పారిశ్రామిక మాంద్యం నెలకొంది. వేలాదిమంది కార్మికులు పనులు కోల్పోయారు. దీనికి గ్రామీణ ప్రాంతాల కరువు కూడా తోడైంది. నిరుద్యోగం, కరువుతోబాటు పోలీసుల నిర్బంధం కూడా పెరిగింది. ప్రజల్లో రాచరికపు నిరంకుశ పాలన పట్ల తీవ్ర ద్వేషం ఏర్పడింది. దేశమంతటా నెలకొన్న విప్లవ వాతావరణం ఒక బలమైన విప్లవ పార్టీని నిర్మించవలసిన ఆవశ్యకతను ముందుకు తెచ్చింది. కార్మికవర్గాన్ని రానున్న విప్లవానికి నాయకత్వం వహించేలా తయారు చేయవలసిన ప్రధాన బాధ్యత ఆ పార్టీకి ఉంది.

ఏం చేయాలి గ్రంథం కన్నా ముందు లెనిన్ ఇస్క్రా పత్రికలో "ఎక్కడ ప్రారంభించాలి?" అన్న పేరుతో సంపాదకీయాన్ని రాశాడు. "కార్మికులంటే ప్రభుత్వ సైన్యానికీ, పోలీసులకీ ఎందుకింత భయమో, జారు చక్రవర్తి, యజమానులు ఎందుకు భయభ్రాంతులకు లోనవుతున్నారో ఈ సంపాదకీయం చదివాక నాకు బోధపడింది. నేనొక మామూలు కార్మికుడిని. పెద్దగా చదువుకోలేదు. కాని ఏది సత్యమో నాకు తెలుసు. ఈ రోజు కార్మికులకేది అవసరమో నాకు తెలుసు. ప్రస్తుతం కార్మికులలో వేడి పుట్టించడం చాలా తేలిక. ఇప్పటికే అది నివురుగప్పివుంది. ఒక్క నిప్పురవ్వ తాకితే చాలు అది దావాలనంలా వ్యాపిస్తుంది" అంటూ ఒక జౌళి కార్మికుడు లెనిన్ కు లేఖ రాశాడు.

1902 జూన్‌లో రష్యన్ కమ్యూనిస్టు పార్టీ (రష్యన్ సోషల్ డెమాక్రటిక్ లేబర్ పార్టీ అన్న పేరుతో ఆ పార్టీ వ్యవహరించేది) ముసాయిదా కార్యక్రమం రూపొందింది. విప్లవానికి కార్మికవర్గ నాయకత్వం ఆవశ్యకత ఏమిటో ఆ కార్యక్రమం స్పష్టం చేసింది. అటువంటి నాయకత్వం వహించగల స్థితికి రష్యన్ కార్మికవర్గాన్ని పెంపొందించడం ఎలా? అన్నది ప్రధాన సమస్య. ఈ నేపథ్యంలో లెనిన్ ఏం చేయాలి గ్రంథాన్ని రచించాడు.

**సైద్ధాంతిక సవాళ్ళు**

సమాజంలో నానాటికీ తీవ్రమౌతున్న వర్గ వైరుధ్యాలను పరిష్కరించడానికి కార్మికవర్గ విప్లవం అవసరం అనే మార్క్సిస్టు సూత్రాన్ని తిరస్కరిస్తూ ఆ వైరుధ్యాల తీవ్రతను క్రమంగా తగ్గించుకుపోవడమే పరిష్కారం అని చెప్పే బెర్న్‌స్టీన్ రివిజనిస్టు సిద్ధాంతాలు, కార్మికవర్గం తమ తమ దైనందిన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకే పరిమితం కావాలని ప్రబోధించే ఆర్థిక వాదం, విమర్శనా స్వేచ్ఛ కావాలనే పేరుతో విప్లవోద్యమంలోకి బూర్జువా భావాలను జొప్పించే సంస్కరణవాదుల ప్రచారం, కార్మికులే విప్లవం తీసుకువచ్చేవర్గంగా ఉన్నప్పుడు మళ్ళీ ఒక కమ్యూనిస్టు పార్టీ అవసరం ఏముందంటూ వారు చేస్తున్న వాదనలు, విప్లవం కోరుకునే ప్రతీ ఒక్కరినీ పార్టీలో చేర్చుకోవాలే తప్ప వారు తప్పనిసరిగా నిర్దిష్ట బాధ్యతలతో ప్రజలమధ్య పని చేయాలనే నిబంధనలు విధించకూడదన్న వాదనలు రష్యన్ కమ్యూనిస్టు ఉద్యమం ముందుకు సాగడానికి ఆటంకాలుగా తయారయ్యాయి. కార్యకర్తలు ఎక్కడా లభించడం లేదనీ, ఉద్యమాలు నిర్వహించే పని చాలా ఉన్నప్పుడు పత్రికను నడిపే బాధ్యతను కూడా పార్టీ ఎందుకు తీసుకోవాలని వాదించేవారూ తయారయ్యారు.

ఏదో ఒక మేరకు అటువంటి వాదనలు మన ఉద్యమంలో కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయన్న సంగతిని గమనిస్తే మనకు ఏం చేయాలి పుస్తకాన్ని ఎందుకు లోతుగా అధ్యయనం చేయాలో బోధపడుతుంది.

**కొత్త తరహాలో కమ్యూనిస్టు పార్టీ**

ఏం చేయాలి గ్రంథంలో లెనిన్ ఈ సైద్ధాంతిక సవాళ్ళతోబాటు ఆచరణాత్మకమైన సమస్యల్ని కూడా పరిష్కరిస్తూ చేసిన సూత్రీకరణలు రష్యన్ కమ్యూనిస్టు ఉద్యమాన్ని విప్లవకర మార్గం వైపు నడిపించాయి. సిద్ధాంత సమస్యల్ని నిర్లక్ష్యం చేసే కమ్యూనిస్టు పార్టీలు ఏ విధంగా పురోగమించే శక్తిని కోల్పోతాయో లెనిన్ ఆ నాటి యూరపియన్ దేశాలలోని ఉద్యమాలను ప్రస్తావిస్తూ వివరించాడు. ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక పోరాటాలను సమన్వయం చేస్తూ ఉద్యమాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపినప్పుడే విజయం వైపు పయనించగలుగతాం అని లెనిన్ చెప్పాడు.

> “ కార్మికులు తమ శ్రమశక్తికి ఎక్కువ ప్రతిఫలాన్ని రాబట్టుకోవడం కోసం చేసే పోరాటాలు అవసరమే. కాని ఆ పోరాటాలెన్ని జరిగినా, కార్మికులు ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధి లోపలే మరింత ఎక్కువ వేతనం కోసమో, మరిన్ని హక్కులకోసమో పోరాటాలు చేయడానికి పూనుకుంటారే తప్ప అసలు ఈ పెట్టుబడిదారీ వ్యవస్థనే మొత్తంగా కూలదోసి కార్మికరాజ్యాన్ని స్థాపించాలని అనుకోరు. ”

### ప్రాప్త కాలజ్ఞత

“ప్రజాసామాన్యంలో, ముఖ్యంగా కార్మిక వర్గంలో నేడు అపూర్వమైన చైతన్యం కనపడుతోంది. అందువల్లనే మన ఉద్యమం ఇంత శక్తివంతంగా తయారైంది. కాని దానిని నడిపే నాయకుల్లో కూడా చొరవ, చైతన్యం లేకపోతే అది బలహీనమై నీళ్ళు కారిపోతుంది.” అని లెనిన్ హెచ్చరించాడు.

కార్మికులు యజమానులతో జరిపే పోరాటాలలో ట్రేడ్ యూనియన్ చైతన్యం మాత్రమే కలుగుతుంది. అటువంటి పోరాటాల ప్రధాన లక్షణం ప్రాప్తకాలజ్ఞత. కార్మికులకు సోషలిస్టు చైతన్యం వెలుపలనుండే రావాలి. కొంతమంది మేధావులు తత్వశాస్త్రాన్ని, ఆర్థిక శాస్త్రాన్ని, చరిత్రను అధ్యయనం చేసిన క్రమం లో సోషలిస్టు సిద్ధాంతం పుట్టింది. కార్మికోద్యమాలతో ఎట్టి సంబంధాలూ లేకపోయినా ఈ సిద్ధాంతం బయలుదేరింది. ఒకపక్క కార్మికులు పోరాటాలు నడపడం, అదే సమయంలో కొంద రు విప్లవకారులు ఆ కార్మికులవద్దకు సోషలిస్టు సిద్ధాంతాలను తీసుకుపోవడం జరి గింది. ఒకసారి సోషలిస్టు సిద్ధాంతం కార్మికు లకు చేరగానే వారు తమ దైనందిన కోర్కెల పరిష్కారం కోసం జరిపే పోరాటాలకు మాత్రమే పరిమితం అయిపోకుండా, జారు చక్రవర్తి నిరంకుశ పాలనను కూలదోసి కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించవలసిన ఆవశ్యకతను కూడా గుర్తించారు.

ప్రాప్తకాలజ్ఞత అనేది కార్మికవర్గానికి ఉండే బలహీనతగా కొందరు అర్థం చేసుకుంటు న్నారు. ఇది పూర్తిగా తప్పు. కార్మికోద్యమంలో పని చేసే కమ్యూనిస్టుల్లో దైనందిన పోరాటా లకు మాత్రమే పరిమితం అయిపోవడం, ట్రేడ్ యూనియన్లను నిర్వహించడం పైనే దృష్టిని యావత్తూ పెట్టడం అనే ధోరణి ఉంది. దీనినే లెనిన్ ప్రాప్తకాలజ్ఞత అన్నాడు. అంటే ప్రాప్తకాలజ్ఞత అనేది కమ్యూనిస్టుల బలహీనతే తప్ప కార్మికుల బలహీనత కాదు.

### ఆర్థిక తత్వం

ప్రాప్తకాలజ్ఞతకు లోనైన కమ్యూనిస్టు నాయకులు ముందుకు తెచ్చే వాదనలు ఇలా ఉంటాయి:

1. ఒక పథకం ప్రకారం క్రమబద్ధంగా కార్మికోద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఏమీ లేదు. దానంతట అదే అభివృద్ధి చెందుతుంది.

2. కార్మికోద్యమంతో కార్మికులు కానివారెవరూ సంబంధం పెట్టుకోరాదు.

వర్గ పోరాటాలు పెరుగుతున్న కొద్దీ కార్మికులు సోషలిజం అవసరాన్ని వారంతట వారే గుర్తిస్తారు అని ప్రాప్తకాలజ్ఞులు వాదిస్తారు.

ఈ వాదనలలోని లోపాన్ని వివరిస్తూ లెనిన్ ఈ విధంగా చెప్పాడు: పెట్టుబడిదారీ వర్గ దోపిడీ ఫలితమైన దుర్భర దారిద్ర్యాన్ని ఎదుర్కొనే క్రమంలో వర్గ పోరాటాలు పుట్టుకొస్తాయి. కాని వర్గ పోరాటం, సోషలిస్టు సిద్ధాంతం రెండూ ఒకదానినుంచి ఇంకొకటి ఆవిర్భవించవు. ఈ రెండూ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే పుట్టుకొచ్చాయి. కాని ఒకదానినుంచి ఇంకొకటి రాలేదు. రెండూ ఒకదాని పక్కన ఇంకొకటిగా పుట్టుకొస్తాయి. దానంతట అదే తలెత్తే వర్గ పోరాటంలో ఎట్టి సిద్ధాంతాలూ పుట్టవు. ఆ పోరాటాల సందర్భంలో కార్మికులకు బూర్జువా సిద్ధాంతాలైనా బైట నుంచి ఎక్కుతాయి. లేదా సోషలిస్టు సిద్ధాంతాన్నైనా బైటనుంచే ఎక్కించాలి. సిద్ధాంత కృషిని విస్మరించి ట్రేడ్ యూనియన్ పోరాటాలకే అంకితం అయిపోవడం అంటే ఆచరణలో బూర్జువా సిద్ధాంతానికి దాసోహం అయిపోవడమే. ఎందుకంటే బూర్జువా వర్గం తన ఏర్పాట్ల ద్వారా నిరంతరం తన బూర్జువా సిద్ధాంతాన్ని కార్మికులకు, తక్కిన ప్రజానీకానికి ఎక్కిస్తూనేవుంటుంది. కమ్యూనిస్టులు సోషలిస్టు సిద్ధాంతాన్ని ప్రత్యేకంగా కార్మికుల మధ్య ప్రచారం చేయకుండా, ఎప్పటికో ఒకప్పటికి కార్మికులు తమ పోరాటాల అనుభవాలనుండే సోషలిజం ఆవశ్యకతను గుర్తిస్తారు అని అనుకుంటే అంతకన్నా పొరపాటు మరొకటి ఉండదు.

కమ్యూనిస్టు పార్టీ అంటేనే కార్మికోద్యమానికి ముందుండి దారి చూపించి ఆ దారి వెంట వారు నడిచేలా చైతన్యపరచి వారితో కలిసి నడవడం. ఆ పని చేయకుండా కార్మికులలోనే, వారి పోరాటాలనుంచే, దానంతట అదే సోషలిస్టు సిద్ధాంతం బయలుదేరుతుంది అని ప్రాప్తకాలజ్ఞులు చేసే వాదన కమ్యూనిస్టు పార్టీని కార్మికవర్గానికి అగ్రగామిగా కాకుండా తోకలాగా దిగజారుస్తుంది. అంతే కాక దైనందిన పోరాటాలకే పరిమితం చేసి విప్లవ సాధన దిశగా అడుగులు పడకుండా నిరోధిస్తుంది.

### ట్రేడ్ యూనియన్ చైతన్యం- సోషలిస్టు చైతన్యం

కార్మికులు తమ శ్రమశక్తికి ఎక్కువ ప్రతిఫలాన్ని రాబట్టుకోవడం కోసం చేసే పోరాటాలు అవసరమే. కాని ఆ పోరాటాలెన్ని జరిగినా, కార్మికులు ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధి లోపలే మరింత ఎక్కువ వేతనం కోసమో, మరిన్ని హక్కులకోసమో పోరాటాలు చేయడానికి పూనుకుంటారే తప్ప అసలు ఈ పెట్టుబడిదారీ వ్యవస్థనే మొత్తంగా కూలదోసి కార్మికరాజ్యాన్ని స్థాపించాలని అనుకోరు.

ఇక్కడే కమ్యూనిస్టులు పోషించవలసిన పాత్ర ముందుకొస్తుంది. కార్మికుల ప్రయోజనాలు, యజమానుల ప్రయోజనాలు వేరు అని చెప్పడమో, నిరంకుశ విధానాలు కార్మికులకు చాలా నష్టదాయకం అని వివరించడమో, కార్మికుల శ్రమను యజమానులు ఏ విధంగా దోపిడీ చేయగలుగుతున్నారో చెప్పడమో సరిపోదు. వాటితోబాటు, పెట్టుబడిదారుల చేతుల్లోంచి అధికారాన్ని లాక్కుని తామే శ్రమజీవుల రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని, అప్పుడే తమకు విముక్తి లభిస్తుందని కార్మికులందరూ గ్రహించినప్పుడు మాత్రమే వారికి సోషలిస్టు చైతన్యం ఎక్కినట్టు భావించాలి. సోషలిజం వస్తే బాగుంటుంది అని భావిస్తే చాలదు. ఆ సోషలిస్టు వ్యవస్థను తీసుకురావలసిన కర్తవ్యాన్ని తామే నిర్వహించాలన్న చైతన్యం కార్మికులకు వచ్చినప్పుడే అది సోషలిస్టు చైతన్యం ఔతుంది.

### ఆందోళన-ప్రచారం

పోరాటాలు ఏ డిమాండ్ల కోసం, ఏ రూపాలలో, ఎంతకాలం, ఏవిధంగా నడపాలో ఆ కార్మికులే నిర్ణయించుకుంటారు. పోరాటాలు ప్రజలు చేస్తారు. ఆ పోరాటాలకు తోడుగా

వారి వెన్నంటివుంటూ, అదే సమయంలో వారిలో సోషలిస్టు చైతన్యాన్ని పెంపొందించే పని కమ్యూనిస్టులు చేస్తారు.

ఈ స్పష్టత కొరవడినందువలన కొన్ని సందర్భాలలో సంఘాలను నడిపే కమ్యూనిస్టు నాయకులే పోరాట రూపాలనూ, డిమాండ్లనూ నిర్ణయించేస్తూవుంటారు. పోరాటం ఆవశ్య కతను గానీ, అందుకు ఆ ప్రజలు సిద్ధంగా ఉన్నారా లేదా అన్న విషయాన్ని గానీ పట్టించు కోకుండా వ్యవహరిస్తారు. ప్రజాతంత్ర పనివిధానం గురించి ఎంత నొక్కి చెప్తూవున్నా, ఆ ధోరణులు ఇంకా కొనసాగు తూనేవున్నాయి. ఒక పక్క మాటవరస కోసం "చరిత్ర నిర్మాతలు ప్రజలే" అని ప్రకటిస్తూవుంటారు. కానీ ఆ పనిని ఆ ప్రజలు చేసేలా దోహదపడవలసింది పోయి, అన్నీ తామై వ్యవహరిస్తూంటారు. ఈ ధోరణిని లెనిన్ తీవ్రంగా ఖండించాడు. పోరా టాల గురించి ప్రజలు నిర్ణయించు కుంటారు. ఆ క్రమంలో వారికి మనం తోడుగా ఉండాలి. అదే సమయంలో వారికి సోషలిస్టు చైతన్యం గరిపేందుకు కమ్యూనిస్టులు నిరంతరం ఆందోళన, ప్రచారం కార్మికుల మధ్య నిర్వహిస్తూనేవుండాలి.

ఎక్కువ మందికి హత్తుకునేలా కొద్దిపాటి విషయాలనైనా చెప్పడం ఆందోళన అని, కొద్దిమందికైనా ఎక్కువ, మౌలిక విషయాలను లోతుగా వివరించడం ప్రచారం అని లెనిన్ వివరించాడు. ఆందోళన ప్రధానంగా నోటి మాట ద్వారా, ప్రచారం ప్రధానంగా పుస్తకాల ద్వారా సాగుతుందని సూచించాడు. ఆందోళన, ప్రచారం నిర్వహించడానికి వాతావరణం సానుకూలమా, కాదా అని తర్కించడం తప్పు అని, ప్రజాస్వామ్య, స్వేచ్ఛాయుత వాతావరణం లోనూ, తీవ్ర నిర్బంధ పరిస్థితులలోనూ కూడా కమ్యూనిస్టులు ఆయా పరిస్థితులలో సాధ్యా సాధ్యాలను బట్టి నిరంతరం ఆందోళన, ప్రచా రం నిర్వహిస్తూనేవుండాలి అని నిర్దేశించాడు. అందుకు అవసరమైన నైపుణ్యాన్ని నిరంతరం పెంపొందించుకుంటూవుండాలి. పోరాటానికి ముందు, పోరాటం జరుగుతున్నప్పుడు, పోరా టాన్ని విరమించినప్పుడు –ఇలా అన్ని వేళలా ఆందోళన, ప్రచారం జరుగుతూనే వుండాలి అని చెప్పాడు. పెట్టుబడిదారులు అను నిత్యమూ కార్మికులను వివిధ పద్ధతులద్వారా తమ బూర్జు వా సిద్ధాంతాల ద్వారా ప్రభావితం చేస్తూనే వుంటారు. ఈ సంగతి మన దృష్టిలో ఉంటే మనం ఆందోళన, ప్రచారం వివిధ పద్ధతుల ద్వారా అనునిత్యం ఏదో ఒక విధంగా కొనసాగిస్తూనేవుండాలి అన్నది మరిచిపోము.

> **"ఎడతెగకుండా ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూవుండాలి. ఆ విమర్శలు సర్వతోముఖంగా ఉండాలి. ప్రభుత్వం అసలు స్వరూపాన్ని ఎప్పటికప్పుడు బట్టబయలు చేస్తూవుండాలి. కేవలం కార్మికుల పరిస్థితులపైనే మన విమర్శ పరిమితం కారాదు. నిరంకుశత్వం, దోపిడీ, హింసాకాండ, అణచివేత వంటివి ఏ వర్గపు ప్రజలపై ప్రయోగించినా, తక్షణమే కార్మికవర్గం దానిని గొంతెత్తి ఖండించేలా మన విమర్శ ఉండాలి."**

### రాజకీయ విమర్శ

ఎడతెగకుండా ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూవుండాలి. ఆ విమర్శలు సర్వతో ముఖంగా ఉండాలి. ప్రభుత్వం అసలు స్వరూపాన్ని ఎప్పటికప్పుడు బట్టబయలు చేస్తూ వుండాలి. కేవలం కార్మికుల పరిస్థితుల పైనే మన విమర్శ పరిమితం కారాదు. నిరంకు శత్వం, దోపిడీ, హింసాకాండ, అణచి వేత వంటివి ఏ వర్గపు ప్రజలపై ప్రయోగించినా, తక్షణమే కార్మికవర్గం దానిని గొంతెత్తి ఖండిం చేలా మన విమర్శ ఉండాలి. ఈ విమర్శను సోషలిస్టు సిద్ధాంత ప్రాతిపదిక మీదనే చేయాలి తప్ప తతిమ్మా బూర్జువా సిద్ధాంతాన్ని దేనినీ దగ్గరికి రానియ్యరాదు.

కార్మికవర్గం తనను తాను విముక్తి చేసుకోవాలంటే సిద్ధాంత పరిజ్ఞానం మాత్రమే చాలదు. ఆధునిక సమాజంలో వివిధ వర్గాల మధ్య ఉన్న సంబంధాలెట్టివో తెలుసుకుంటూ, తమ రాజకీయ జీవితంలో సంపాదించిన అనుభవాన్ని కార్యరంగంలో ఉపయో గించడమెలాగో నేర్చుకోవాలి. ఒక్కొక్క సంస్థ, ఒక్కొక్క చట్టం ఏ వర్గపు ప్రయోజనాలను ఎలా ప్రతిబింబిస్తోందో అర్థం చేసుకోగలగాలి. సమర్థవంతంగా రాజకీయ విమర్శను నిరంతరం చేపట్టడం ద్వారా మాత్రమే కార్మికు లకు తాము కూలదోయవలసిన వ్యవస్థ మొత్తం స్వరూపం బాగా అర్థం ఔతుంది.

వారి తక్షణ సమస్యలను తప్ప రాజకీయా లను, సిద్ధాంతాన్ని కార్మికులు పట్టించుకోలేరని, వారి చైతన్యం తక్కువ స్థాయిలో ఉండడమే దీనికి కారణం అని చెప్తూ ఆర్థిక వాదులు సోషలిస్టు కృషిని చేపట్టడానికి ఆటంకంగా తయారౌతారు.

### కార్యకర్తలు–నిర్మాణం

"ఈ రోజున సమ్మెలు అనేక ప్రాంతాల్లో వాటంతట అవే ప్రారంభం ఔతున్నాయి. వీటిపై విప్లవ సంస్థ (పార్టీ) ప్రాబల్యం కొంచెం కూడా కనపడడం లేదు. ఆందోళనకు, ప్రచారానికి అవసరమైన కరపత్రాలు, గ్రంథాలు లేకపోవ డం కూడా ఒక పెద్ద లోటు. నేడు ఒక్క ఆందోళనాకారుడు కూడా లేడు. వీటితోబాటు ధనం కూడా లేదు. క్లుప్తంగా చెప్పాలంటే కార్మి కోద్యమ అభివృద్ధితో సమానంగా విప్లవసంస్థ నిర్మాణం అభివృద్ధి కావడం లేదు." అని ఆనాటి రష్యన్ ఉద్యమ పరిస్థితిపై లెనిన్ వివరించాడు. ఇప్పుడు అందులో చాలా భాగం మన ఉద్య మానికి కూడా వర్తిస్తాయి.

"పట్టుదలతో పని చేయగల విప్లవకారులు బహు కొద్దిమంది మాత్రమే సమాజంలో ఉద్భవిస్తారు అనుకోవడం పొరపాటు. నిజానికి అట్టివారు చాలామంది ఉద్భవిస్తారు. మనం మాత్రం వారి శక్తి సామర్ధ్యాలను వినియోగించు కోలేని పరిస్థితిలో ఉన్నాం. ప్రజల్లో అసంతృప్తి నానాటికీ పెరుగుతోంది. కాని వారందరినీ కదిల్చి ఒక ప్లాను ప్రకారం వారి పోరాట శక్తికి తగిన పనిని కల్పించగల ఆర్గనైజర్లు మనలో లేరు. ఆర్థిక పోరాటాలకే ప్రధానంగా మన శక్తియుక్తులనన్నింటినీ వెచ్చిస్తూ ఉన్నంత కాలమూ పరిస్థితిలో మార్పు తీసుకురాలేము" అని ఈ సందర్భంగా చెప్పాడు.

ఒక్కో వ్యక్తి నిర్వహించవలసిన పని ఎంత చిన్నదిగా ఉంటే అంత ఎక్కువమంది ఆ పనిని చేయడానికి ముందుకు వస్తారు. అంటే వివరంగా పనిని ప్లాను చేయడం, దానిని చిన్న చిన్న ముక్కలుగా విభజించడం, ఆ ముక్కలన్నిం టిమధ్య సమన్వయం ఉండేలా చూడడం –ఇది ఆర్గనైజర్‌గా ఉన్నవారు చేయవలసిన పని. రకరకాల పనులు చేయడానికి వీలైనంత ఎక్కువ మందిని ప్రోత్సహించడం చాలా ముఖ్యం. అలా కాకుండా ఆయా వ్యక్తులలో కనిపించే లోపాలనే ప్రధానంగా చూస్తూ, వారు చేయగలిగిన పను లేమిటో గుర్తించ కుండావుంటే మనం ఎన్నటికీ కార్యకర్తలను గుర్తించలేం, తయారు చేయనూలేము.

### పార్టీ సభ్యత్వం

పార్టీ ఆశయాలను, కార్యక్రమాన్ని అంగీక రించే ప్రతీవారినీ కమ్యూనిస్టు పార్టీలో చేర్చు

> **“ ఒక ప్రాంతంలో పని చేసేవారి అవగాహన ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, తమ కృషి మొత్తం విప్లవోద్యమంలో ఒక భాగంగా ఉంటుందన్న గ్రహింపు వారికి ఏర్పడాలి. ఆ కృషి రోజూ ఏ విధంగా పెంపొందు తోందో వారె ఎప్పటికప్పుడు తెలుసుకోగలిగివుండాలి. ఒక పత్రిక లేకుండా ఇది సాధ్యం కాదు. ”**

కోవచ్చును అనే వాదనను లెనిన్ అంగీకరించలేదు. కార్మికులలో, ప్రజలలో సోషలిస్టు చైతన్యాన్ని పాదుకొల్పడం, వారికి మార్గదర్శకంగా నడుచుకోవడం పార్టీ బాధ్యత. అటువంటప్పుడు ఆ బాధ్యతలో పాలు పంచుకోకుండా కేవలం ఆశయాలను అంగీకరించితే సరిపోతుందని భావిస్తే ప్రజలమధ్య పని చేయని సభ్యులు చాలామంది తయారౌతారు. ఇటాంటివారు తాము పని చేయకపోగా, ఇతరుల పనికి కూడ ఆ ఆటంకంగా తయారౌతారు. శుష్క వాదనలతో, అడ్డుపుల్లలతో కార్యాచరణ ముందుకు సాగకుండా చేస్తారు. అసలు ప్రజలతో సంబంధం లేకుండా ఉండేవారు ఆ ప్రజలకు సోషలిస్టు చైతన్యాన్ని గరపడం ఎలా సాధ్యం? కనుక విప్లవకర పార్టీకి విప్లవకర నిర్మాణం అవసరం అనే విషయాన్ని లెనిన్ బలంగా చెప్పాడు.

### పార్టీ-పత్రిక

విప్లవ సాధనలో పత్రిక ప్రాధాన్యత ఏమిటో లెనిన్ ఈ గ్రంథంలో చక్కగా వివరించాడు. “సజీవమైన రాజకీయ పరిజ్ఞానం ద్వారానే సజీవమైన రాజకీయ కార్యక్రమం అమలు జరుగుతుంది. దేశవ్యాప్త రాజకీయ పత్రిక ఒకటి లేనిదే ఈ రాజకీయ పరిజ్ఞానం లభించదు. అట్టి పత్రిక తరచుగా పాఠకులకు అందజేయబడాలి. సక్రమంగా పంచిపెట్టబడాలి. దేశంలో అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు మన పత్రిక అందినప్పుడే దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ప్రతీ ప్రాంతంలోనూ, ప్రతీ తరగతి ప్రజానీకంలోను మన పని ఎలా ముందుకు సాగాలో అర్థం ఔతుంది.”

ఒక ప్రాంతంలో పని చేసేవారి అవగాహన ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, తమ కృషి మొత్తం విప్లవోద్యమంలో ఒక భాగంగా ఉంటుందన్న గ్రహింపు వారికి ఏర్పడాలి. ఆ కృషి రోజూ ఏ విధంగా పెంపొందుతోందో వారె ఎప్పటికప్పుడు తెలుసుకోగలిగివుండాలి. ఒక పత్రిక లేకుండా ఇది సాధ్యం కాదు.

కనుకనే కమ్యూనిస్టులు పత్రిక నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. తీరుబాటు ఉన్నప్పుడు చదవడానికో, లేక తాము పాల్గొన్న కార్యక్రమాల వివరాలు అచ్చులో చూసుకోడానికో మాత్రమే పత్రిక అనుకునే ధోరణి పెరిగింది. అందుకే పత్రిక సర్క్యులేషన్ మీద, అధ్యయనం మీద, ఆ పత్రికలో వచ్చిన అనేక విషయాలను తమ రంగంలోని ప్రజలకు అందజేయడం మీద శ్రద్ధ తగ్గుతోంది.

ఏం చేయాలి గ్రంధాన్ని లెనిన్ రచించిన కాలంలో రష్యాలో, ప్రపంచంలో నెలకొన్న పరిస్థితులకు, వర్తమాన ప్రపంచంలో ఉన్న పరిస్థితులకు కొంత తేడా ఉండవచ్చు. కాని ప్రాప్త కాలజ్ఞత, ఆర్థిక తత్వం, కార్మికవర్గంలో, ఇతర ప్రజల్లో పని చేసే కమ్యూనిస్టులు తప్పనిసరిగా చేయవలసిన పని స్వభావం, విప్లవపార్టీ నిర్మాణ సూత్రాలు, కార్యకర్తలను గుర్తించి అభివృద్ధి చేయడం, పత్రిక ఆవశ్యకత వంటి అంశాలు మనకు పూర్తిగా వర్తిస్తాయి. మన ఆచరణను మెరుగుపరచుకోడానికి, దేశంలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోడానికి, ప్రజలను అర్థం చేసుకోడానికి ఏం చేయాలి గ్రంథం కరదీపికగా ఉంటుంది. మన ఆచరణకు అన్వయించుకుంటూ దానిని అధ్యయనం చేసినప్పుడు తప్పనిసరిగా ఫలితం మనకు కనిపిస్తుంది.

---

# మహిళా దినోత్సవం: విప్లవ సారం

***(26వ పేజీ తరువాయి)***

భావించారు. ఆ విషయంలో ఇలా భావించారు :

“అయితే పాత, బూర్జువా చట్టాలు, సంస్థల చెత్తాచెదారాన్ని మనం చాలా వరకు పూర్తిగా శుభ్రం చేశాం. అయితే మనం నేలను నిర్మాణానికి అనువుగా శుద్ధిచేశామే తప్ప ఇంకా నిర్మాణాన్ని ప్రారంభించలేదు.

మహిళను విముక్తి చేసే అన్ని చట్టాలను చేసినప్పటికీ ఆమె ఇంకా గృహ బానిసగానే కొనసాగుతోంది.

మహిళల నిజమైన విముక్తి, నిజమైన కమ్యూనిజం ఈ చిల్లర ఇంటి పనికి వ్యతిరేకంగా ఎక్కడ, ఎప్పుడు పూర్తి స్థాయి పోరాటం (రాజ్యాధికారం చేపట్టేందుకు కార్మిక వర్గం నేతృత్వంలో యుద్ధం) ప్రారంభమవుతుందో లేక అది పూర్తి స్థాయిలో మారిపోయి పెద్ద ఎత్తున సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ప్రారంభమవుతుందో అప్పుడే వస్తుంది.

### ‘మార్చి8’ని ఏర్పాటు చేసిన నిజమైన సంఘటన

రష్యా విప్లవానంతరం ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలతో 1919లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ పొట్టిగా ‘కొమింటర్న్’ ఏర్పడింది. దీన్నే మూడవ ఇంటర్నేషనల్ అని కూడా పిలిచేవారు. కొమింటర్న్ రెండవ మహాసభను పెట్రోగ్రాడ్‌లో నిర్వహించారు. 1920లో అది సోవియట్ రాజధాని మాస్కోకు వచ్చింది.

ఈ కొమింటర్న్ సమావేశం జరిగే సమయంలోనే మాస్కోలో మొదటి కమ్యూనిస్టు మహిళా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా కొమింటర్న్‌లోని ఇంటర్నేషనల్ ఉమెన్స్ సెక్రటేరియట్ కార్యదర్శిగా జట్కిన్ ఎన్నికయ్యారు.

1921 జూన్ 9-15 వరకూ మాస్కోలో కమ్యూనిస్టు మహిళల రెండవ అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ప్రతినిధులు మార్చి 8ని శాశ్వతంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ తేదీగా ఏర్పాటు చేశారు. 1917కు ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారాల్లో నిర్వహించేవారు. 1917 నుంచి ఒక్క రష్యాలో మాత్రమే స్థిరమైన తేదీగా మార్చి 8న నిర్వహించారు.

1921 అనంతరం కమ్యూనిస్టు మహిళల అంతర్జాతీయ సదస్సు చేసిన నిర్ణయం మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న ఒక నియమిత పద్ధతిలో కొనసాగుతోంది.

అందువల్ల మార్చి 8ని శాశ్వతంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా చేస్తూ 1921లో కమ్యూనిస్టు మహిళల అంతర్జాతీయ సదస్సు చేసిన నిర్ణయం నిజమైన సంఘటనగా మారింది.

❈

# జాతీయ విప్లవకారుడు భగత్ సింగ్

(2వ పేజీ తరువాయి)

ఆయన తరువాత మరణించాడు. ఈ సంఘటనను కళ్ళారా చూసిన భగత్ సింగ్ చలించిపోయాడు. దెబ్బకు దెబ్బ ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. లాలా లజపతిరాయ్ హత్యకు కారణమైన పోలీస్ అధికారి "స్కాట్"ను ఎలాగైనా మట్టుపెట్టాలని విప్లవకారులు శివరామ్, రాజ్ గురు, జై గోపాల్, సుఖదేవ్ థాపర్‌లతో కలిసి పథకం వేశాడు. "స్కాట్"ను గుర్తించిన జైపాల్ ఆయన్ను కాల్చమంటూ భగత్ సింగ్‌కు సంకేతాలు ఇచ్చాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా "స్కాట్" కు బదులు J.P సాండర్స్ హతమయ్యాడు. పోలీసుల కంటపడకుండా లాహోర్‌కి వెళ్లి అజ్ఞాత జీవితం గడిపాడు భగత్ సింగ్. తను గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డం తీసేసి, తలవెంట్రుకలను కత్తిరించుకొని సిక్కు సాంప్రదాయాలను సైతం పక్కన పెట్టడానికి వెనుకాడలేదు.

విప్లవకారుల చర్యలను కర్కశంగా అణిచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కొత్త చట్టం తీసుకువచ్చింది. భగత్ సింగ్ లాంటి విప్లవకారులను అణచివేయడం ఆ చట్టం ముఖ్య ఉద్దేశం. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర శాసన సభపై బాంబు వేయాలని సామ్యవాద గణతంత్ర యువజన సంఘం వ్యూహారచన చేసింది. భగత్ సింగ్‌తో పాటు సహవిప్లవకారుడు "దత్ "8 ఏప్రిల్ 1929న శాసన సభ వసారాపై బాంబు విసిరి "ఇంక్విలాబ్ జిందాబాద్" (విప్లవం వర్ధిల్లాలి) అని గొంతెత్తి నినదించారు. మీ మీ (బ్రిటిష్) వినికిడి శక్తి కోల్పోయేలా ఇలానే గొంతెత్తి అరుస్తామనీ, వారు ముద్రించిన పలురకాల కరపత్రాలను వెదజల్లారు. విసిరిన బాంబు కేవలం ఒక పొగ బాంబు మాత్రమే. ఎవరూ మరణించటం గానీ, గాయపడటం గానీ జరగలేదు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని అవసరమైతే హింసాత్మకంగానైనా ప్రతిఘటిస్తామని హెచ్చరిక చేయడం కోసమే ఉద్దేశ్యపూర్వకంగా డమ్మీ బాంబుతో దాడి చేశామని భగత్ సింగ్, దత్‌లు చెప్పారు. ఈ దాడి అనంతరం ఇద్దరూ స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయారు.

సాండర్స్ హత్య కేసులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌లను అరెస్టు చేసి బ్రిటిష్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. విచారణలో భాగంగా దేశ స్వాతంత్రం కోసం తన గళాన్ని వినిపించడానికి న్యాయస్థానాన్ని ఒక ప్రచార వేదికగా మలుచుకున్నాడు భగత్ సింగ్. హత్యా నేరాన్ని అంగీకరించిన భగత్ సింగ్ బ్రిటిష్ ప్రభుత్వం తన దేశాన్ని, దేశ ప్రజలను ఎలా దోచుకుంటున్నదో, సామాన్య ప్రజానీకపు నిరసన గళాలను ఎలా నిర్దాక్షిణ్యంగా అణచివేస్తోందో చెబుతూ న్యాయస్థానంలో పలు ప్రకటనలు చేశాడు. న్యాయస్థానం ఆ ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసింది.

జైలులో ఉండగా భగత్ సింగ్ ఇతర ఖైదీల హక్కుల గురించి పోరాడాడు. భారత రాజకీయ ఖైదీల కంటే, హంతకులు, దొంగలు అయిన బ్రిటిష్ ఖైదీలకు అధిక ప్రాధాన్యత నీయటం ఆయనను నిరాహార దీక్షకు పురిగొల్పింది. అంతేకాకుండా రాజకీయ ఖైదీలందరికీ సరైన ఆహారం, పుస్తకాలు, దినపత్రికల సదుపాయం, మంచి బట్టలు, సరైన మరుగు దొడ్లు. ఇతర దైనందిన సదుపాయాలు కల్పించాలన్న డిమాండ్లతో దీక్షను చేపట్టాడు. అరవై మూడు రోజుల పాటు కొనసాగిన నిరాహార దీక్షతో బ్రిటిష్ ప్రభుత్వం లొంగి రాక తప్పలేదు. దీనితో సింగ్‌కు సాధారణ భారతీయుల్లో మరింత ఆదరణ పెరిగింది.

ఉరిశిక్ష ఖాయం అన్న సంగతి తెలిసిన తర్వాతనే కాదు అంతకు ముందు నుండి జైలులో ఉన్నప్పుడు కూడా భగత్ సింగ్ నిత్య అధ్యయనశీలిగా ఉండేవాడు. రష్యాలో బోల్షివిక్ విప్లవం జయప్రదం అవ్వటంతో దాని వెలుగులో యూరప్ ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేశాడు. జైల్లో ఉండగానే మార్క్స్, ఎంగిల్స్, లెనిన్‌లు రచించిన అనేక గ్రంథాలను, వాటితో పాటు రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం సామాజిక శాస్త్రాలను చదువసాగాడు. క్రమంగా సామ్యవాదం వైపు మళ్లాడు. జైలు అధికారులు నీ ఆఖరి కోరిక ఏమిటి? అని అడిగినప్పుడు నేను లెనిన్ జీవిత చరిత్ర చదువుతున్నానని, నేను చనిపోయేలోగా దానిని పూర్తి చేయాలని కోరుకుంటున్నా అని చెప్పాడు. ఇవన్నీ తన లిఖిత పత్రాల్లో పేర్కొన్నాడు.

మార్క్సిజం అధ్యయనంతో భగత్ సింగ్ ఎక్కువగా ప్రభావితుడయ్యాడు. భారతదేశంలో ప్రథమ మార్క్సిస్టులలో భగత్సింగ్ ఒకరిని ప్రముఖ భారత చరిత్రకారుడు కె.ఎన్. ఫణిక్కర్ అభివర్ణించాడు. 1931లో జైలులో ఉండగా నాస్తికవాద తత్వాన్ని వివరిస్తూ "నేనెందుకు నాస్తికుడ నయ్యాను" అనే శీర్షికతో ఒక వ్యాసం రాశాడు. సర్వశక్తి సంపన్నుడు అని పిలవబడుతున్న దేవుడి పట్ల తనకు విశ్వాసం లేదని ప్రకటించాడు. ఇతరుల హృదయాలకు దగ్గరగా ఉండే కల్పిత గాథలు, మూఢవిశ్వాసాలను నమ్మే స్థితికి తాను దిగజారబోనని స్పష్టం చేశాడు. మతం చావును సులభతరం చేస్తుంది అనే వాస్తవాన్ని గుర్తించానని, అయితే నిరూపితం కాని దైవత్వం కేవలం మానవ బలహీనతకు సంకేతమని తన వ్యాసంలో పేర్కొన్నాడు.

తనకు పడిన ఉరిశిక్ష అమలు గురించి భగత్ సింగ్ మరో ఇద్దరు తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించారు గనుక ఉరి తీయకుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని వైస్రాయ్‌కి లేఖ రాశారు. తనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు తన మిత్రుడైన ప్రసన్న మెహతా జైలులో భగత్ సింగ్‌ను కలిసి క్షమాభిక్ష ముసాయిదాపై సంతకం చేయమని కోరాడు. భగత్ సింగ్ క్షణం కూడా ఆలోచించకుండానే సంతకం చేయడానికి నిరాకరించాడు. బాధతో ప్రసన్న మెహతా భగత్ సింగ్ పట్టుదలను చూసి వెనుదిరిగి వెళ్లిపోయాడు.

23 మార్చి 1931న భగత్ సింగ్‌తో పాటు ఆయన సహచరులు రాజ్ గురు, సుఖ దేవ్‌లను లాహోర్ జైల్లో ఉరితీశారు. సాధారణంగా ఉదయం ఎనిమిది గంటలకు ఉరి తీస్తారు. ఏమి జరుగుతుందో ప్రజలు తెలుసుకునేలోపే రాత్రి 7 గంటల సమయంలో భగత్ సింగ్‌ను ఉరి తీశారు. ఆ జైలు లోపల నుండి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాలు బిగ్గరగా వినిపించాయి. జీవితానికి చివరగా తెరదించబోతున్నారు అన్న దానికి ఇది సంకేతం అయింది. గొప్ప విప్లవ యోధుడి గొంతుక మూగబోయింది. గొప్ప ధ్రువతార రాలిపోయింది. దేశస్వాతంత్ర్యం కోసం తన బలి దానం ద్వారా అమరవీరుడుగా భగత్‌సింగ్ గుర్తింపు పొందాడు. చరిత్రలో చిరంజీవిగా నిలిచిపోయారు. వ్యక్తులను చంపటం సులభమైనప్పటికీ వారి ఆశయాలను, ఆదర్శాలను, సిద్ధాంతాలను సమాధి చేయలేరు అన్నది నగ్నసత్యం.

జీవితాన్ని ప్రేమిస్తాం. మరణాన్ని ప్రేమిస్తాం, మేం మరణించి ఎర్రపూల వనంలో పూలై పూస్తాం. ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం, నిప్పు రవ్వల మీద నిదురిస్తాం అన్న ఆ మహా యోధులకు, భారత మాత కన్న ముద్దు బిడ్డలకు జోహార్లు. ❋

Date of Publication : 30th of every month. Date of Posting : 5th & 7th of every month.
Postal Regd. No. D/VJ/172/2021-23, Marxistu Monthly Magazine, Volume 19, issue: 10 Vijayawada
RNI Reg. No. APTEL/2006/17554 - Rs. 15/- Total Pages : 36

# మెజారిటీ ప్రజల ప్రయోజనాలు వ్యక్తంచేసేదే కార్మికవర్గ నియంతృత్వం

- లెనిన్




బూర్జువా రాజ్యం, అది ఎంత ప్రజాస్వామికంగా కనిపించినప్పటికీ, సారంలో బూర్జువావర్గ నియంతృత్వానికి (పెత్తనానికి) ఒక రూపం. బూర్జువా అధికారాన్ని కూలదోయడంలో కార్మికవర్గం తన సొంత నియంతృత్వాన్ని నెలకొల్పవలసి ఉంది. పాత రాజ్య యంత్రాంగాన్ని పగలగొట్టి, ముక్కలు ముక్కలు చేసి, దాని స్థానంలో కొత్తది పెట్టాలి. అలాంటి రాజ్యం నిజంగా ప్రజాస్వామికమైనది. ఎందుకంటే అది మెజారిటీ ప్రజల ప్రయోజనాలను వ్యక్తం చేస్తుంది.

.......

కార్మికవర్గ నియంతృత్వం అనేది సోషలిజం నిర్మించడంలో ప్రధాన పరికరం.

.......

కమ్యూనిస్టు పార్టీ కార్మికవర్గ అగ్రగామి దళం. ప్రజలను సోషలిజానికి నడిపించి, నూతన సమాజ వ్యవస్థను ఏర్పాటు చేయగలది. సమస్త శ్రామిక ప్రజలకూ గురువుగా, మార్గదర్శిగా, నాయకుడుగా వుండగలది.

.........

జనాలు ఎక్కడైతే ఉంటారో అక్కడల్లా కమ్యూనిస్టులు పని చేయాలి.

........

ఎత్తుగడలలో వెసులుబాటు ప్రదర్శించాలి. సాధారణ సూత్రాలను నిర్దుష్ట సమస్యలకు ఛాందసంగా వర్తింపజేయకూడదు.

........

ఒక దేశ నిర్దిష్ట లక్షణాలకు సంబంధించిన ఆచరణాత్మక సమస్యతో వ్యవహరించేటప్పుడు మౌలిక అంతర్జాతీయ కర్తవ్యాన్ని, అంటే సామ్రాజ్యవాదుల అధికారాన్ని కూలదోసి సోషలిజాన్నీ కమ్యూనిజాన్నీ నిర్మించే కర్తవ్యాన్ని ఒక క్షణం కూడా కనుమరుగు కానివ్వకూడదు.

........

ఒక్కోసారి దశాబ్దాలపాటు ఏమీ జరగదు. ఒక్కోసారి దశాబ్దాలపాటు జరగాల్సినవి కొన్ని వారాల్లోనే జరిగిపోతాయి.

..........

దుర్మార్గం ఎందుకు జరుగుతోందో కారణాలు తెలియనివారూ, దాన్ని నుండి బయటపడే మార్గాలు అర్థం కానివారూ, పోరాటం చేసే సామర్థ్యం లేనివారూ మాత్రమే నిరాశకు గురవుతారు.

............

విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవ ఉద్యమం ఉండబోదు.

........

యుద్ధం మీద యుద్ధం ప్రకటించాలి. ఆయుధాలు ఎక్కుపెట్టవలసింది ఇతర దేశాలలోని కూలి బానిసలైన మన సోదరుల మీదకు కాదు, ప్రగతి వ్యతిరేక బూర్జువా ప్రభుత్వాల మీదకు.

**చిరునామా**

**మేనేజర్,**

**మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక), ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, అరవింద స్కూల్ వద్ద, తాడేపల్లి , పిన్ : 522501, గుంటూరు జిల్లా. సెల్: 94900 99422**

**చందా వివరాలు**

విడిపత్రిక: **రూ.15,** సంవత్సర చందా:**రూ.150,** పోస్టు ద్వారా రూ. **180**
పోస్టు ద్వారా లేదా ఏజెంటు ద్వారా తెప్పించుకోవచ్చు. లేదా మీ స్థానిక పార్టీ కార్యాలయంలో సంప్రదించండి. ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలోనూ లభిస్తాయి.

**చందాదారుని చిరునామా**

**పోస్టు స్టాంపు**

ఇంటి నెంబరు ..............................................

వీధి

..............................................

గ్రామం

..............................................

మండలం లేదా పట్టణం ..............................................

e m a i l : marxistap@gmail.com
venkataraosankarapu@gmail.com

Printed and Published by B.V. Raghavulu on behalf of CPIM AP Committee. Printed at Prajasakti Printers & Publishers Private Ltd. D .No 14-12-19, Krishna Nagar, Tadepalli (M) Guntur Dt. 94900 99422.
Editor : S. Venkatarao.